సాక్షి 24|7

గుంటూరు

గురువారం 31-8-2017

■ రాజాధిరాజు



సంక్షేమ పథకాలను పేదింటికి నడిపించిన ప్రజాబాంధవుడు దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డిని రాజధాని ప్రజలు గుండెల్లో పెట్టుకుని పూజించుకుంటున్నారు. దీనికి ఉదాహరణే ఈ చిత్రం. వినాయక నిమజ్జనం సందర్భంగా తాడేపల్లి మండలం పెనుమాకలో బుధవారం రాత్రి గణేశుని వాహనానికి ముందు వైఎస్ రాజశేఖరుని చిత్రపటాన్ని ఉంచి ఊరేగించారు. మహానేత తమ హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని చాటి చెప్పారు. - తాడేపల్లి రూరల్

గ్రాండ్ వెల్‌కమ్

■ అర్జున అవార్డు స్వీకరించిన అనంతరం జిల్లాకు వచ్చిన ఆర్చరీ క్రీడాకారిణి వెన్నం జ్యోతి సురేఖకు గన్నవరం ఎయిర్‌పోర్టులో బుధవారం ఘన స్వాగతం లభించింది. న్యూఢిల్లీ నుంచి ఆమె ఇక్కడికి వచ్చారు. జ్యోతి సురేఖ కుటుంబ సభ్యులు, క్రీడా సంఘాల ప్రతినిధులు, క్రీడాకారులు, విద్యార్థులు పెద్ద ఎత్తున విమానాశ్రయం వద్దకు వెళ్లి ఆమెకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆమెకు పలువురు ప్రముఖులు, విద్యార్థులు అభినందనలు తెలిపారు.



18లో

అవినీతికి C/O సీఆర్‌డీఏ

బ్యాంకర్ల సదస్సులో మండిపడిన రాజధాని ప్రాంత రైతులు

8లో




రూ. 53 కోట్లు

జిల్లాలో ప్రభుత్వ కార్యాలయాల పన్ను బకాయిలు

రూ. 35.70 కోట్లు	రూ. 19.52 కోట్లు	రూ. 42.82 కోట్లు	1.36%
రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయాల బకాయిలు	కేంద్ర ప్రభుత్వ కార్యాలయాల బకాయిలు	నగరపాలక సంస్థలో ప్రభుత్వ సంస్థల బకాయిలు	ఈ ఏడాది ఇప్పటి వరకు వసూలు చేసింది

- ప్రభుత్వ కార్యాలయాల్లో పేరుకుపోతున్న పన్ను బకాయిలు
- కోట్లలో చెల్లించాల్సి ఉన్నా కన్నెత్తిచూడని అధికారులు
- వీటితోపాటు బడాబాబులు, పారిశ్రామికవేత్తలు కూడా..
- సామాన్యులపైనే అధికారుల ప్రతాపం



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయాల పన్నుల చెల్లింపుల విషయంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. సామాన్యుల వద్ద పట్టుబట్టి మరీ వసూలు చేసే వీరు..పెద్ద మొత్తం వసూళ్లపై ఉదాసీనత చూపుతున్నారు. దీంతో ప్రభుత్వ కార్యాలయాల్లో పన్నుల బకాయిలు పేరుకుపోయాయి.

2లో

హెచ్‌ఎం పదోన్నతులపై జెడ్పీ చైర్‌పర్సన్ పంతం



కౌన్సెలింగ్ నిర్వహిస్తామని హామీ ఇస్తున్న డీఈవో రఘుకుమార్

2లో

హెచ్‌ఎం పదోన్నతుల జాబితాలో తమ బాబాయ్ పేరు చేర్చాలని, లేదంటే కౌన్సెలింగ్ నిలిపివేయాలని బుధవారం జెడ్పీ చైర్‌పర్సన్ జానీమూన్ పట్టుబట్టారు. దీనిపై ఉపాధ్యాయ సంఘాలు ఆందోళన వ్యక్తం చేయడంతో కౌన్సెలింగ్‌ను గురువారం యథావిధిగా కొనసాగిస్తామని డీఈవో రఘుకుమార్ ప్రకటించారు.

నవరత్నాలే గెలుపునకు నాంది

నవరత్నాలే రాబోయే ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ గెలుపునకు నాంది పలకనున్నాయని పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి అంబటి రాంబాబు అన్నారు. సత్తెనపల్లి మండలం కట్టమూరులో బుధవారం నిర్వహించిన నవరత్నాల సభకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.



మాట్లాడుతున్న అంబటి రాంబాబు, వేదికపై వైఎస్సార్ సీపీ నేతలు

9లో

రూ. 53 కోట్లు

సాక్షి, గుంటూరు: రాజధాని నగరంగా రూపాంతరం చెందుతున్న గుంటూరు నగరపాలక సంస్థతోపాటు జిల్లాను పన్ను పోటు తీవ్రంగా వేధిస్తుంది. అధికారుల నిర్లక్ష్యమో, బడాబాబుల మొండి వైఖరో తెలియదుగానీ పన్ను బకాయిలు ప్రతి ఏటా కుప్పలుతెప్పలుగా పేరుకు పోతూనే ఉన్నాయి. వంద, వెయ్యి పన్ను బకాయిలు ఉన్న పేద, మధ్య తరగతి ప్రజల ఆస్తులను జప్తుచేయడం, నోటీసులు పంపడం, ఇళ్లలో వస్తువులు తీసుకురావడం వంటి చర్యలకు పాల్పడే కార్పొరేషన్, మున్సిపల్ అధికారులు కోట్ల రూపాయలు పన్ను బకాయిలు ఉన్న ప్రభుత్వ శాఖల వైపు మాత్రం కన్నెత్తి కూడా చూడటం లేదు. పన్ను కట్టలేదని కుళాయి కనెక్షన్లు సైతం తొలగిస్తున్న అధికారులు ప్రభుత్వ శాఖల ఆస్తులు ఎందుకు జప్తు చేయరని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. వారికో రూలు, మాకో రూలా అంటూ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రతి ఏటా ముందుగా పన్ను చెల్లించిన వారికి రాయితీలు ఇస్తున్నా మొండి బకాయిలు మాత్రం కదలడం లేదు. నగరపాలక సంస్థకు పన్ను చెల్లించకుండా ఏళ్ళ తరబడి ఎగొట్టే మొండి బకాయిదారుల జాబితాలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయాల తోపాటు, బడా పారిశ్రామిక, వ్యాపార వేత్తలు, రాజకీయ నాయకులు, డాక్టర్లు, నగర ప్రముఖులు అనేక మంది ఉండటం గమనార్హం.

బకాయిల్లో ప్రభుత్వ కార్యాలయాలే ప్రథమం

సుమారు రెండు దశాబ్దాలుగా పన్ను చెల్లించకుండా ఎగొడుతున్న వారు అనేక మంది ఉన్నారు. అయితే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయాల ఉన్నతాధికారులు సైతం ఏటా వారికి వచ్చే బడ్జెట్‌లో నుంచి పన్ను చెల్లించాల్సి ఉన్నప్పటికీ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. ఇక పారిశ్రామిక వేత్తలు, రాజకీయ నాయకులు అయితే లెక్కలేనితనంతో ఉన్నారు. అధికారులు సైతం వీరి వద్దకు వెళ్లి పన్నులు చెల్లించాలని అడిగే ధైర్యం చేయకపోవడంతో బకాయిలు పేరుకుపోతున్నాయి. మొండి బకాయి దారుల జాబితాలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయాలు మొదటి స్థానాల్లో ఉండటం గమనార్హం. దీనికి గుంటూరు కార్పొరేషన్ తోపాటు జిల్లాలోని అన్ని మున్సిపాల్టీల అధికారులు సమాధానం చెప్పాల్సిన అవసరం ఉంది. బకాయిలు ఉన్న ప్రభుత్వ ఆస్తులను జప్తు చేస్తున్న రాష్ట్రంలోని కొన్ని మున్సిపాలిటీలను చూసి కూడా గుంటూరు కార్పొరేషన్, జిల్లాలోని 12 మున్సిపాలిటీల అధికారులు కళ్లు తెరవడం లేదు.

నగరపాలక సంస్థలో రూ. 68 కోట్ల బకాయిలు

గుంటూరు నగరపాలక సంస్థకు పన్ను బకాయిల రూపంలో రూ. 68. 19 కోట్ల మేర వసూలు కావాల్సి ఉంది. అందులో రూ. 42.82 కోట్ల వరకు వివిధ ప్రభుత్వ శాఖల నుంచే రావాలి. ఇందులో రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయాలు 24. 52 కోట్లు, కేంద్ర ప్రభుత్వ కార్యాలయాలు రూ. 18. 30 కోట్లు పన్ను బకాయిలు ఉన్నాయి. జిల్లాలోని 12 మున్సిపాల్టీల పరిధిలో ప్రభుత్వ కార్యాలయాల బకాయిలు 12. 40 కోట్లు ఉన్నాయి. ఇందులో రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయాలు రూ. 11. 18 కోట్లు, కేంద్ర ప్రభుత్వ కార్యాలయాలు రూ. 1. 22 కోట్ల బకాయిలు రావాలి. సామాన్య, మధ్య తరగతి ప్రజల నుంచి వేగంగా పన్ను వసూలు చేస్తున్న అధికారులు ప్రభుత్వ కార్యాలయాలు, పారిశ్రామిక వేత్తలు, రాజకీయ నేతల నుంచి వసూలు చేయలేకపోతున్నారు. ప్రభుత్వ కార్యాలయాల నుంచి ఈ ఏడాది కేవలం 1. 36 శాతం మాత్రమే వసూలు చేశారంటే పరిస్థితి ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు.

ఇదీ పన్ను బకాయిల తీరు

గుంటూరు కార్పొరేషన్‌కు పన్ను బకాయి ఉన్న ప్రధాన ప్రభుత్వ శాఖల వివరాలు ఇలా ఉన్నాయి. ప్రైవేటు వ్యక్తులు, సంస్థలు రూ. 15 కోట్లు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయాలు 43 కోట్లు బకాయిలు ఉన్నాయి. వీటిలో ప్రధానంగా గుంటూరు జీజీహెచ్ రూ. 3 కోట్లు, ప్రభుత్వ వైద్య కళాశాల రూ. 2. 75 కోట్లు, సౌత్ సెంట్రల్ రైల్వే రూ. 3 కోట్లు, కలెక్టర్ కార్యాలయం రూ. 50 లక్షలు, పోలీసు శాఖ రూ. 78 లక్షలు, వైద్య, ఆరోగ్యశాఖ కార్యాలయం రూ. 35 లక్షలు, మహిళా ప్రాంగణం రూ. 40 లక్షలు ఉన్నాయి. వీటితోపాటు పలువురు వైద్యులు, పారిశ్రామిక వేత్తలు మొదటి 50 మంది జాబితాలో ఉండటం విశేషం. ఇప్పటికైనా కార్పొరేషన్, మున్సిపల్ ఉన్నతాధికారులు మొండి బకాయిలపై సీరియస్‌గా దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

ప్రభుత్వానికి లేఖ రాస్తాం



మొండి బకాయి దారుల జాబితాలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయాలు ఉన్న మాట వాస్తవమే. వీరికి ప్రతి ఏటా పన్ను చెల్లించేందుకు ప్రభుత్వం బడ్జెట్ ఇస్తుంది. ఆ బడ్జెట్ నుంచి పన్ను చెల్లించని కార్యాలయాలపై ప్రభుత్వానికి లేఖ రాస్తాం. పన్ను ఎగవేతదారులు ఎంతటివారైనా ఉపేక్షించేది లేదు. పన్ను చెల్లించని గృహాలు, వ్యాపార, వాణిజ్య సముదాయాలకు విద్యుత్, నీటి సరఫరా నిలివేస్తాం.

– కమిషనర్ అనురాధ

హెచ్‌ఎం పదోన్నతులపై చైర్‌పర్సన్ పంతం

- తమ బాబాయ్‌కు ప్రమోషన్ ఇవ్వాలని పట్టు
- ఏడాది క్రితం ఆమోదించిన హెచ్‌ఎం ప్యానెల్ జాబితాపై అభ్యంతరం
- ఆందోళనకు దిగిన ఉపాధ్యాయ సంఘాలు
- గురువారం నిర్వహిస్తామని హామీ ఇచ్చిన డీఈవో



జెడ్పీ చైర్‌పర్సన్ తీరుపై పరీక్షా భవన్ ప్రాంగణంలో ఆందోళన చేస్తున్న ఉపాధ్యాయ సంఘాల నాయకులు

గుంటూరు ఎడ్యుకేషన్: జిల్లాలోని జెడ్పీ ఉన్నత పాఠశాలల్లో ఖాళీగా ఉన్న 31 గ్రేడ్–2 ప్రధానోపాధ్యాయ పోస్టులను సీనియారిటీ ప్రాతిపదికన స్కూల్ అసిస్టెంట్ ఉపాధ్యాయులతో భర్తీ చేసేందుకు బుధవారం కౌన్సెలింగ్ షెడ్యూల్ విడుదల చేశారు. గతేడాది సెప్టెంబర్ ఒకటో తేదీ నుంచి ఆగస్టు 30వ తేదీ వరకూ ఖాళీ అయ్యే 31 హెచ్ఎం పోస్టులతో విద్యాశాఖ రూపొందించిన ప్యానెల్‌ను గతంలోనే కలెక్టర్, ఆర్జేడీ, డీఈవో ఆమోదించారు. వీరిని బుధవారం గుంటూరులో పదోన్నతుల కౌన్సెలింగ్ ప్రారంభించేందుకు అధికారులు సన్నద్ధమవుతున్న తరుణంలో సీనియార్టీ జాబితాపై తనకు అనుమానాలున్నాయని జెడ్పీ చైర్‌పర్సన్ జానీమూన్ అభ్యంతరం వ్యక్తం చేశారు. పిడుగురాళ్ల ప్రాంతంలో పని చేస్తున్న తమ బాబాయ్ స్కూల్ అసిస్టెంట్ హలీం బాషాను పదోన్నతుల జాబితాలో చేర్చాలని ఏడాది క్రితం ఆమోదం పొందిన ప్యానెల్‌లో తాజాగా పేర్లు చేర్చడం కుదరదని డీఈవోతోపాటు సంఘాల నాయకులు నచ్చజెప్పారు. దీంతోపాటు ఆగస్టు 31న పదవీ విరమణ పొందుతున్న మరో ముగ్గురు స్కూల్ అసిస్టెంట్ల పేర్లను చేర్చి గురువారం కౌన్సెలింగ్ నిర్వహించుకోవచ్చని సలహా ఇచ్చారు. ఈ నేపథ్యంలో కౌన్సెలింగ్ వాయిదా వేస్తున్నట్లు ప్రకటించిన అధికారులు డీఈవో పూల్‌లో ఉన్న టీచర్లకు కౌన్సెలింగ్ నిర్వహించేందుకు సన్నద్ధమై, సదరు ప్రక్రియను పాత బస్టాండ్ సెంటర్లోని జిల్లా పరీక్షా భవన్‌కు మార్చారు. హెచ్‌ఎం కౌన్సెలింగ్ వాయిదా వేయడంతో ఫ్యాప్టో, జాక్టో ఆధ్వర్యంలో అన్ని ఉపాధ్యాయ సంఘాల రాష్ట్ర, జిల్లా నాయకులు పరీక్షా భవన్‌కు చేరుకుని కౌన్సెలింగ్ హాల్లో బైఠాయించి ఆందోళన నిర్వహించారు. ప్యానెల్ జాబితా ప్రకారం 31 మంది స్కూల్ అసిస్టెంట్లకు పదోన్నతులు కల్పించాల్సిందేనని నినాదాలు చేశారు. దీంతో డీఈవో రఘుకుమార్ కలెక్టర్ కోన శశిధర్‌తో చర్చించారు. అనంతరం 31 మంది పేర్లతో కూడిన ప్యానెల్‌తో గురువారం సాయంత్రం 4 గంటలకు కౌన్సెలింగ్ జరుపుతామని హామీ ఇవ్వడంతో సంఘాల నాయకులు ఆందోళన విరమించారు. ఆందోళనలో ఫ్యాప్టో కో–చైర్మన్ సీహెచ్ జోసఫ్ సుధీర్‌బాబు, కోశాధికారి శౌరి రాయలు, ఎం. హనుమంతరావు, ఎస్. వెంకటేశ్వర్లు, పి. ప్రేమ్‌కుమార్ (యూటీఎఫ్), వి.వి. శ్రీనివాసరావు, ఎస్. రామచంద్రయ్య (ఎస్టీయూ), సీవీఎస్ మణి, జీవీఎస్ రామకృష్ణ (పీఆర్‌టీయూ), కె. బసవ లింగారావు, ఎస్డీ చాంద్‌బాషా, పి. సాంబయ్య (ఆర్‌యూపీపీ), పినాకపాణి (టీఎన్‌యూఎస్) తదితరులు పాల్గొన్నారు.

సముద్రతీరం..చెత్తమయం



ఆహ్లాదం...సురక్షితమైన తీరానికి కేరాఫ్ అడ్రస్ అయిన సూర్యలంక సముద్రతీరంలో పారిశుద్ధ్యం కొరవడింది. అడవి పంచాయతీ పరిధిలో ఉన్న సూర్యలంక సముద్ర తీరానికి శానిటేషన్ కోసం ప్రత్యేక నిధులు కేటాయించే స్థాయి ఆ పంచాయతీకి లేదు. ఇక్కడ ప్రత్యేక శానిటేషన్ కార్యక్రమాన్ని చేపట్టేందుకు జిల్లా కలెక్టర్ చొరవ తీసుకోవాలని బాపట్ల ఎమ్మెల్యే కోన రఘుపతి పలుమార్లు ప్రతిపాదించారు. కనీసం ఈ ఏడాదైన నిధులు కేటాయించాలని పర్యాటకులు, స్థానిక ప్రజలు కోరుతున్నారు. - బాపట్ల

నాట్లతో నిరసన



బొర్రావారిపాలెం-కొత్తకూచినపూడి రహదారిలో నాట్లు వేసి నిరసన వ్యక్తం చేస్తున్న మహిళలు

మండలంలోని బొర్రావారిపాలెం- కొత్తకూచినపూడి అంతర్గత రహదారులు వర్షాలకు పూర్తిగా చిత్తడిగా మారాయి. దీంతో ప్రజలు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్న దుస్థితి. అధికారులు, ప్రజాప్రతినిధులకు తమ గోడును ఎన్నిసార్లు విన్నవించుకున్నా పట్టించుకున్న నాథుడే కరువయ్యారని వాపోతున్నారు. రోడ్లు పూర్తిగా అధ్వాన స్థితికి చేరడంతో ఆ గ్రామాల్లోని ప్రజలు మంగళవారం వినూత్నంగా నిరసన వ్యక్తం చేశారు. రహదారిపై నాట్లు వేసి తమ దుస్థితిని కళ్లకు కట్టినట్లు చూపించారు. - నిజాంపట్నం

ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించండి

- నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవు
- అధికారులకు కలెక్టర్ కోనశశిధర్ హెచ్చరిక



జిల్లా పరిశ్రమల అభివృద్ధి కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ కోన శశిధర్

గుంటూరు వెస్ట్: ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించాలని కలెక్టర్ కోన శశిధర్ అధికారులను సూచించారు. ఈ విషయంలో అధికారుల అలసత్వం ఎక్కువగా ఉందని అసహనం వ్యక్తం చేశారు. బుధవారం స్థానిక కలెక్టరేట్‌లోని డీఆర్‌సీ సమావేశ మందిరంలో జిల్లా పరిశ్రమల ప్రోత్సాహక కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. పట్టణాల్లోనే కాకుండా గ్రామీణ ప్రాంతాల్లో సైతం చిన్న పరిశ్రమలు పెట్టేందుకు యువత ఆసక్తిని చూపుతున్నారన్నారు. వారిని గుర్తించి ప్రోత్సహిస్తే ఎందరికో ఉపాధి చూపిస్తారని పేర్కొన్నారు. యువత పరిశ్రమల కోసం చేసుకున్న దరఖాస్తుల్లో లోపాలు ఉంటే అవి అధికారులే సరిదిద్దాలన్నారు. పదే పదే వారిని కార్యాలయాల చుట్టూ తిప్పుకుంటే ఇబ్బంది పడతారని అధికారులను హెచ్చరించారు. పరిశ్రమల స్థాపన కోసం వచ్చిన వారికి ఏకగవాక్ష విధానంలో వీలైనంత త్వరగా లైసెన్స్‌లు మంజూరు చేయాలన్నారు. అప్పుడే మిగతా వారికి ప్రోత్సాహంగా ఉంటుందన్నారు. పరిశ్రమ స్థాపించే వారికి వచ్చే సబ్సిడీ, రుణాలు, ప్రోత్సాహకాలు ఇతర ఉపయోగాలను అభ్యర్థులకు అర్థమయ్యేట్లు వివరించాలన్నారు. అధికారులు మాట్లాడుతూ గత సమావేశం నుంచి ఇప్పటి వరకు 116 దరఖాస్తులు వచ్చాయన్నారు. వీటిలో 96 దరఖాస్తులను పరిష్కరించామన్నారు. మిగిలినవి పరిశీలనలో ఉన్నాయన్నారు. ఇన్సెంటివ్స్ కింద 714లు రాగా, వాటిలో 544 మంజూరు కోసం పంపించామన్నారు. మిగిలినవి వివిధ కారణాల వల్ల తిరస్కరించామన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ మళ్ళీ వచ్చే సమావేశానికల్లా ఎటువంటి లోటుపాట్లు ఉండకూడదన్నారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్–2 ముంగా వెంకటేశ్వరరావు, పరిశ్రమల శాఖ జీఎం అజయ్‌కుమార్, ఎల్‌డీఎం.సుదర్శనరావు,అధికారులు పాల్గొన్నారు.

భూములివ్వని వారికి అవగాహన కల్పించండి: కలెక్టర్

గుంటూరు వెస్ట్: రాజధాని నిర్మాణం కోసం భూములివ్వని గ్రామాల ప్రజలకు అధికారులు అవగాహన కల్పించి, ఒప్పించాలని జిల్లా కలెక్టర్ కోనశశిధర్ సూచించారు. బుధవారం స్థానిక కలెక్టరేట్‌లోని వీడియో సమావేశ మందిరంలో సీఆర్‌డీఏ అధికారులతో ఆయన సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ రాజధాని మాస్టర్ ప్లాన్‌లోని కొండమరాజుపాలెం, లింగాయపాలెం, పెనుమాక గ్రామ ప్రజలు భూమిలిచ్చేందుకు సుముఖత చూపడం లేదన్నారు. కేవలం అవగాహనా రాహిత్యం వల్లే వీరు భూములివ్వడం లేదన్నారు. 2013 చట్టం ప్రకారమే నష్టపరిహారం చెల్లించడం జరుగుతుందన్నారు. పలుగ్రామాల నుంచి వచ్చిన కమిటీ సభ్యులతోనూ కలెక్టర్ మాట్లాడారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ క్రితికా శుక్ల, ట్రైనీ కలెక్టర్ స్వప్నిల్, సీఆర్‌డీఏ అధికారులు పాల్గొన్నారు.

వ్యవసాయ వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న బీజేపీ



సదస్సులో మాట్లాడుతున్న పాశం రామారావు

నరసరావుపేట రూరల్: బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత దేశంలో వ్యవసాయ రంగం దెబ్బతిని మూడేళ్ల 40వేల మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారని సీపీఎం జిల్లా కార్యదర్శి పాశం రామారావు విమర్శించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలపై ఎన్జీవో హోంలో నిర్వహించిన సదస్సులో ఆయన మాట్లాడారు. అంబేడ్కర్ లౌకిక రాజ్యాంగానికి తూట్లు పొడిచి హిందూమతానికి చెందిన నూతన రాజ్యాంగాన్ని అనధికారకంగా అమలు పరిచేందుకు బీజేపీ ప్రభుత్వం పూనుకుందన్నారు. కేరళలో సీపీఎం అధికారంలో ఉండి కూడా ఆ పార్టీకి చెందిన 35 మంది కార్యకర్తలు హత్యకు గురైయ్యారని వెల్లడించారు. ఏడాదికి 2 కోట్లు ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చిన బీజేపీ కొత్త ఉద్యోగాలు ఇవ్వకపోగా, ఉద్యోగాల్లో ఉన్న వారిని తొలగించడం బాధాకరమన్నారు. నిరుద్యోగ భృతి ఇస్తామన్న వాగ్దానం కూడా అమలు కాలేదన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను మూసివేసి కార్పొరేట్ రంగానికి అప్పజెప్పే ప్రక్రియకు కేంద్రప్రభుత్వం పూనుకుంటుందన్నారు. జీఎస్టీ వల్ల చిన్న వ్యాపారులు, చేనేత కార్మికులు తీవ్రంగా నష్టపోయే పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా కేంద్ర ప్రభుత్వ విధానాలే అవలంబిస్తుందని విమర్శించారు. పేదలకు ఇళ్లస్థలాలు కూడా ఇచ్చే పరిస్థితి రాష్ట్రంలో లేదన్నారు. సమావేశంలో పార్టీ పచ్చవ రామారావు, జి.చిన్నపరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న వ్యవసాయ డిప్లమో కౌన్సెలింగ్

గుంటూరు రూరల్ : ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో జరుగుతున్న రెండో విడత వ్యవసాయ డిప్లమో కౌన్సెలింగ్ ప్రక్రియ మూడోరోజు బుధవారం కొనసాగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న వర్సిటీ పాలిటెక్నిక్ డాక్టర్ జి. సునీల్‌కుమార్ మాట్లాడుతూ ఆంధ్రా యూనివర్సిటీ పరిధిలో నాన్‌లోకల్ అభ్యర్థుల గ్రేడ్ పాయింట్ యావరేజ్ 4.8 జీపీఏ మార్కుల నుంచి 4.0 వరకూ సర్టిఫికెట్లను పరిశీలించినట్లు తెలిపారు. వెంకటేశ్వర విశ్వవిద్యాలయం పరిధిలో నాన్‌లోకల్ అభ్యర్థులను 7.7 జీపీఏ మార్కుల నుంచి 9.0 వరకూ, అభ్యర్థుల సర్టిఫికెట్లను పరిశీలించి సీట్లను కేటాయించారని వెల్లడించారు. మూడు రోజులుగా జరుగుతున్న కౌన్సెలింగ్‌లో ఇప్పటివరకూ 750 సీట్లను భర్తీ చేశామని ఇంకా 150 సీట్లు మాత్రమే మిగిలి ఉన్నాయని కోఆర్డినేటర్ తెలిపారు.

చలో విజయవాడకు ఎంప్లాయీస్ యూనియన్ మద్దతు

ఏఎన్‌యూ: కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని వ్యతిరేకిస్తూ రాష్ట్రవ్యాప్తంగా వివిధ ఉద్యోగ సంఘాల ఆధ్వర్యంలో సెప్టెంబర్ ఒకటో తేదీన నిర్వహిస్తున్న చలో విజయవాడ ధర్నాకు యూనివర్సిటీ ఎంప్లాయీస్ యూనియన్ నాయకులు మద్దతు తెలిపారు. యూనివర్సిటీలో బుధవారం జరిగిన ఎంప్లాయీస్ యూనియన్ కార్యవర్గ సమావేశంలో ఈ నిర్ణయాన్ని తీసుకున్నారు. ఉద్యోగులందరూ ఈ ధర్నాలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. సమావేశంలో ఎంప్లాయీస్ యూనియన్ అధ్యక్షుడు యేటిగడ్డ వెంకటప్పారెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎన్. వెంకటేశ్వరరావు, ఉపాధ్యక్షుడు కావూరి శ్రీనివాసరావు, సంయుక్త కార్యదర్శి టి. అనిల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

డయల్ యువర్ ఆర్ఎంకు ఫిర్యాదుల వెల్లువ



ఫిర్యాదులు ఫోన్ ద్వారా తెలుసుకుంటున్న ఆర్ఎం జ్ఞానంగారి శ్రీహరి

పాతగుంటూరు : గుంటూరు బస్టాండ్‌లోని ప్రాంతీయ అధికారి కార్యాలయంలో బుధవారం నిర్వహించిన డయల్ యువర్ ఆర్ఎం కార్యక్రమానికి జిల్లాలోని ప్రజల నుంచి ఫిర్యాదులు వెల్లువెత్తాయి. ప్రాంతీయ అధికారి జ్ఞానంగారి శ్రీహరి ఫోన్ ద్వారా ఫిర్యాదులు స్వీకరించారు. అభినందన టౌన్‌షిప్ మీదుగా సిటీ బస్సులు నడపాలని వెంగళాయపాలెంకు చెందిన వీవీ రావు కోరారు. నరసరావుపేట బస్సులను సాతులూరు మీదుగా తిప్పాలని, చందవరం నుంచి రామారావు కోరారు. మాచర్ల – బెంగుళూరు సర్వీసులను నడపాలని గురజాల నుంచి రామ్మోహన్ విన్నవించారు. పొన్నూరు–పెదనందిపాడు బస్సును చినలింగాయపాలెం గ్రామంలోకి నడపాలని అశోక్ విజ్ఞప్తి చేశారు. చీరాల, రేపల్లె బస్సు సర్వీసులను పెంచాలని చెరుకుపల్లి రమణ కోరారు. గుంటూరు – సత్తెనపల్లి వెళ్ళే బస్సులు 11 గంటలకు ఒకే సమయంలో బయలుదేరడంతో ప్రయాణీకులకు అందుబాటులో ఉండటం లేదని దీనిపై చర్యలు తీసుకోవాలని మాదిపాడు నుంచి వెంకటేశ్వరరెడ్డి కోరారు. గుంటూరు హౌసింగ్ బోర్డు వరకు సిటీ బస్సులు నడపాలని పాతగుంటూరుకు చెందిన గుప్తా కోరారు. వేటపాలెం నుంచి గుంటూరుకు బస్సులు నడపాలని నాగేశ్వరరావు కోరారు. తక్షణమే పై సమస్యలపై స్పందించిన ఆర్ఎం జ్ఞానంగారి శ్రీహరి సంబంధిత డిపో మేనేజర్లకు ప్రజల సమస్యలు వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.



అన్నిదానాల్లో రక్తదానం గొప్పది: ఎమ్మెల్సీ



రక్తదాన శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్సీ అన్నం సతీష్‌ప్రభాకర్

బాపట్ల: అన్నిదానాల్లోకి రక్తదానం ఎంతో గొప్పదని ఎమ్మెల్సీ అన్నం సతీష్‌ప్రభాకర్ పేర్కొన్నారు. పరిటాల రవి జయంతి సందర్భంగా బుధవారం స్థానిక బాపట్ల ఇంజినీరింగ్ కళాశాలలో కమ్మయూత్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ అన్నం మాట్లాడుతూ యువత రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని కోరారు. ఎన్టీఆర్ ట్రస్ట్ నుంచి డాక్టరు ఎం.భాస్కర రావు, హరిప్రసాద్, దీక్షక్ విద్యార్థుల నుంచి రక్తాన్ని సేకరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మానం విజేత, మున్సిపల్ చైర్‌పర్సన్ తోట మల్లీశ్వరీ, టీడీపీ పట్టణ అధ్యక్షుడు తానికొండ దయాబాబు, తోట నారాయణ, కావూరి శ్రీనివాసరెడ్డి, చేజర్ల సతీష్, కొటికలపూడి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

బ్రిడ్జి పనుల పరిశీలన

మండలంలోని కంకటపాలెం, మురుకొండపాడు మధ్యలో పంటకాలువపై రూ.3.50లక్షలతో చేపట్టిన బ్రిడ్జి పనులను ఎమ్మెల్సీ అన్నం సతీష్‌ప్రభాకర్ బుధవారం పరిశీలించారు. పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని సూచించారు. పనులు త్వరితగతిన పూర్తి చేయటంతోపాటు నిబంధనల మేరకు పనులు చేపట్టాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. ఎమ్మెల్సీ వెంట మున్సిపల్ చైర్‌పర్సన్ తోట మల్లీశ్వరీ పాల్గొన్నారు.

రక్తం పీల్చేస్తున్నాయ్!

- విపరీతంగా పెరిగిపోయిన దోమలు
- ఎక్కడ పడితే అక్కడ మురికి గుంతలు
- అవస్థలు పడుతున్న ప్రజలు



పీవీపాలెం శివారు గౌడపాలెంలో రహదారి దుస్థితి



జీఎన్‌పాలెం గ్రామపంచాయతీ ముందు కదలని వర్షపునీరు

పిట్టలవానిపాలెం: వర్షాకాలం అంటేనే వ్యాధుల కాలం.ఈ సీజన్‌లో ఏటా జూలై నెలలో ప్రభుత్వం గ్రామ పంచాయతీల ఆధ్వర్యంలో దోమల నివారణకు ఫాగింగ్ కార్యక్రమం చేపడుతోంది. అయితే ఈ ఏడాది ఆగస్టు నెల ముగుస్తున్నా దోమల నివారణకు ఇంత వరకు చర్యలు చేపట్టలేదు. అధికారులు ఫాగింగ్ యంత్రాలను వినియోగించలేదు. గ్రామాల్లో మురుగు నీరు నిలిచి పోయి, ఎక్కడి చెత్త అక్కడే పేరుకుపోయింది. దీంతో దోమలు విపరీతంగా పెరిగిపోయి ప్రజలకు కంటి మీద కునుకు లేకుండా చేస్తున్నాయి. రక్తం పీల్చేస్తూ రాత్రి వేళల్లో ప్రజలు అల్లాడిపోతున్నారు. మురుగు గుంతలు, డ్రైనేజీల్లో దోమల నివారణ మందులు,మలేరియా నివారణకు కిట్లు పంచాయతీ కార్యాలయాలకు పీహెచ్‌సీలు అందజేయాల్సి ఉన్నా నేటికీ అందలేదు. ప్రస్తుతం వర్షాలకు గోతుల్లో నీరు నిల్వ ఉండిపోతున్నాయి.పల్లపు ప్రాంతాలుగా ఉన్న గ్రామాలు దోమల ఉత్పత్తి కేంద్రాలుగా మారాయి.

ఒక్క చోటే ఫాగింగ్ మెషిన్..

మండలంలో మొత్తం 14 గ్రామ పంచాయతీలు ఉండగా ఒక్క ఖాజీపాలెం గ్రామపంచాయతీకే ఫాగింగ్ మెషిన్ ఉంది. మిగిలిన పంచాయతీలలో మెషీన్‌లు లేకపోవడంతో ప్రజల నుంచి ఒత్తిడి, ఉన్నతాధికారుల నుంచి ఉత్తర్వులు అందినప్పుడు వ్యవసాయంలో రసాయనానికి వినియోగించే మందులు పిచికారి చేసే స్ప్రేయర్ మెషిన్‌తో తూతూమంత్రంగా కొన్ని పంచాయతీలలో ఫాగింగ్ చేస్తున్నారు. దీంతో తాత్కాలికంగా ఉపశమనం కలిగినా రెండు మూడు రోజుల్లో మళ్లీ దోమలు పెరిగి పగటి పూటే కుట్టేస్తున్నాయి. దీంతో ప్రజలు రోగాల బారినపడుతున్నారు.

పీహెచ్‌సీల పరిస్థితి అధ్వానం..

పీహెచ్‌సీల పరిస్థితి అయోమయంగా ఉంది. దోమల నివారణకు కేంద్రప్రభుత్వం ప్రతి పంచాయతీకి పీహెచ్‌సీ ద్వారా రూ.10 వేలు ఇస్తుంది. పారిశుద్ధ్యం మెరుగుదలతో పాటు దోమల నివారణ కూడా పీహెచ్‌సీలే మందులు పంపిణీ చేయాలి. పీహెచ్‌సీలో పనిచేసే ఏఎన్‌ఎంలు పంచాయతీ కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించి దోమల నివారణకు ఫాగింగ్ చేయాల్సి ఉంటుంది.కానీ మండలంలో ఎక్కడా ఏఎన్‌ఎంలు పనిచేస్తున్న దాఖలాలు కన్పించడం లేదు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి దోమల నివారణకు ఫాగింగ్ చేయించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

దోమలు అధికంగా ఉన్నాయి



దోమలు అధికంగా ఉన్నాయి.రాత్రీ, పగలు తేడా లేకుండా విజృంభిస్తున్నాయి. పంచాయతీ వారు గతంలో బ్లీచింగ్ చల్లేవారు. కానీ ఈఏడాది చిటికెడు బ్లీచింగ్ చల్లిన పాపాన పోలేదు. చెప్పినా పట్టించుకునేవారు లేకుండా పోయారు. ఇప్పటికైనా చర్యలు తీసుకోవాలి.

–దొంతిబోయిన మస్తానమ్మ, జీఎన్‌పాలెం

బ్లీచింగ్ చల్లవద్దన్నారు..



గ్రామ పంచాయతీలో ప్రతి ఏడాది నాలుగు సార్లు బ్లీచింగ్ చల్లించేవారిమి. ఈఏడాది ఒక్కసారి కూడా చల్లలేదు. పదిరోజుల క్రితం బ్లీచింగ్ చల్లాలని ఈవోపీఆర్డీని కోరాను. ప్రస్తుతం చల్లాల్సిన అవసరం లేదని చెప్పారు. ఆసుపత్రి నిధుల ద్వారా కూడా గతంలో బ్లీచింగ్ తీసుకువచ్చాం. కానీ ఈ ఏడాది ఆ గ్రాంటు అసలు వచ్చిందో లేదో కూడా తెలియడం లేదు.

–బత్తుల శ్రీనివాసరావు జీఎన్‌పాలెం, సర్పంచి

కార్యదర్శులకు సూచించాం..



అవసరమైన చోట బ్లీచింగ్ చల్లమని చెప్పాను. మురుగు నీరు నిలవని చోట బ్లీచింగ్ చల్లవద్దని సూచించాను. పారిశుద్ధ్య చర్యలు తీసుకోవాలని ఇప్పటికే గ్రామ కార్యదర్శులకు ఉత్తర్వులు జారీ చేశాం.

–వి. సుజాత, ఈవోపీఆర్డీ

వెండితెర తెలుగు/హిందీ



బాపట్ల	
నేనే రాజు నేనే మంత్రి	విజయకృష్ణ
అర్జున్‌రెడ్డి	అన్నపూర్ణ
ఆనందోబ్రహ్మ	అలంకార్
జయజానకీ నాయక	శ్రీనివాస
ఖాజీపాలెంలో..	
నేనే రాజు నేనే మంత్రి	విజయలక్ష్మి
కర్లపాలెంలో..	
వివేకం	తిరుమల వెంకటేశ్వర
పిట్టవానిపాలెంలో...	
జయజానకీ నాయక	వెంకట్రామా పిక్చర్ ప్యాలెస్

భూసార పరీక్షల ఆధారంగా ఎరువుల ఎంపిక



పొలం పిలుస్తోంది కార్యక్రమంలో మాట్లాడుతున్న ఏఈవో వెంకటశేషమ్మ

కర్లపాలెం : భూసార పరీక్షల ఆధారంగా రసాయనిక ఎరువులు వినియోగించాలని మండల వ్యవసాయ విస్తరణాధికారిణి వెంకటశేషమ్మ రైతులకు సూచించారు. మండలంలోని చింతాయపాలెం గ్రామంలో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ వరి పైర్ల గట్లపై కంది విత్తనాలు నాటడం వల్ల అధిక ఆదాయం పొందవచ్చని తెలిపారు. కౌలురైతులకు సాగు ధ్రువీకరణ పత్రాలు అందించడం జరిగిందని, ఈ పత్రాలు పొందిన ఐదుగురు రైతులు గ్రూపుగా ఏర్పాటు చేసి బ్యాంకుల ద్వారా రుణాలు ఇప్పిస్తామని తెలిపారు.వె వెద పద్ధతిలో వరి సాగు చేసిన రైతులు కలుపు నివారణకు కోనోవీడర్‌ను సాళ్ల మధ్యలో తిప్పి అంతర కృషి చేయాలని తెలిపారు. నాట్లు వేసే రైతులు మొక్కల సాంద్రత గమనించి చ.మీకు 33 కుదుళ్ళు ఉండే విధంగా చూడాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఈవోలు షబీనా, సాయికిరణ్, రైతులు పాల్గొన్నారు.

అనారోగ్యంతో మాజీ మునసుబు మృతి

కర్లపాలెం : కర్లపాలెం మండలం పెదగొల్లపాలెం గ్రామానికి చెందిన పమిడి అల్లూరయ్య (80) బుధవారం అనారోగ్యంతో మృతి చెందారు. ఆయన గతంలో కర్లపాలెం మండలంలోని పలు గ్రామాల్లో మునసుబుగా విధులు నిర్వహించి పలువురు రైతుల మన్ననలు పొందారు. ఆయన మృతిపట్ల పలువురు ప్రముఖులు సంతాపం వ్యక్తం చేశారు.

ఆర్థిక అక్షరాస్యతపై మహిళలకు అవగాహన



హాజరైన మహిళలు

కర్లపాలెం: మహిళలు ఆర్థిక అక్షరాస్యతను పెంపొందించుకోవాలని ఇండియన్ బ్యాంకు బ్రాంచి మేనేజర్ జ్యోయ్ తెలిపారు. కర్లపాలెం మండల కేంద్రంలోని ఇండియన్‌బ్యాంకు బ్రాంచి కార్యాలయంలో బుధవారం ఆంధ్రా బ్యాంకు వారి సౌజన్యంతో డ్వాక్రా స్వయం సహాయక సంఘ సభ్యులకు ఆర్థిక అక్షరాస్యతా అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు పొదుపు పట్ల అవగాహన పెంచుకుని ఆర్థికంగా అభివృద్ధి సాధించాలని సూచించారు. రిజర్వు బ్యాంకు వారి ఆదేశాల మేరకు మహిళలకు అవగాహనా సదస్సులు నిర్వహిస్తున్నట్లు ఆర్థిక అక్షరాస్యతా కేంద్రం కౌన్సిలర్ చింతల రవి చంద్ర ప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వెలుగు ఏపీఎం డి. వెంకటేశ్వర్లు, బ్యాంకు సిబ్బంది, మహిళలు ఉన్నారు.

వైభవంగా విఘ్నేశ్వరుడి పూజలు



పిట్టలవానిపాలెంలో విఘ్నేశ్వరుడి నిమజ్జనం సందర్భంగా ఊరేగింపు



నిమజ్జనానికి ముందు పాతనందాయపాలెంలో ఊరేగిస్తున్న భక్తులు



సువర్ణగణపతి మహోత్సవం సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టిన న్యూషరాబ్‌బజారు వ్యాపారస్తులు

పాతనందాయపాలెం(కర్లపాలెం): మండలంలోని పాతనందాయపాలెం గ్రామంలో విఘ్నేశ్వరుడి నిమజ్జన కార్యక్రమాన్ని బుధవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. వినాయకుడికి అత్యంత ఇష్టమైన పూలు, పండ్లను ఉంచి, పిండి వంటలను ప్రత్యేకంగా తయారు చేసి పూజా కార్యక్రమాలు జరిపించారు. అనంతరం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ట్రాక్టర్‌లో విఘ్నేశ్వరుడి విగ్రహాన్ని ఉంచి గ్రామంలో ఊరేగింపు నిర్వహించారు. కర్లపాలెం శివారు విద్యుత్‌శాఖ కార్యాలయం సమీపంలో తుంగభద్ర కాలువలో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. నిమజ్జన కార్యక్రమంలో ఆయా గ్రామాల భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో పూజలు జరిపించారు. ఈ సందర్భంగా నిర్వహించిన పాటకచ్చేరి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

పిట్టలవానిపాలెం: పిట్టలవానిపాలెంలో విఘ్నేశ్వరుడి నిమజ్జన కార్యక్రమం బుధవారం కోలాహలంగా సాగింది. ఈ సందర్భంగా స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించి అర్చనలు అభిషేకాలు చేశారు. అనంతరం ప్రత్యేకంగా అలంకరించిన ట్రాక్టర్‌పై ఉంచి గ్రామంలోని అన్ని వీధుల్లో గ్రామోత్సవం నిర్వహించారు. కనకతప్పెట్లు, బ్యాండు మేళాల నడుమ ఉత్సాహంగా చిందులు వేశారు. అనంతరం గ్రామ శివారులోని తెనాలి-నిజాంపట్నం మురుగు కాలువలో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు.

ఘనంగా సువర్ణగణపతి మహోత్సవం

బాపట్ల: స్థానిక న్యూషరాబ్ బజార్‌లోని సువర్ణ గణపతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో గణపతి మహోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. అనంతరం అన్నసంతర్పణ కార్యక్రమాన్ని నిర్వహించారు. పదేళ్లుగా బులియన్ జ్యూలర్స్ ఆధ్వర్యంలో అన్నదానం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

వైభవంగా విఘ్నేశ్వరుడి నిమజ్జనం

పిట్టలవానిపాలెం: కర్లపాలెం గ్రామంలో విఘ్నేశ్వరుడి నిమజ్జన కార్యక్రమం బుధవారం కోలాహలంగా సాగింది. ఈసందర్భంగా స్వామి వారిని ప్రత్యేకంగా అలంకరించి అర్చనలు అభిషేకాలు చేశారు. అనంతరం ప్రత్యేకంగా అలంకరించిన ట్రాక్టర్‌పై ఉంచి గ్రామంలోని అన్ని వీధుల్లో గ్రామోత్సవం నిర్వహించారు. అనంతరం బుద్దాం శివారులోని తుంగభద్ర మురుగు కాలువలో నిమజ్జనం చేశారు.ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు.

బాపట్ల: వినాయకుడి కృపతో అందరు బాగుండాలని వేగేశన ఫౌండేషన్ చైర్మన్ వేగేశన నరేంద్రవర్మరాజు పేర్కొన్నారు. పట్టణం, గ్రామీణప్రాంతాల్లో వినాయకుడి అన్నసంతర్పణ, నిమజ్జన కార్యక్రమాల్లో బుధవారం ఆయన పాల్గొన్నారు. వినాయకుడి అన్నసంతర్పణలకు విరాళాలు అందించారు. ప్రతి ఏడాది వినాయకచవితి చేసేందుకు తనవంతు సాయం అందిస్తానని చెప్పారు. వివేకానందకాలనీ, విజయలక్ష్మీపురం, అరవకాలనీ, వెదుళ్ళపల్లిలోని పలు విగ్రహాలు వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు.

అంకిత భావంతో పనిచేస్తే గుర్తింపు

చెరుకుపల్లి : అంకిత భావంతో పనిచేసే వారికి సమాజంలో ఎల్లప్పుడు తగిన గుర్తింపు ఉంటుందని యూటీఎఫ్ రాష్ట్ర సహ అధ్యక్షుడు నక్కా వెంకటేశ్వర్లు అన్నారు. ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ వారి ఆధ్వర్యంలో ఇటీవల బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు స్థానిక యూటీఎఫ్ కార్యాలయంలో మంగళవారం రాత్రి సన్మానం నిర్వహించారు. కార్యక్రమానికి జిల్లా అధ్యక్షుడు కె.నాగమల్లేశ్వర రావు అధ్యక్షత వహించారు. విద్యార్థులు ఉన్నతమైన పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని నక్కా వెంకటేశ్వర్లు అన్నారు. ఉపాధ్యాయులు క్రమశిక్షణతో కూడిన విద్యను బోధించటం ఎంతో అభినందనీయమన్నారు. అనంతరం బదిలీ అయిన కె.నాగమల్లేశ్వరరావు, బి.ఏకాంబరాచారీ, షేక్ బాజిబాబు, పీవీ శ్రీనివాసరావు, పి.రవిరామ్ కిషోర్, టి.రాజేంద్ర, ఎస్.నరసింహారావు, బీవీ నిర్మలను పూలమాలలు, దుశ్శాలువాలతో ఘనంగా సత్కరించారు. యూటీఎఫ్ మండల శాఖ అధ్యక్ష, కార్యదర్శులు పి.రాంబాబు, షేక్ సంషుద్దీన్, సభ్యులు డి.తిరుమలరావు, పి.వెంకటేశ్వర రెడ్డి, కె.నాగేశ్వరరావు, పి.అనీల్ కుమార్, డి.నరసారెడ్డి, ముసలారెడ్డి, ఎం.ఉమామహేశ్వరారవు రులు పాల్గొన్నారు.

అప్రమత్తతతో తెగుళ్ల నివారణ

పొన్నపల్లి (చెరుకుపల్లి) : ప్రస్తుతం అధిక వర్షాలు కురుస్తుండడంతో అగ్గి తెగులు, పాము పొడ తెగులు సోకే అవకాశముందని మండల వ్యవసాయాధికారి వి.వేణుగోపాల్ అన్నారు. మండలంలోని పొన్నపల్లి, నడింపల్లి గ్రామాల్లో బుధవారం పొలం–పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు.

వంటగ్యాస్ కనెక్షన్లు పంపిణీ



వంట గ్యాస్ కనెక్షన్‌లు పంపిణీ చేస్తున్న ప్రొప్రయిటర్

పిట్టలవానిపాలెం: ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం ఏజెన్సీ నిర్వాహకులకు బుధవారం వంటగ్యాస్ కనెక్షన్లను ఎంపీపీ బీవీ సులోచన, ఎంఈవో వి. వెంకటేశ్వరరావుతో కలిసి అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో వంట సమయంలో ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకుగాను పాఠశాల గ్రాంటు నుంచి రెండు సిలెండర్లకు రూ.4700 మంజూరు చేసినట్లు తెలిపారు. తీసుకున్న గ్యాస్ కనెక్షన్లలను సక్రమంగా వినియోగించుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో అపూర్వ ఇండేన్ గ్యాస్ ఏజెన్సీ ప్రొప్రయిటర్ సుమన్‌బాబు, మేనేజర్ సంజీవరావు, వి రామకృష్ణంరాజు తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ విద్యార్థులకు అండగా బీసీ సంఘాలు

సీనియర్ న్యాయవాది వై.కోటేశ్వరరావు



వ్యవసాయ విద్యార్థులకు మద్దతు ప్రకటిస్తున్న బీసీ సంఘాల నాయకులు

బాపట్ల: వ్యవసాయ విద్యార్థులకు అండగా ఉంటామని బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ రాష్ట్ర నాయకులు సీనియర్ న్యాయవాది వై.కోటేశ్వరరావు తెలిపారు. వ్యవసాయ విద్యార్థులు ప్రభుత్వం విడుదల చేసిన జీవో నెంబరు 64ను రద్దు చేయాలని చేపట్టిన ఆందోళనకు బుధవారం మద్దతు పలికారు. ఈసందర్భంగా కోటేశ్వరరావు మాట్లాడుతూ ఐసీఆర్ అక్రిడేషన్ గుర్తింపులేని ప్రైవేటు కళాశాలలో చదివిన విద్యార్థులు ఉద్యోగాలు పొందితే దేశ భవిష్యత్ ప్రశ్నార్థకంగా మారిపోతుందన్నారు. ఇప్పటికే నకిలీ విత్తనాలు, పురుగుమందులతో వ్యవసాయ రంగం తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటుందని గుర్తు చేశారు. ప్రభుత్వం విడుదల చేసిన జీవోలతో వ్యవసాయం అంధకారంగా మారే ప్రమాదం ఉందని తెలిపారు. ఈకార్యక్రమంలో బీసీ సంఘాల నాయకులు ఉప్పాల మురళీ, యెనుమల భాస్కర్ గౌడ్, గండికోట రాంబాబు, చేజర్ల సతీష్, పరిశా వెంకట్, గవిని సుధాకర్, అంకిపల్లి సాంబయ్య,జార్జి తదితరులు పాల్గొన్నారు.

రెవెన్యూ సభలతో భూసమస్యలు పరిష్కారం

కర్లపాలెం : భూసమస్యలు పరిష్కరించేందుకే రెవెన్యూ గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ నూనె వెంకటప్రసాద్ తెలిపారు. మండలంలోని చింతాయపాలెం, కర్లపాలెం గ్రామాల్లో బుధవారం రైతు సేవలో రెవెన్యూశాఖ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు భూములకు సంబంధించిన సమస్యలను తమ దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలని సూచించారు. ప్రధానంగా భూములు ఆన్‌లైన్,అడంగల్,1బి ఆన్‌లైన్ నమోదు తదితర అంశాలను చేయించుకోవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్వేయర్ లక్ష్మీనారాయణ, ఆర్‌ఐ సాంబశివరావు, వీఆర్వోలు యోబు, విక్టర్ తదితరులు ఉన్నారు.

భవిష్యం

మేషం: పనుల్లో జాప్యం. ఆర్థిక ఇబ్బందులు తప్పకపోవచ్చు. ఆకస్మిక ప్రయాణాలు. ఆలయ దర్శనాలు. అనారోగ్యం. వృత్తి, వ్యాపారాలలో చికాకులు.

వృషభం: శ్రమాధిక్యం. పనుల్లో తొందరపాటు. ప్రయాణాలలో అవాంతరాలు. వ్యయ ప్రయాసలు. బంధువులతో తగాదాలు. వృత్తి, వ్యాపారాలు మందగిస్తాయి.



మిథునం: చిరకాల స్వప్నం నెరవేరుతుంది. విద్యావకాశాలు. ప్రముఖులతో పరిచయాలు. పలుకుబడి పెరుగుతుంది. వ్యాపార, ఉద్యోగాలలో నూతనోత్సాహం.

కర్కాటకం: కొత్త విషయాలు తెలుసుకుంటారు. ఆర్థిక ప్రగతి. పరిచయాలు పెరుగుతాయి. శుభవార్తలు. వాహనయోగం. వ్యాపారాలు విస్తరిస్తారు. ఉద్యోగులకు కొత్త హోదాలు.

సింహం: పనుల్లో అవాంతరాలు. వృథా ఖర్చులు. బంధువులతో మాటపట్టింపులు. అనారోగ్యం. ఆలయాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలలో గందరగోళ పరిస్థితి.

కన్య: కొన్ని సమస్యలు వేధిస్తాయి. ఆరోగ్యభంగం. ముఖ్యమైన వ్యవహారాలు మందకొడిగా సాగుతాయి. దూరప్రయాణాలు. వ్యాపారాలు, ఉద్యోగాలలో చికాకులు పెరుగుతాయి.

తుల: పరిచయాలు పెరుగుతాయి. ఆసక్తికర సమాచారం. విందువినోదాలు. యత్నకార్యసిద్ధి. ఉద్యోగావకాశాలు. వృత్తి, వ్యాపారాలలో ఉత్సాహవంతంగా ఉంటుంది.

వృశ్చికం: కుటుంబ, ఆరోగ్యసమస్యలు. వ్యయప్రయాసలు. ఆదాయానికి మించిన ఖర్చులు. ప్రయాణాలు వాయిదా. వృత్తి, వ్యాపారాలలో నిరుత్సాహం.

ధనుస్సు: చిన్ననాటి మిత్రుల కలయిక. విందువినోదాలు. కార్యజయం. భూములు, వాహనాలు కొంటారు. వ్యాపారాలు లాభసాటిగా ఉంటాయి. ఉద్యోగులకు పదోన్నతులు.


మకరం: శ్రమ పెరుగుతుంది. ఆకస్మిక ప్రయాణాలు. ఇంటాబయటా ఒత్తిడులు. దైవ దర్శనాలు. అనారోగ్యం. వృత్తి, వ్యాపారాలలో నిరాశ.

కుంభం: పలుకుబడి పెరుగుతుంది. శుభవార్తలు. వాహనయోగం. చర్చలు ఫలిస్తాయి. వస్తులాభాలు. వ్యాపారాలలో పురోగతి. ఉద్యోగులకు విధుల్లో చికాకులు తొలగుతాయి.

మీనం: పనులు సకాలంలో పూర్తి చేస్తారు. ఆర్థిక పరిస్థితి మెరుగ్గా ఉంటుంది. సన్నిహితుల సాయం అందుతుంది. వ్యాపారాలు, ఉద్యోగాలలో అనుకూలత.

– సింహంభట్ల సుబ్బారావు

తిరుమల సమాచారం



తిరుమలలో బుధవారం భక్తుల రద్దీ తక్కువగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 12 కంపార్టుమెంట్లు నిండాయి.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు:

ఉచిత గదులు	ఖాళీ లేవు
రూ.50 గదులు	ఖాళీ లేవు
రూ.100 గదులు	ఖాళీ లేవు
రూ.500 గదులు	ఖాళీ లేవు

సేవలు

సహస్రదీపాలంకరణ సేవ	-250 ఖాళీ
వసంతోత్సవం	– 150ఖాళీ
ఆర్జిత బ్రహ్మోత్సవం	-200 ఖాళీ

గురువారం ప్రత్యేక సేవ : తిరుప్పావడ

జీజీహెచ్ వైద్యసేవలు



15వ నంబరు గది–జీర్ణ కోశ వ్యాధులు
10వ నంబరు గది– నరాల జబ్బులు
20వ నంబరు గది– న్యూరో సర్జరీ
26వ నంబరు గది– పిడియాట్రిక్ సర్జరీ
24వ నంబరు గది–రక్తపరీక్షలు
12వ నంబరు గది–అల్ట్రాసౌండ్ పరీక్షలు
2వ నంబరు గది– ఓపీ(ఉదయం 8–11.30 వరకు)

గురువారం మధ్యాహ్నం ఒంటిగంట వరకు అవుట్‌పేషెంట్ విభాగంలో వైద్య సేవలు లభిస్తాయి.

–గుంటూరు మెడికల్

ఆర్టీసీ బస్సుల్లో సీట్ల ఖాళీలు



గుంటూరు నుంచి బెంగళూరు (లగ్జరీ) సాయంత్రం 6.00గంటలు .సీట్లు 34 ఖాళీ.
గుంటూరు నుంచి హైదరాబాద్‌కు (ఇంద్ర) రాత్రి 9.45 గంటలు. సీట్లు 0 ఖాళీ.
గుంటూరు నుంచి హైదరాబాద్‌కు (ఇంద్ర) రాత్రి 8.15 గంటలు.సీట్లు 36 ఖాళీ.
గుంటూరు నుంచి హైదరాబాద్‌కు. (గరుడ) రాత్రి 10.45 గంటలు. సీట్లు 43 ఖాళీ.
గుంటూరు నుంచి హైదరాబాద్‌కు (అమరావతి స్కానియా) రాత్రి 10.45 గంటలు .సీట్లు 33 ఖాళీ.
గుంటూరు నుంచి హైదరాబాద్‌కు (అమరావతి స్కానియా) రాత్రి 11.15 గంటలు. సీట్లు 41 ఖాళీ.
గుంటూరు నుంచి చెన్నై (లగ్జరీ) రాత్రి 8.30 గంటలు.సీట్లు 33 ఖాళీ.
గుంటూరు నుంచి విశాఖపట్నం (లగ్జరీ) రాత్రి 10.30 గంటలు.సీట్లు 30 ఖాళీ.
గుంటూరు నుంచి విశాఖపట్నం (లగ్జరీ) సాయంత్రం 6.45 గంటలు.సీట్లు 30 ఖాళీ.
గుంటూరు నుంచి తిరుపతి (లగ్జరీ) రాత్రి 9.45 గంటలు.సీట్లు 31 ఖాళీ.
గుంటూరు నుంచి తిరుపతి (లగ్జరీ) రాత్రి 9.45 గంటలు.సీట్లు 23 ఖాళీ.
గుంటూరు నుంచి తిరుపతి (లగ్జరీ) రాత్రి 10.15 గంటలు. సీట్లు 26 ఖాళీ.

–పాతగుంటూరు

విమాన వేళలు

గన్నవరం విమానాశ్రయం నుంచి విమానాలు బయలుదేరు వేళలు

న్యూఢిల్లీకి		
ఎయిరిండియా	09.05	ప్రతిరోజు
ఎయిరిండియా	17.20	ప్రతిరోజు
ఎయిరిండియా	20.40	ప్రతిరోజు
హైదరాబాద్‌కు		
స్పైస్‌జెట్	09.35	ప్రతిరోజు
ఎయిరిండియా	12.10	బుధవారం మాత్రమే
స్పైస్‌జెట్	14.40	బుధవారం మినహా
ఎయిరిండియా	17.20	ప్రతిరోజు
స్పైస్‌జెట్	17.35	ప్రతిరోజు
ట్రూజెట్	21.55	ప్రతిరోజు
బెంగళూరుకు		
స్పైస్‌జెట్	07.45	ప్రతిరోజు
స్పైస్‌జెట్	14.00	మంగళవారం మినహా
స్పైస్‌జెట్	20.10	ప్రతిరోజు
ఎయిరిండియా	08.25	గురు, శుక్ర, శని, ఆది
చెన్నైకు		
ట్రూజెట్	07.55	ప్రతిరోజు
స్పైస్‌జెట్	15.20	ప్రతిరోజు
స్పైస్‌జెట్	14.00	మంగళవారం మాత్రమే
విశాఖపట్నానికి		
ఎయిరిండియా	12.30	బుధవారం మినహా
ఎయిరిండియా	15.35	బుధవారం మాత్రమే
ఎయిరిండియా	18.40	గురు, శుక్ర, శని, ఆది
తిరుపతికి		
ఎయిరిండియా	15.30	బుధవారం మినహా అన్ని రోజులు

దుర్గగుడి సమాచారం

- తెల్లవారుజామున 3 గంటలకు ఆలయం తెరుస్తారు. అనంతరం దుర్గమ్మకు వస్త్రాలంకరణ సేవ చేస్తారు.
- తెల్లవారుజామున 4 గంటలకు ఖడ్గమాల పూజ, ఉదయం 6 గంటలకు యాగశాలలో నవగ్రహ హోమం జరుగుతాయి.
- ఉదయం 6, 10.45, 4.45 గంటలకు త్రికాలార్చన పూజ నిర్వహిస్తారు.
- ఉదయం 7 నుంచి 9 గంటల వరకు రుద్ర హోమం, అనంతరం లక్ష కుంకుమార్చన, శ్రీచక్ర నవార్చన, శాంతి కల్యాణం, చండీహోమం జరుగుతాయి.
- ఉదయం 11 గంటలకు సౌభాగ్య ప్రదాయిని పూజ చేస్తారు.
- మధ్యాహ్నం 12 గంటలకు మహా నివేదన, సాయంత్రం 4 గంటలకు స్వర్ణ పుష్పార్చన, సాయంత్రం 6 గంటలకు పంచహారతులు సమర్పిస్తారు.
- రాత్రి 10 గంటలకు ఆలయాన్ని మూసి వేస్తారు.

– ఇంద్రకీలాద్రి(విజయవాడ పశ్చిమం)

సాగర్ నీటిమట్టం

విజయపురిసౌత్ : నాగార్జునసాగర్ జలాశయ నీటిమట్టం బుధవారం 500 అడుగులు వద్ద ఉంది. ఇది 115.31 టీఎంసీలకు సమానం. సాగర్ జలాశయం నుంచి ఎస్ఎల్‌బీసీకి 686, లాసెస్ 221 క్యూసెక్కుల నీరు విడుదలవుతోంది. దీంతో సాగర్ జలాశయం నుంచి మొత్తం 907 క్యూసెక్కుల నీరు విడుదలవుతోంది. శ్రీశైలం జలాశయం నుంచి సాగర్ జలాశయానికి 907 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతోంది. శ్రీశైలం జలాశయ నీటిమట్టం 786 అడుగుల వద్ద ఉంది. ఇది 22.71 టీఎంసీలకు సమానం.

సాగునీటి సమాచారం

దుగ్గిరాల : కృష్ణా పశ్చిమ ప్రధాన కాలువకు సీతానగరం వద్ద బుధవారం 5,009 క్యూసెక్కుల నీరు విడుదల చేశారు. కొమ్మమూరు కాల్వకు 2,200 క్యూసెక్కులు, బ్యాంక్ కెనాల్ కాల్వకు 1,363, తూర్పు కాల్వకు 288, పశ్చిమ కాల్వకు 151, నిజాంపట్నం కాలువకు 181, హై లెవల్ చానల్‌కు 270 క్యూసెక్కుల విడుదల చేశారు.

పసుపు ధరలు

దుగ్గిరాల : యార్డులో బుధవారం 324 బస్తాలు పోతలు పోశారు. సరుకు కనిష్ట ధర రూ.3,500. గరిష్ట ధర రూ.6,850. మోడల్ ధర రూ.5,075 పలికింది. కాయ కనిష్ట ధర రూ.3,100. గరిష్ట ధర రూ.6,850. మోడల్ ధర రూ.5,650 పలికింది.

నిమ్మకాయల ధరలు

తెనాలిటౌన్ : తెనాలి మార్కెట్‌లో బుధవారం టిక్కి నిమ్మకాయల కనిష్ట ధర రూ.1300 గరిష్ట ధర రూ.2000 మోడల్‌ధర రూ.1700 పలికింది.

కూరగాయల ధరలు



గుంటూరులోని ఎన్టీఆర్ రైతుబజారులో నిన్నటి ధరలు (రూ.)

టమాట	32	దోస	10
వంకాయ	20	సొర	10
బెండ	14	పొట్ల	15
మిర్చి	24	పెద్ద చిక్కుళ్ళు	28
కాకర	16	చామ	28
బీర	18	బీట్‌రూట్	24
క్యాబేజి	18	కీర	18
క్యారెట్	44	ఫ్రెంచిబీన్స్	58
దొండ	18	క్యాప్సికం	38
బంగాళదుంప	15	అల్లం	70
ఉల్లిపాయలు	24		
గోరుచిక్కుళ్లు	22		

కొరిటెపాడు(గుంటూరు)

చికెన్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ అండ్ ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ రైతు ధర :	98, 106, 117
చికెన్ విత్ స్కిన్ :	188
చికెన్ స్కిన్‌లెస్ :	198

కోడి గుడ్ల ధరలు (నెక్)

రైతు ధర - 3.59

వాతావరణం

రానున్న 24 గంటల్లో సౌరాష్ట్ర, కఛ్, ఉత్తరాఖండ్, ఈశాన్య రాష్ట్రాలు, ఉత్తర పశ్చిమ బెంగాల్, పశ్చిమ తీర ప్రాంతాల్లో మధ్యస్థం నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఒడిశా, పశ్చిమ బెంగాల్‌లో మిగిలిన ప్రాంతాల్లో, జార్ఖండ్, బిహార్, ఉత్తర ప్రదేశ్ పర్వతాలకు ఆనుకుని ఉన్న ప్రాంతాల్లో, ఉత్తర ప్రదేశ్, హిమాచల్‌ప్రదేశ్, హరియాణా, పంజాబ్‌లో తేలికపాటి నుంచి మోస్తరు వానలు పడతాయి.

గుంటూరు వాతావరణం

గరిష్టం కనిష్టం

34.8°/24.0°

జాతీయం

నగరం	గరిష్ట	కనిష్ట
ఢిల్లీ	35.5	27.6
కోల్‌కతా	35.2	26.0
బెంగళూరు	28.5	31.1
ముంబై	30.5	23.1
చెన్నై	36.1	25.5

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట	పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట
నెల్లూరు	36.8/27.0	కాకినాడ	33.8/24.0
ఒంగోలు	36.6/26.0	ఖమ్మం	33.0/20.0
చిత్తూరు	36.5/26.0	విశాఖపట్నం	32.7/24.6
తిరుపతి	36.5/26.0	శ్రీకాకుళం	32.6/26.5
అనంతపురం	35.0/25.0	విజయనగరం	32.6/26.5
విజయవాడ	35.0/24.6	నల్లగొండ	32.6/24.0
కడప	34.8/26.0	ఆదిలాబాద్	32.6/21.0
గుంటూరు	34.8/24.0	హైదరాబాద్	32.0/22.3
కర్నూలు	34.6/25.0	రంగారెడ్డి	32.0/22.3
కరీంనగర్	34.2/25.2	నిజామాబాద్	31.9/24.0
ఏలూరు	34.0/25.6	మెదక్	31.7/21.6
రాజమండ్రి	34.0/25.6	వరంగల్	31.6/24.5
తాడేపల్లిగూడెం	34.0/25.6	మహబూబ్‌నగర్	31.4/23.0

బుల్లితెర


www.sakshi.com

SAKSHI TV

ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30 నిరీక్షణ
ఉ.07.00 న్యూస్ 360
ఉ.07.30 కేఎస్ఆర్ లైవ్ షో
ఉ.09.00 రీజనల్ న్యూస్
ఉ.09.30 మ్యాగజీన్ స్టోరీ
ఉ.10.30 స్క్రీన్‌ప్లే
ఉ.11.30 పొలిటికల్ కారిడార్
మ.02.30 డాక్టర్స్ టైమ్
సా.04.30 మార్గం
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 ఉర్దూ న్యూస్
రా.07.30 పొలిటికల్ కారిడార్
రా.08.00 ఫోర్త్ ఎస్టేట్
రా.09.00 న్యూస్ 360
రా.09.30 మ్యాగజీన్ స్టోరీ
రా.10.30 స్క్రీన్‌ప్లే
రా.11.30 న్యూస్ ఫీచర్

టీవీలో ఈరోజు సినిమాలు



జెమిని మూవీస్
ఉ.07.00 గూఢచారి 117
ఉ.09.30 శేషాద్రి నాయుడు
మ.12.00 పోస్ట్‌మ్యాన్
మ.03.00 శ్రీమతీ వెళ్లొస్తా
సా.06.00 ఆంధ్రుడు




హెచ్‌బీవో
ఉ.08.09 ఘోస్ట్ షిప్
ఉ.09.42 ఫూల్స్ గుడ్
ఉ.11.38 కుంగ్‌ఫు పాండా 2
సా.05.10 ఐపీ మ్యాన్ 3
రా.07.00 ద అకౌంటెంట్




మా మూవీస్
ఉ.07.00 పెద్దోడు చిన్నోడు
ఉ.09.00 ఆనంద్
మ.12.00 షాక్
మ.03.00 ఎందుకంటే ప్రేమంట
సా.05.00 సింగం



మూవీస్ నౌ
ఉ.08.20 స్పిసిస్
ఉ.10.20 క్లిఫ్ హ్యాంగర్
మ.02.45 రష్ అవర్ 3
సా.05.55 సూపర్‌మాన్ రిటర్న్స్
రా.09.00 టాయ్ స్టోరీ



సోనీ పిక్స్
ఉ.0626 సెంటర్ స్టేజ్
ఉ.11.26 బ్యాటిల్‌షిప్
మ.01.47 ద ఇంక్రెడిబుల్ హల్క్
సా.06.13 వాటర్‌వరల్డ్
రా.09.00 జురాసిక్ పార్క్



జీ సినిమా
ఉ.07.50 ఆవారా పాగల్ దీవానా
ఉ.10.54 ఐ
మ.02.42 సిర్ఫ్ తుమ్
సా.05.41 హసీనా మాన్ జాయేగీ
రా.09.00 నామ్ షబానా

శభాష్.. పోలీస్!

- పలు కేసులను ఛేదించిన పోలీసు సిబ్బందికి రివార్డులు అందజేసిన అర్బన్ ఎస్పీ విజయరావు
- దారి దోపిడీ కేసులో ముగ్గురి అరెస్ట్ .. తల్లిదండ్రుల చెంతకు తప్పిపోయిన ఇద్దరు బాలురు


సమావేశంలో మాట్లాడుతున్న అర్బన్ ఎస్పీ విజయరావు

గుంటూరు ఈస్ట్ : దారి దోపిడీ చేసిన నిందితులను పట్టుకోవడంలో, కోల్‌కత్తా వెళ్లిపోయిన బాలురను తల్లిదండ్రులకు అప్పజెప్పడంలో కృషి చేసిన ఎనిమిది మంది పోలీసు సిబ్బందిని అర్బన్ ఎస్పీ సీహెచ్. విజయరావు బుధవారం అభినందించి రివార్డులు అందజేశారు. ఉమేష్ చంద్ర హాలులో అర్బన్ ఎస్పీ సీహెచ్. విజయరావు, అడిషనల్ ఎస్పీ సుబ్బరాయుడు, రూరల్ డీఎస్పీ శ్రీనివాసరావు నిర్వహించిన విలేకరుల సమావేశంలో వివరాలను వెల్లడించారు. 2017 ఆగస్టు 14న వెంగళాయపాలానికి చెందిన రాయుడు వెంకట సుబ్బారావు బైక్‌పై వెళ్తుండగా నల్లపాడు సమీపంలో ముగ్గురు అగంతకులు దాడి చేసి ఏటీఎమ్ కార్డులు లాక్కున్నారు. ఇద్దరు వ్యక్తులు అక్కడే కాపలా ఉండగా, మూడో వ్యక్తి పలు ఏటీఎమ్‌లకు వెళ్లి రూ.79,500 డ్రా చేశాడు. ఎవరికైనా చెబితే చంపేస్తామని బెదిరించి సుబ్బారావును వదిలేశారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేసిన పోలీసులు గుంటూరులోని శ్రీకృష్ణ దేవరాయ నగర్‌కు చెందిన అంగళకుర్తి పుల్లయ్య, షేక్ ఫైజుల్లా, షేక్ అన్వర్ బాషాలుగా గుర్తించారు. వీరు పెయింట్ పనులు చేసుకుంటూ జీవనం సాగించే 19 ఏళ్ల యువకులు. అడ్డదారిలో తేలికగా సంపాదించడం కోసం ఈ ఘాతుకానికి పాల్పడ్డారు. వారిని బుధవారం నల్లపాడు పోలీసులు అరెస్టు చేసి ఎస్పీ వద్ద హాజరుపరిచారు. వీరి నుంచి రూ.43 వేలు నగదు, ద్విచక్ర వాహనం, సెల్ ఫోన్ స్వాధీనం చేసుకున్నారు.

ఇద్దరు బాలురు తల్లిదండ్రుల చెంతకు..

గుంటూరు రూరల్ మండలం దాసరిపాలెం పరిధిలోని ఓ స్పిన్నింగ్ మిల్లులో పని చేసుకునే మూకలింగం కుమారుడు 13 ఏళ్ల వి.విజయ్‌కుమార్, రాంబహదూర్ కుమారుడు 13 ఏళ్ల బిస్వజిత్ ఈ నెల 28న గణేష్ ఊరేగింపులు చూసి వస్తామని ఇంట్లో నుంచి బయటకు వచ్చి తిరిగి వెళ్లలేదు. ఈ మేరకు తల్లిదండ్రుల ఫిర్యాదుకు స్పందించిన నల్లపాడు పోలీసులు ఇద్దరు బాలురు కోల్‌కత్తాలో ఉన్నట్లు గుర్తించారు. అక్కడకు వెళ్లి బాలురను గుంటూరుకు చేర్చి 48 గంటల్లో తల్లిదండ్రులకు ఎస్పీ సమక్షంలో అప్పగించారు. గతంలో తమతో పాటు మిల్లులో ఉన్న మరో బాలుడు తల్లిదండ్రులతో కోల్‌కత్తా వెళ్లి పోవడంతో వీరు అక్కడకు వెళ్లినట్లు విచారణలో తేలింది. ఈ రెండు కేసుల పురోగతిలో కృషి చేసిన నల్లపాడు ఎస్సై అమీర్, ఇతర సిబ్బందిని ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

గల్లంతైన గర్భిణి మృతదేహం లభ్యం


భువనేశ్వరి(ఫైల్)

దుగ్గిరాల (మంగళవారం) : కృష్ణా పశ్చిమ ప్రధాన కాల్వలో మంగళవారం గల్లంతైన గర్భిణి మృతదేహాన్ని బుధవారం స్థానికులు గుర్తించారు. వైద్యపరీక్షల నిమిత్తం తండ్రి వెంట బయలుదేరిన చావలి భువనేశ్వరి (25) మార్గమధ్యలో రేవేంద్రపాడు కాలిబాట వంతెనపై నుంచి కృష్ణా పశ్చిమ ప్రధాన కాల్వలో దూకి ఆత్మహత్యకు పాల్పడిన విషయం తెలిసిందే. సీసీఎల్ సమీపంలో కృష్ణా పశ్చిమ ప్రధాన కాల్వలో మహిళ మృతదేహం ఉన్నట్టు సమాచారం అందుకున్న పోలీసులు గజ ఈతగాళ్ల సహాయంతో ఆలీనగర్ ఈద్గా వద్ద వెలికితీశారు. తహసీల్దార్ ఎం.స్వర్ణలతమ్మ మృతదేహానికి శవ పంచనామా నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం తెనాలి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. విగతజీవిగా మారిన కూతుర్ని చూసిన తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపించారు. దుగ్గిరాల ఎస్ఐ మన్నెం మురళి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

తండ్రిని హతమార్చిన తనయుడు

ఆస్తి వివాదంలో కర్రతో తలపై మోదడంతో మృతి


కృష్ణారావు మృతదేహం

అచ్చంపేట (పెదకూరపాడు) : తండ్రిని తనయుడు హతమార్చిన ఘటన మండలంలోని గ్రంథశిరిలో మంగళవారం రాత్రి చోటు చేసుకుంది. వీఆర్వో షేక్ మస్తాన్‌వలి పోలీస్ స్టేషన్‌లో ఇచ్చిన ఫిర్యాదు వివరాలిలా ఉన్నాయి. గ్రామానికి చెందిన బొల్లేపల్లి కృష్ణారావు (60) ఇంట్లో ఉన్న సమయంలో కుమారుడు సాయి పూటుగా మద్యం సేవించి ఆస్తి విషయంలో తండ్రితో వివాదానికి దిగాడు. దీనిపై మాటా మాటా పెరగడంతో కర్ర తీసుకుని తండ్రి కృష్ణారావు తలపై సాయి బలంగా మోదాడు. దీంతో కృష్ణారావు అక్కడికక్కడే కుప్పకూలిపోయాడు. ఇరుగు పొరుగు వారు వచ్చేంతలోనే మృతి చెందాడు. మృతుడికి భార్య ఉంది. వీఆర్వో ఫిర్యాదు మేరకు అచ్చంపేట ఎస్ఐ షేక్ మౌలానా షరీఫ్ కేసు నమోదు చేసుకుని, మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం సత్తెనపల్లి తరలించారు. నిందితుడు సాయిని అదుపులోకి తీసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

తల్లిని హత్య చేసిన కొడుకు, కోడలికి జీవిత ఖైదు

నరసరావుపేట టౌన్ : ఆస్తి కోసం తల్లిని హత్య చేసిన కొడుకు, కోడలుకు జీవిత ఖైదు, వెయ్యి రూపాయల జరిమానా విధిస్తూ 13వ అదనపు జిల్లా న్యాయమూర్తి కె. జయకుమార్ బుధవారం తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం వినుకొండ పట్టణం కారంపూడి రోడ్డులో నివాసముంటున్న మాచినేని సత్యశ్రీను ఆమె కుమారుడు సందీప్, అతని భార్య శ్రావణ్య ఆస్తి వివాద నేపథ్యంలో గతేడాది మే 23న గొంతు నులిమి హత్య చేశారు. కేసు నమోదు చేసుకున్న వినుకొండ పోలీసులు ప్రాథమిక దర్యాప్తు అనంతరం నిందితులను అరెస్ట్ చేసి కోర్టులో అభియోగ పత్రం దాఖలు చేశారు. పలువురు సాక్షులను విచారించిన న్యాయమూర్తి నిందితులపై నేరం రుజువు కావడంతో పైవిధంగా తీర్పు చెప్పారు.

రైలు కింద పడి యువతి మృతి

సీతారామపురం రైల్వే స్టేషనులో ఘటన

నూజెండ్ల (వినుకొండ) : రైలు కింద పడి ఓ యువతి మృతి చెందిన ఘటన మండలంలోని సీతారామపురం రైల్వే స్టేషన్‌లో బుధవారం జరిగింది. రైల్వే హెడ్ కానిస్టేబల్ పీరా తెలి పిన వివరాలిలా ఉన్నాయి. డోన్ నుంచి గుంటూరు వెళ్తున్న పాసింజర్ రైలు కింద పడి మృతి చెందినట్లు చెప్పారు. మృ తురాలి వయస్సు 18 ఏళ్లు ఉండవచ్చని, ఒంటిపై వంకాయ కలరు ప్యాంటు, గోల్డు కలరు టాప్ వేసుకుని ఉందని తెలి పారు. ముఖానికి నల్లటి ముసుగు చుట్టుకున్నట్లు చెప్పారు. మృతురాలు ప్రకాశం జిల్లా బయ్యారం గ్రామానికి చెందిన యువతిగా పోలీసులు భావిస్తున్నారు. మృతదేహాన్ని వినుకొండ ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. అయితే, యువతి ఆత్మహత్య చేసుకుందా, లేక ప్రమాదవశాత్తు రైలు కింద పడిందా అనే వివరాలు పోలీసుల దర్యాప్తులో తేలాల్సి ఉంది.

ఎరువుల దుకాణంపై విజి'లెన్స్'

- మూడు కంపెనీలకు చెందిన 238 బస్తాల ఫాస్ఫేట్ సీజ్
- ఎరువుల్లో రాళ్లు, ఇసుక కలిసినట్లు గుర్తించిన అధికారులు



ఎరువులను పరిశీలిస్తున్న విజిలెన్స్ అధికారులు

చెరుకుపల్లి (రేపల్లె) : మండలంలోని గూడవల్లి గ్రామంలో ఉన్న ఓ ఎరువుల షాపులో బుధవారం విజిలెన్స్ అధికారులు తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో సింగిల్, టీఎస్‌పీ, రైతుమిత్ర 20-20-0 అనే 3 రకాల సూపర్ ఫాస్ఫేట్‌ల నమూనాలను సేకరించారు. వీటిని గ్లాసు నీటిలో కరగ పెట్టగా రాళ్ళు, ఇసుక ఉండటంతో నాణ్యత లోపం ఉన్నట్లు గుర్తించినట్లు గుంటూరు విజిలెన్స్ సీఐ ఎస్. ఆంథోని రాజ్ తెలిపారు. ఆయన విలేకరులతో మాట్లాడారు. తూకం అధికంగా ఉండేందుకే రాళ్ళు, ఇసుకను ఫాస్ఫేట్‌లో కలిపారని చెప్పారు. వెంటనే ఈ 3 కంపెనీలకు చెందిన 238 బస్తాలను సీజ్ చేసినట్లు తెలిపారు. వ్యవసాయ సీజన్ మొదటి దశలోనే ఇటువంటి ఎరువులను గుర్తించటం ద్వారా అవి మార్కెట్‌లోకి రాకుండా అరికట్టడానికి అవకాశం ఉంటుందన్నారు. సేకరించిన శాంపిల్స్‌ను స్థానిక ఏవో వి.వేణుగోపాల్‌కు అందజేసి నివేదికను ఉన్నతాధికారులకు అందించాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో విజిలెన్స్ అగ్రికల్చర్ అధికారి వెంకట్రావు, సిబ్బంది దాసరి కోటేశ్వరరావు, నాంచారయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మికపరురాలు దేవుడమ్మ మృతి

- ఆధ్యాత్మిక రంగంలో విశేష కృషి చేసిన వరప్రసాదదేవి
- అంత్యక్రియలకు భారీగా తరలివచ్చిన భక్తులు


వరప్రసాదదేవి (ఫైల్)

సత్తెనపల్లి : పట్టణంలోని లక్ష్మీ టాకీస్ వెనుక బజారులో నివశిస్తున్న నంబూరి వరప్రసాదదేవి (దేవుడమ్మ) (72) బుధవారం మృతి చెందారు. సత్తెనపల్లి మండలం అబ్బూరు గ్రామంలో జన్మించిన ఆమె నరసరావుపేటలోని ఎస్ఎస్ఎన్ కళాశాలలో బీఎస్సీ బోటనీ డిగ్రీ చేశారు. సంగీత వీణ వాయిద్యంలో ప్రావీణ్యంతో సర్టిఫికెట్ పొందారు. సంగీత గాత్రం కూడా నేర్చుకుని ఎన్నో భక్తి పాటలు ఆలపించారు. పలు భక్తి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. చాలా మందికి సంగీతం నేర్పించారు. అన్నమయ్య కీర్తనలు అదే రాగంతో ఇం గ్లిష్‌లోకి అనువదించారు. చిన్న నాటి నుంచి ఆధ్యాత్మిక చింతనతో ఉండే ఆమె వెంకటేశ్వర స్వామిని వివా హం చేసుకుంటానని ప్రకటించి అలాగే పెళ్లి చేసుకుంది. ప్రతి సంవత్సరం ఆమె భక్తులు వివాహ వార్షికోత్సవం కూడా జరుపుతుంటారు. అందుకే ఆమెను దేవుడమ్మ అని పిలుస్తారు. రాష్ట్రవ్యాప్తంగా ఆమెకు భక్తులు ఉన్నారు. కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేటు వైద్యశాలలో చికిత్స పొందుతూ బుధవారం ఉదయం మృతి చెందారు. ఆమె దాయాదులు నల్లపాడు గ్రామం నుంచి వచ్చి అంత్యక్రియలు నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు, పలువురు ప్రముఖులు హాజరై ఆమె మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

నేల బావిలో పడి మహిళ మృతి

అమరావతి (పెదకూరపాడు) : మండల పరిధిలోని లింగాపురం గ్రామంలో బుధవారం ప్రమాదవశాత్తు నేల బావిలో పడి ఓ మహిళ మృతి చెందిన ఘటన చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. లింగాపురానికి చెందిన సరిపూడి అంజమ్మ (50) పొలం పనులకు వెళ్లి అక్కడ ప్రమాదవశాత్తు నేల బావిలో జారి పడిపోయి మరణించింది. అమరావతి పోలీసులు వచ్చి మృతదేహాన్ని సీహెచ్‌సీకి తరలించారు. అక్కడ పోస్టుమార్టం నిర్వహించి మృతదేహాన్ని బంధువులకు అప్పగించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



సదస్సులో సీఆర్‌డీఏ అధికారి శాస్త్రికి సమస్యలను తెలియజేస్తున్న రైతులు



రైతుల సమస్యలను నమోదు చేసుకుంటున్న ప్రపంచ బ్యాంకు ప్రతినిధులు

- అభివృద్ధి పేరుతో భూములు లాక్కునే యత్నం
- బ్యాంకర్ల సదస్సులో గళమెత్తిన రాజధాని రైతులు

అవినీతికి కేరాఫ్ సీఆర్‌డీఏ

వెంకటపాలెం(తుళ్లూరు రూరల్): ''మా భూముల సమస్యలపై అధికారులను ప్రశ్నించడమే మేము చేస్తున్న తప్పులా ఉంది...మా సమస్యలు పరిష్కరించండి అన్నందుకు మాపై కేసులు బనాయించి స్టేషన్ల చుట్టూ తిరిగేలా చేశారు.'' అంటూ యర్రబాలెం, పెనుమాక గ్రామాల రైతులు సీఆర్‌డీఏ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తుళ్లూరు మండలం వెంకటపాలెం గ్రామంలోని సీఆర్‌డీఏ యూనిట్ కార్యాలయంలో బుధవారం ఉదయం సీఆర్‌డీఏ అధికారులు, ప్రపంచ బ్యాంకు ప్రతినిధులు రాజధాని రైతులతో సమావేశం నిర్వహించారు. సీఆర్‌డీఏ భూవ్యవహారాల సంచాలకుడు బీఎల్ చెన్నకేశవులు అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో సీఆర్‌డీఏ స్ట్రాటజీ డైరెక్టర్ శాస్త్రి రైతులకు ప్రపంచబ్యాంకు ద్వారా రుణం తీసుకుని ఏ విధంగా అమరావతి ప్రాంతం అభివృద్ధి చేయనున్నారో వివరించారు. అనంతరం రైతులు మాట్లాడుతూ సీఆర్‌డీఏ కార్యాలయాలు అవినీతికి అడ్డాగా మారాయని, రైతులు తమ సమస్యల పరిష్కారానికి కార్యాలయానికి వెళ్తే లంచాలు డిమాండ్ చేస్తున్నారని అరోపించారు. యర్రబాలెంకు చెందిన వి.కె.రెడ్డి అనే రైతు గతంలో ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లినా ప్రయోజనం లేకపోయిందని అన్నారు. వెలగపూడి, రాయపూడి రైతులు మాట్లాడుతూ ల్యాండ్ పూలింగ్‌లో తమ భూములు ఇవ్వలేదని జరీబు భూములను దుక్కులుగా మార్చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్ల నిర్మాణంలో ఇళ్లు కోల్పోతున్న వారి వివరాలను తెలపాలని ఆరు నెలలుగా పెనుమాక సీఆర్‌డీఏ కార్యాలయంలో అధికారులను అడుగుతున్నా, ఇంకా సమాచారం రాలేదని చెబుతూ వచ్చారని, ఇప్పుడు ఇక్కడ వందల సంఖ్యలో ఇళ్లు పోతున్నాయని చెబుతున్నారని పెనుమాక గ్రామస్తులు ప్రశ్నించారు. సమస్యలను తమకు చెప్పవద్దని అధికారులు అనడంతో రైతులు నేరుగా ప్రపంచ బ్యాంకు బృందంతోనే చెప్పుకున్నారు. రాజధానిలో రాబోయే ప్రతి సంస్థలో రైతుల పిల్లలకు మొదటి అవకాశం కల్పించాలని కోరారు. ప్రతిదానికి తాము ప్రాధేయపడే పనిలేకుండా రైతులతో కమిటీలు నియమించాలని అధికారులకు సూచించారు.

సమస్యలు చెప్పవద్దు.... సలహాలు, సూచనలు ఇవ్వండి

రాజధానికి భూములు త్యాగం చేసిన రైతుల సమస్యలను వినడానికి సీఆర్‌డీఏ అధికారులకు విసుగ్గా ఉందని భూములు ఇచ్చిన రైతులు అరోపిస్తున్నారు. సదస్సులు నిర్వహిస్తారు కాని తమ గోడు పట్టించుకోరంటున్న రైతుల అరోపణను బుధవారం సీఆర్డీఏ అదికారులు నిజం చేశారు. ప్రపంచ బ్యాంకు బృందంతో జరిగిన సమావేశంలో కొందరు రైతులు మాట్లాడుతూ గ్రామంలో ఉన్న భూముల సమస్యలను పరిష్కరించాలని అడగ్గానే అధికారులు మీ వ్యక్తిగత సమస్యలు ఇక్కడ ప్రస్తావించవద్దని, అభివృద్ధికి సహకరించి సలహాలు సూచనలు ఇవ్వాలని అనడంతో రైతులు కోపోద్రికులయ్యారు.

సమస్యలు పరిష్కరించనపుడు సమావేశాలెందుకు?

నీరుకొండ(మంగళగిరి) : రాజధాని నిర్మాణానికి తామెవరం వ్యతిరేకం కాదని, రాజధాని నిర్మాణం కారణంగా ఏ ఒక్కరూ నష్టపోకూడదన్నదే తమ అభిమతమని రైతులు స్పష్టం చేశారు. మండలంలోని నీరుకొండ గ్రామంలో బుధవారం సీఆర్‌డీఏ అధికారులు ప్రపంచబ్యాంక్ అధికారులతో కలిసి సమావేశం నిర్వహించారు. ప్రపంచబ్యాంకు రుణం రూ.4500 కోట్లతో నిర్మించనున్న రాజధాని రోడ్లు, కొండవీటి వాగు ముంపు రిజర్వాయర్ల నిర్మాణాలపై రైతులకు వివరించారు. దీనిపై రైతులు మాట్లాడుతూ గత మూడేళ్లుగా తమ సమస్యలను ప్రతి సమావేశంలో అధికారుల దృష్టికి తీసుకెళ్తున్నామని, అయితే అధికారులు సమస్యలను పరిష్కరించకుండా సమావేశాలు నిర్వహిస్తూ తమను మోసం చేస్తున్నారని విమర్శించారు. భూసమీకరణ పేరుతో రాజధాని నిర్మాణానికి భూములు సమీకరించిన ప్రభుత్వం సమీకరణ వలన కలిగే లాభాలను రైతులకు వివరించినప్పుడు, భూములు ఇవ్వని రైతుల భూములను 2013 భూసేకరణ చట్టం ప్రకారం సేకరిస్తామని చెబుతూ, రైతులకు కలిగే ప్రయోజనాలకు ఎందుకు వివరించడం లేదని నిలదీశారు. సేకరించిన భూమిలోని 20 శాతం భూమి అభివృద్ధి రైతులకు ఇవ్వాలని చట్టంలో చెబుతున్నా నివేదికలో ఎందుకు పొందుపరచలేదని ప్రశ్నించారు. దీనిపై ప్రపంచ బ్యాంకు అధికారులు వెంటనే చట్టంలోని అన్ని వివరాలను రైతులకు వివరంగా తెలిసేలా నివేదికలు తయారు చేసి అందజేయాలని సీఆర్‌డీఏ అధికారులకు సూచించడం గమనార్హం.

ఒక్క హామీ నెరవేర్చలేదు

ఇంటికో ఉద్యోగం, ఉచిత విద్య, ఉచిత వైద్యం, రూ.25 లక్షల వడ్డీ లేని రుణాలంటూ ఎన్నో హామీలను గుప్పించారని ఒక్కటీ నెరవేర్చలేదని రైతులు తెలిపారు. నిడమర్రు, కురగల్లు రైతులు పలువురు మాట్లాడుతూ తమ గ్రామంలో మల్లె తోటల్లో పనిచేసే మహిళలు రోజుకు 200 సంపాదిస్తారని, అలాంటిది పింఛను రూ.2500 ఇస్తే వారి కుటుంబం ఎలా బతుకుతుందన్నారు. తమ అభ్యంతరాలను తీసుకునేందుకు కూడా అధికారులు ముందుకు రావడం లేదని, తమ సమస్యలను పరిష్కరించనపుడు తాము ఎలా నమ్మి భూములు ఇస్తామని ప్రశ్నించారు. గ్రామానితో ఎలాంటి సంబంధం లేని పెనుమాక సర్పంచ్ కళ్ళం పానకాలరెడ్డి, స్థానిక గ్రామ టీడీపీ నేత మాదల రాజేంద్ర మాత్రం ప్రపంచబ్యాంకు వెంటనే నిధులు మంజూరుచేసి అభివృద్ధికి సహకరించాలని కోరడం కొసమెరుపు. ఈ సందర్భంగా నిడమర్రు, కురగల్లు గ్రామాలకు చెందిన రైతులు భారీగా హాజరై తమ అభ్యంతరాలను అందజేశారు. కార్యక్రమంలో సీఆర్‌డీఏ ల్యాండ్ డైరెక్టర్ బీఎల్ చెన్నకేశవులు, డిప్యూటీ కలెక్టర్ దాసు, ప్రపంచబ్యాంక్ అధికారులు పాల్గొన్నారు.

సామాజిక ప్రభావ అంచనా అంతా అబద్ధం



భూసేకరణ కోసం చేసిన సామాజిక ప్రభావ అంచనా కార్యక్రమం అంతా తప్పులతడకగా నడిచింది.భూములు ఇవ్వాల్సింది మేము. కాని అధికారులు తమకు అనుకూలమైన వ్యక్తుల వద్దకు వెళ్లి అభిప్రాయాలు తీసుకుని వస్తే అదెలా కుదురుతుంది. భూముల్లో పెద్దపెద్ద భవనాలు నిర్మించడం వీలు కాదు.ఈ భూమి 12 అంతస్తుల భవనాల నిర్మాణాలకు అనుకూలంగా ఉండదు.

–నవీన్‌రెడ్డి, పెనుమాక రైతు

బంగారం లాంటి భూమిని బీడు అంటున్నారు



మా పూర్వీకుల కాలం నాటి నుంచి ఏడాదికి రెండు రకాల పంటలు పండిస్తున్న భూములను నేడు దుక్కులుగా మార్చేశారు కారణం నేను పూలింగ్‌లో భూములు ఇవ్వలేదు. తొలుత జరీబు భూమిని మెట్టగా చూపించారు, ఇప్పుడు అసలు పదేళ్లుగా పంటలే పండించకుండా వదిలేసిన బీడు భూములు అని రికార్డులలో నమోదు చేస్తున్నారు.

–గద్దె చంద్రశేఖర్, వెలగపూడి రైతు

మలేషియా వెళుతున్న విజయవాడ కళాకారులు

పిరమిడ్ యోగా కేంద్రం ఆహ్వానం



విజయవాడ కల్చరల్: నగరానికి చెందిన నాట్యాచార్యుడు సప్తా శివకుమార్ బృందం మలేషియాకు చెందిన పైడా(పిరమిడ్ యోగా కేంద్రం) ఆహ్వానం మేరకు సెప్టెంబరు రెండవ తేదీ నుంచి నాలుగు రోజులపాటు భారతీయ నృత్యరీతులు అంశాలుగా నాట్య ప్రదర్శనలు ఇవ్వనున్నట్టు పైడా ప్రతినిధులు, రమణ, పద్మ బుధవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. పైడా వార్షికోత్సవాలు కౌలాలంపూర్‌లో వచ్చేనెల రెండవ తేదీ నుంచి 10 వ తేదీ వరకు జరుగుతాయని, ఈ సందర్భంగా ఆ దేశంలోని వివిధ ప్రాంతాల్లో శివకుమార్ బృందం భరతనాట్యం కూచిపూడి, కథక్‌ల తోపాటు, జానపద నృత్యాలను ప్రదర్శిస్తారని తెలిపారు. కార్యక్రమంలో నాట్యాచార్యులు సప్తా శివకుమార్, బుద్ధ లక్ష్మీవాత్సల్య. ప్రదీప్,(దివ్యాంగుడు) బిందుశ్రీ, యార్లగడ్డ శరద్యుతి నృత్యాలు ప్రదర్శిస్తారని వివరించారు. దూరదర్శన్ విశ్రాంత సంచాలకురాలు యార్లగడ్డ శైలజ ముఖ్య అతిథిగా పాల్గొంటారన్నారు.

బస్సు ప్రమాద కారణాలు వారంలో నిర్ధారిస్తాం

అశోక్ లైలాండ్ బృందం

బస్‌స్టేషన్(విజయవాడ తూర్పు) : ఆర్టీసీ బస్సు దగ్ధంపై కారణాలను పూర్తి స్థాయిలో పరిశీలించి వారంరోజుల్లో నిర్ధారిస్తామని ఆ బస్సు నిర్మాణ సంస్థ (అశోక్ లైలాండ్) బృందం తెలిపింది. గవర్నర్‌పేట డిపోకు చెందిన ఆర్టీసీ సీఎన్‌జీ బస్సు ప్రభుత్వ ఆస్పత్రి సమీపంలో మంగళవారం ప్రయాణికుల్ని ఎక్కించుకుని రోడ్డుపై వెళుతుండగా బస్సు నుంచి పొగలు వచ్చి మంటలు చెలరేగి బస్సు పూర్తిగా దగ్ధమైంది. ఈ సంఘటనపై ఆర్టీసీ అధికారులు బస్సు నిర్మాణ సంస్థకు సమాచారం అందించగా బుధవారం చెన్నై నుంచి అశోక్ లైలాండ్ బృందం వచ్చింది. బృంద సభ్యులు బస్సును పరిశీలించి ఆర్టీసీ హౌస్‌లో ఆర్టీసీ అధికారులతో సమావేశమయ్యారు. సంస్థ అడిషనల్ జనరల్ మేనేజర్ అల్తాఫ్ షరీఫ్ మాట్లాడుతూ ప్రమాదానికి కారణం తెలియాలంటే ఇంకొన్ని రోజుల వ్యవధి అవసరమన్నారు. సమావేశంలో ఆర్టీసీ ఈడీ (ఆపరేషన్) కోటేశ్వరరావు, ఈడీ విజయవాడ ఎన్.వెంకటేశ్వరరావు, సీఎంఈఓ కేఎస్ ఆర్‌కే ప్రసాద్, డెప్యూటీ సీఎంఈఓ నాగేశ్వరరావు, రీజనల్ మేనేజర్ పీవీ రామారావు, సీఎంఈ జీవన్, సీటీఎం శ్రీరాములు పాల్గొన్నారు.

నేడు కల్చరల్ సెంటర్‌లో చిత్ర ప్రదర్శన ప్రారంభం

మొగల్రాజపురం(విజయవాడ తూర్పు): స్థానిక జమ్మిచెట్టు సెంటర్ సమీపంలో ఉన్న ది కల్చరల్ సెంటర్ ఆఫ్ విజయవాడ అండ్ అమరావతిలో దక్షిణ కొరియా చిత్రకారిణి జాంగ్జాసియో గీసిన చిత్రాల ప్రదర్శనను గురువారం సాయంత్రం 4 గంటలకు నగర పోలీస్ కమిషనర్ గౌతమ్ సవాంగ్ ప్రారంభిస్తారని కల్చరల్ సెంటర్ సీఈవో డాక్టర్ ఈమని శివనాగిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. నగరంలోని చిత్రకారులు ఈ కార్యక్రమంలో పాల్గొనాల్సిందిగా ఆయన కోరారు. ఈ ప్రదర్శన సెప్టెంబర్ 6 వతేదీ వరకు ఉదయం 10 నుంచి సాయంత్రం 7 గంటల వరకు ఉంటుందని తెలియజేశారు.

సెప్టెంబర్ 27న భవన నిర్మాణ కార్మికుల డిమాండ్ డే

- సెస్ నిధులను కార్మికుల సంక్షేమానికి వెచ్చించాలి
- నిర్మాణరంగ మెటీరియల్‌పై జీఎస్టీ భారం తగ్గించాలి
- మైనింగ్‌కు అనుమతి ఇవ్వాలి

సూర్యారావుపేట(విజయవాడ సెంట్రల్): దేశవ్యాప్తంగా నిర్మాణరంగ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం సెప్టెంబర్ 27న డిమాండ్ డే పేరుతో దేశవ్యాప్త ఆందోళనలు చేపడతామని కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా(సీడబ్ల్యూఎఫ్‌ఐ) అధ్యక్షుడు దేవంజ్ చక్రవర్తి తెలిపారు.విజయవాడలోని మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రంలో జరుగుతున్న సీడబ్ల్యూఎఫ్‌ఐ అఖిల భారత కౌన్సిల్ సమావేశంలో బుధవారం ఆయన మాట్లాడారు. గ్రీన్‌బెల్ట్ పేరుతో ప్రభుత్వం మైనింగ్‌ను పూర్తిగా నిలిపివేసిందని, ప్రభుత్వ నిబంధనల ప్రకారం మైనింగ్‌కు అనుమతులు ఇవ్వాలని కోరారు. నిర్మాణ రంగ మెటీరియల్‌పై జీఎస్టీ భారాన్ని తగ్గించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రప్రభుత్వాలు సంక్షేమ బోర్డు నిధులను దారి మళ్లిస్తున్నాయని ఆరోపించారు. నవంబర్ 9 నుంచి 11 వరకు ఢిల్లీలో జరిగే మహా పడావో కార్యక్రమంలో అన్ని రాష్ట్రాల నుంచి వేల సంఖ్యలో నిర్మాణ రంగ కార్మికులు పాల్గొనాలని కోరారు.ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి ఆర్.సింగారవేలు మాట్లాడుతూ కార్మికులు తమ హక్కులను కోల్పోయేలా చట్టాల్లో మార్పులు తీసుకొస్తున్నారని, దీన్ని తీవ్రంగా వ్యతిరేకించాలన్నారు. బిల్డింగ్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు వి.ఉమామహేశ్వరరావు, పి.నర్సింహారావు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సీడబ్ల్యూఎఫ్ఐ అధ్యక్షుడు దేవంజ్ చక్రవర్తి, పక్కన సింగారవేలు

నవరత్నాలే గెలుపునకు నాంది

- వాటిని ప్రజల చెంతకు తీసుకెళ్లాలి
- రూ.200 కోట్ల ఖర్చుతో నంద్యాల ఉప ఎన్నికల గెలుపు
- డబ్బు సంపాదనే లక్ష్యంగా పెట్టుకున్న టీడీపీ
- కోడెల దుర్మార్గాలను ఇంటింటికి చాటాలి
- వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి అంబటి రాంబాబు


వైఎస్‌ఆర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న అంబటి, బొల్లా, డైమండ్‌బాబు

కట్టమూరు (సత్తెనపల్లి): వైఎస్సార్ సీపీ అధినేత జగన్‌మోహన్‌రెడ్డి ప్రకటించిన నవరత్నాలే వైఎస్సార్ సీపీ గెలుపునకు నాంది అని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి అంబటి రాంబాబు తెలిపారు. సత్తెనపల్లి మండలం కట్టమూరు గ్రామంలో మండల పార్టీ అధ్యక్షుడు రాయపాటి పురుషోత్తమరావు అధ్యక్షతన బుధవారం జరిగిన మండల వైఎస్సార్ సీపీ విస్తృత స్థాయి సమావేశం (నవరత్నాల సభ)లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. సత్తెనపల్లి మండలం కట్టమూరు గ్రామంలో మండల పార్టీ అధ్యక్షుడు రాయపాటి పురుషోత్తమరావు అధ్యక్షతన బుధవారం జరిగిన మండల వైఎస్సార్ సీపీ విస్తృత స్థాయి సమావేశం (నవరత్నాల సభ)లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. అంబటి మాట్లాడుతూ నవరత్నాలను ప్రజల చెంతకు చేర్చాల్సిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు. నంద్యాల ఉప ఎన్నికల్లో రూ. 200 కోట్లు ప్రభుత్వం ఖర్చు చేసి ప్రజలను భయ భ్రాంతులు, ప్రలోభాలకు గురిచేసి గెలిచిందన్నారు. గత ఎన్నికల్లో 31 ఏళ్ల సుదీర్ఘ రాజకీయ చరిత్ర కలిగిన తెలుగుదేశం పార్టీని ఎదుర్కొని ఏడేళ్ల వైఎస్సార్ సీపీ 65 స్థానాల్లో విజయం సాధించిందన్నారు. 2009 నుంచి 2014 వరకు రాష్ట్రంలో అనేక ఉప ఎన్నికలు జరిగాయని, ఆ ఎన్నికల్లో టీడీపీకి డిపాజిట్లు కూడా రాలేదన్నారు. ఆ సమయంలో వైఎస్సార్ సీపీ అధికారంలో లేకుండా అత్యధిక మెజార్టీలతో విజయం సాధించిందన్నారు. చంద్రబాబు అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని కోట్లు గుమ్మరించారని, ఒక సర్పంచిని రూ. 1.20 కోట్లతో కొనుగోలు చేశారన్నారు. ప్రభుత్వం డబ్బు సంపాదనే లక్ష్యంగా పెట్టుకుని పనిచేస్తుందన్నారు.

అన్ని నియోజకవర్గాల్లో దోపిడీ..

సత్తెనపల్లి నియోజకవర్గంలో కోడెల, ఆయన తనయుడి దోపిడీ జిల్లాలో ఎక్కడా లేదని తాను చెప్పగా, మిగిలిన నియోజకవర్గాల్లో కూడా ఇదే దోపిడీ ఉందని ఆయా నియోజకవర్గాల నేతలు చెప్పినట్లు అంబటి వివరించారు. గురజాలలో యరపతినేని, వినుకొండలో జీవీ ఆంజనేయులు, పెదకూరపాడులో కొమ్మాలపాటి శ్రీధర్ ఇలా ఎవరికి వారు ఇసుక, తదితర దోపడీలకు పాల్పడుతున్నారన్నారు. కోడెల దుర్మార్గాలను ఇంటింటికీ చాటాలన్నారు. పోలీసులు తెలుగుదేశం పార్టీ జేబుల్లో బొమ్మల్లా పనిచేస్తున్నారని విమర్శించారు. బూత్ కమిటీ సభ్యులు నవరత్నాలను ప్రజల చెంతకు తీసుకెళ్లాలన్నారు.

అవినీతి పెరిగిపోతోంది..

వైఎస్సార్ సీపీ వినుకొండ నియోజకవర్గ సమన్వయకర్త బొల్లా బ్రహ్మనాయుడు మాట్లాడుతూ నవరత్నాల గురించి పూర్తి స్థాయిలో తెలుసుకుని వాటిని ప్రజలకు అర్థమయ్యే రీతిలో వివరించాలన్నారు. అధికార పార్టీ చేస్తున్న అవినీతి పెరిగిపోతుందని, డబ్బు కోసం ఏదైనా చేసేందుకు దిగజారి పోయారన్నారు. వైఎస్సార్‌సీపీ యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు బాలవజ్రబాబు (డైమండ్‌బాబు) మాట్లాడుతూ సత్తెనపల్లి నియోజకవర్గంలో కోడెల టీమ్ దోపిడీ రాష్ట్రం మొత్తం తెలిసిందేనన్నారు. సభలో నరసరావుపేట నియోజకవర్గ గడప గడపకూ ఇన్‌చార్జి బాసు లింగారెడ్డి, పార్టీ రాష్ట్ర కార్యదర్శి కళ్ళం వీరభాస్కర్‌రెడ్డి, ఎస్సీసెల్ రాష్ట్ర కార్యదర్శి కోడిరెక్క దేవదాస్, సత్తెనపల్లి పట్టణ పార్టీ అధ్యక్షుడు షేక్ నాగూర్‌మీరాన్, మండల పార్టీ అధ్యక్షులు భవనం రాఘవరెడ్డి(నకరికల్లు), వేపూరి శ్రీనివాసరావు(రాజుపాలెం), కట్టా సాంబయ్య, తిరుపతిరెడ్డి, కాశిమాల ఓబయ్య, అచ్యుత శివప్రసాద్, జయపాల్, కొర్లకుంట వెంకటేశ్వర్లు మాట్లాడారు. తొలుత దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్. రాజశేఖరరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.

నవరత్నాలతో నయవంచక పాలనకు చరమగీతం

వైఎస్సార్ సీపీ తాడికొండ నియోజకవర్గ కన్వీనర్ కత్తెర సురేష్ కుమార్


మాట్లాడుతున్న కత్తెర సురేష్‌కుమార్

తాడికొండ రూరల్: అన్ని వర్గాలకు న్యాయం చేసేలా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్లీనరీ సాక్షిగా ప్రవేశ పెట్టిన నవరత్నాల హామీని గట్టిగా ప్రజల్లోకి తీసుకెళ్లడం ద్వారా చంద్రబాబు నయవంచక పాలనకు చరమగీతం పాడవచ్చని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తాడికొండ నియోజకవర్గ కన్వీనర్ కత్తెర సురేష్ కుమార్ అన్నారు. బుధవారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అధికారం కోసం చంద్రబాబు 2014 ఎన్నికల్లో అనేక హామీలు ఇచ్చి మోసగించాడన్నారు. కులాలను సైతం రిజర్వేషన్ కేటగిరీల్లో చేరుస్తామని మోసం చేసిన ఘనత దేశంలో ఒక్క చంద్రబాబుకే దక్కుతుందన్నారు. నవరత్నాలలో పొందుపరచిన 9 హామీలు రాష్ట్రంలోని అన్ని వర్గాల దశ, దిశ మార్చుతాయనడంలో ఏ మాత్రం సందేహం లేదన్నారు. చంద్రబాబులా తప్పుడు హామీలు ఇచ్చి ఉంటే 2014 ఎన్నికల్లోనే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఉండేదని, తమ నాయకుడు జగన్‌మోహన్‌రెడ్డి విలువలు, విశ్వసనీయతతో పార్టీని ముందుకు నడిపిస్తున్నారని అన్నారు.

ఖాకీలతో గొంతు నొక్కిన ఘనత చంద్రబాబుదే..


రిజర్వేషన్లు ఇస్తామని మాట తప్పిన ప్రభుత్వాన్ని నిరసనల ద్వారా అయినా కాపులు, మాదిగలు తమ గళాన్ని వినిపించాలనుకుంటే ఆ అవకాశం కూడా ఇవ్వకుండా అధికారాన్ని అడ్డుగా పెట్టి ఖాకీలతో గొంతు నొక్కిన ఘనత చంద్రబాబుదేనని సురేష్ కుమార్ అన్నారు. నంద్యాల ఉప ఎన్నికల్లో ధన ప్రవాహాన్ని పారించి, మంత్రులను సైతం మోహరింపజేసి అడ్డదారుల్లో చంద్రబాబు గెలవడం అనైతికమన్నారు. గ్రామాల్లో టీడీపీ నాయకులు జన్మభూమి కమిటీల పేరిట మట్టి, ఇసుక దోపిడీలకు పాల్పడుతూ కోట్ల రూపాయలు వెనకేసుకుంటూ సామాన్యుడిని ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. సమావేశంలో నాలుగు మండలాల అధ్యక్షులు తియ్యగూర బ్రహ్మారెడ్డి, బత్తుల కిషోర్, కందుల సిద్దయ్య, సయ్యద్ హబీబుల్లా, మాజీ ఎంపీపీ సుధాకర్‌రెడ్డి, నియోజకవర్గ కన్వీనర్ అవుతు శ్రీనివాసరెడ్డి, బొర్రా వెంకటేశ్వరరెడ్డి, జిల్లా ప్రచార కమిటీ కొప్పుల శేషగిరిరావు, పేరేచర్ల ఎంపీటీసీ సభ్యుడు షేక్ రసూల్, ఫిరంగిపురం మండల యువజన విభాగం అధ్యక్షుడు తియ్యగూర అంజిరెడ్డి, తాళ్ళూరు వంశీ పాల్గొన్నారు.

9న జీవన నైపుణ్యాలపై శిక్షణ

తెనాలి: ఆంధ్రప్రదేశ్ సైకాలజిస్టుల ఫెడరేషన్ ఆధ్వర్యంలో వచ్చే నెల 9వ తేదీన ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం డైక్‌మెన్ ఆడిటోరియంలో సైకాలజిస్టులు, ఉపాధ్యాయులకు జీవన నైపుణ్యాలపై శిక్షణ ఇవ్వనున్నారు. ఫెడరేషన్ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు ప్రత్యూష సుబ్బారావు, జిల్లా కన్వీనర్ ఆర్.మధుబాబు, జిల్లా కో–కన్వీనర్ దాసరి శ్రీనివాసరావు బుధవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. 'ట్రైన్ ది ట్రైనర్స్' పేరుతో విశ్వవిద్యాలయం దూరవిద్యా కేంద్రం సహకారంతో ఇచ్చే ఈ శిక్షణలో పాల్గొనేందుకు ఆసక్తి కలిగిన ఉపాధ్యాయులు, సైకాలజిస్టులు సెప్టెంబరు 6వ తేదీలోగా పేర్లు నమోదు చేసుకోవాలని తెలిపారు. శిక్షణ అనంతరం విశ్వవిద్యాలయం నుంచి సర్టిఫికెట్ ఇస్తామని తెలిపారు. పేర్ల నమోదుకు 90306 44440, 8885116701 సంప్రదించాలని వివరించారు.

అదిరిపోయే భంగిమలు.. కిరాక్ పుట్టించే స్టెప్పలతో యువతులు హుషారెత్తించారు. శారదా విద్యాసంస్థల ఫ్రెషర్స్ డే వేడుకలు మేరీస్టెల్లా ఇండోర్ ఆడిటోరియంలో బుధవారం ఉత్సాహంగా సాగాయి. దేశభక్తిని పెంచేలా 'నా దేశం..' అంటూ ఆలపించిన గీతం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అనంతరం పలు సంప్రదాయ, వెస్ట్రన్స్ సినీగీతాలకు విద్యార్థులు చేసిన డ్యాన్సులు అదరహో అనిపించాయి. అమ్మడు లెట్స్‌డు కుమ్ముడు, సిటీమారో, సూపర్ మచ్చి, కేవ్వుకేక, జంపింగ్ జపాంగ్ పాటలకు చేసిన నృత్యాలు సందడిగా సాగాయి.


అమ్మడు.. లెట్స్ డు కుమ్ముడు



ఉత్సాహంగా సాగిన శారదా విద్యాసంస్థల ఫ్రెషర్స్ డే



సహ విద్యార్థినుల కేరింతలు



ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన విద్యార్థినుల నృత్య ప్రదర్శన



ఆత్మవిశ్వాసాన్ని పెంచుకోవాలి : సీపీ

విద్యార్థులు తాము నిర్దేశించుకున్న లక్ష్యాలను సాధించాలంటే ఆత్మవిశ్వాసాన్ని పెంచుకోవాలని సీపీ గౌతమ్ సవాంగ్ అన్నారు. ఫ్రెషర్స్‌డేకు ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశ చాలా కీలకమని, అలాంటి దశలో చెడు వ్యసనాల జోలికిపోకుండా ఉజ్వల భవిష్యత్తుపై దృష్టి పెట్టాలన్నారు. నూతనంగా వచ్చిన విద్యార్థులను సీనియర్ విద్యార్థులు గైడ్ చేయాలని సూచించారు. డాక్టర్ కార్తీక్ మాట్లాడుతూ నిజాయితీ, పట్టుదల, క్రమశిక్షణ ఉంటే జీవితంలో అనుకున్న లక్ష్యాలను సులభంగా చేరుకోవచ్చన్నారు. కళాశాల చైర్మన్ వై.రమేష్, విద్యాసంస్థ మేనేజింగ్ డైరెక్టర్ వై.శారదాదేవి జనరల్ మేనేజర్ జీవీ రావుతో పాటు కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు. గత విద్యా సంవత్సరంలో ఇంటర్, నీట్ పరీక్షల్లో ప్రతిభచూపిన విద్యార్థులకు గౌతమ్ సవాంగ్ బహుమతులు అందజేశారు.

– మొగల్రాజపురం (విజయవాడ తూర్పు)

● సేవా సైనికులు..



సేవా మా

ప్రశ్నిం
వారు ప్రతి ఇంటి
నిలదీసేవారు అక్కడ
సమాధానం చెప్పేవారు
డతారు. అంతులేని ఎ
ధానం చెప్పి.. సమాజం
బూజును దులిపే ప్రయత్నం
స్వచ్ఛంద సంస్థ సభ్యులు.
ట్రాఫిక్‌పై అవగాహన,
సుందరీకరణకు మే
బెజవాడను బ్యూటిఫ
స్తున్నా

మొగల్రాజపురం (విజయవాడ తూర్పు) : వాహనదారులకు ట్రాఫిక్ రూల్స్‌పై అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో ఏర్పాటైన 'మార్గం' (వే ఆఫ్ లైవ్, జీవనవిధానం) అనే సంస్థ ఇప్పుడు నగరాన్ని అందంగా ముస్తాబు చేస్తోంది. ఈ సంస్థ సభ్యులు నగరంలోని ఏలూరురోడ్డు, బందరు రోడ్డు, ఐదో నంబరు రూట్‌లో రోడ్లపై ఉన్న సినీ వాల్ పోస్టర్లను తొలగించి అందంగా బొమ్మలు వేసి సుందరంగా తీర్చిదిద్దుతోంది. 2013, సెప్టెంబర్‌లో మొదలైన మార్గం సంస్థ ఇప్పుడు 69 మంది సభ్యులతో నగరంలోనే కాకుండా పలు ప్రాంతాల్లో సేవా కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహిస్తోంది. ఇంకా ఈ సంస్థలో చేరడానికి వందల మంది సభ్యులు సిద్ధంగానే ఉన్నా, వారి విధులకు, విద్యాభ్యాసానికి, ఇబ్బంది కలగకూడదనే ఉద్దేశంతో అవసరమైనప్పుడు మాత్రమే వారి సేవలను సంస్థ వినియోగించుకుంటోంది.

సేవ
మార్గం

- విద్యార్థులకు ట్రాఫిక్‌పై అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో పాఠశాలలకు వెళ్లి ట్రాఫిక్‌పై అవగాహన కార్యాక్రమాలు నిర్వహిస్తున్నారు.
- ట్రాఫిక్ సిగ్నల్స్ దగ్గర సంస్థ సభ్యులు నిలబడి.. నిబంధనలు పాటించాలంటూ వాహనచోదకులకు మార్గదర్శం చేస్తున్నారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, కారు నడిపేటప్పుడు సీటుబెల్ట్ ఉపయోగించాలని ప్రచారం నిర్వహిస్తున్నారు.
- రోడ్లపై చెత్త ఉండటం వల్ల రోడ్లు ఇరుకుగా మారి ప్రమాదాలు జరుగుతున్నాయని గమనించి 'మై స్ట్రీట్' పేరుతో రోడ్లను శుభ్రంచేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. చెత్త వల్ల వాహనాదారుల కళ్లకు ఇన్‌ఫెక్షన్ సోకడమే కాకుండా పర్యావరణం దెబ్బతింటుందని సందేశం ఇచ్చారు.
- నగరంలోని రోడ్లపై ఉన్న వాల్‌పోస్టర్లు రోడ్డు ప్రమాదాలకు కారణం అవుతున్నాయని గమనించి పోస్టర్లను తొలగించి

అక్కడ అందంగా రంగులు వే
కార్పొరేషన్ వారు కూడా స్వ
స్టర్లు లేని నగరం)గా చేయాల
- గన్నవరంలోని కొండపావులు
శుభ్రపరిచారు. అక్కడి ఆవుల
- వైజాగ్‌ను అతలాకుతలం చేసి
దల వల్ల నష్టపోయిన గ్రామా
సర వస్తువులను పంపిణీ చేశ
- ఈ సంస్థలోని సభ్యులు, వారి
బంధువుల పిల్లలను తీసుకుని

మట్టి వినాయకుడి విగ్రహాల పంపిణీ



హిజ్రాలతో కలిసి స్నేహితుల దినోత్సవం



మార్గం సభ్యులు





...చే
...ల్లో ఉంటారు.
...క్కడ కనిపిస్తారు.
...ం అరుదుగా తారసప
...న్నో ప్రశ్నలకు సమా
...లో పేరుకుపోయిన
...ం చేస్తున్నారు 'మార్గం'
... పర్యావరణ పరిరక్షణ,
...ప్రధాన రహదారుల
...ముసైతం అంటూ
...ల్ సిటీగా మారు
...రు.

పర్యావరణ పరిరక్షణకు ప్రత్యేక కార్యక్రమాలు

ట్రాఫిక్‌పై విద్యార్థులకు అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో స్థాపించిన మా సంస్థ ద్వారా ఇన్ని సేవా కార్యక్రమాలు చేస్తానని అనుకోలేదు. చిన్నప్పటి నుంచి సామాజిక సేవ చేయాలనే స్పృహ ఉన్నా ఎలా చేయాలనే విషయంపై స్పష్టత లేదు. పర్యావరణ పరిరక్షణపై త్వరలో పెద్ద ఎత్తున కార్యక్రమాలు నిర్వహించనున్నాం. సంస్థలో సభ్యులుగా చేరడానికి చాలామంది ముందుకు వస్తున్నారు. కానీ వారి విద్యాభ్యాసం దెబ్బతినకూడదనే ఉద్దేశంతో పూర్తిస్థాయి సభ్యులుగా తీసుకోవడం లేదు. అవకాశం ఉన్నప్పుడు వచ్చి వారి సేవలను అందిస్తున్నారు. సభ్యులకు సమాచారం అంతా సోషల్ మీడియా ద్వారానే చేరవేస్తాం.

– ఎ.లక్ష్మి అన్నపూర్ణ, మార్గం సంస్థ వ్యవస్థాపకురాలు

పర్యావరణ పరిరక్షణకు మట్టి గణపతి

పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలని సందేశమిస్తూ షాపింగ్ మాల్స్‌లో డబ్‌స్మాష్, హ్యాపిసండేల్లో పాల్గొని ప్రచారం చేస్తున్నారు. మట్టి వినాయకుడి ప్రతిమలనే పూజించాలని మూడేళ్లుగా ప్రచారం చేస్తూ, ఉచితంగా మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేస్తున్నారు.

...కు
...ం ఇదీ..

...చేసి సుందరంగా తీర్చిదిద్దారు.
...ందించి నగరాన్ని పోస్టర్ ఫ్రీ (పో
...ని నిర్ణయించారు.
...రు గోశాలకు వెళ్లి ఆ ప్రాంతాన్ని
...కు 40 కేజీల దాణా అందజేశారు.
...న హుదూద్ తుపాను, చెన్నై వర
...ల్లోకి సంస్థ సభ్యులు వెళ్లి నిత్యావ
...రు.
...ం కుటుంబసభ్యులు, స్నేహితులు,
...ి నగరంలోని ఇందిరాగాంధీ

మున్సిపల్ స్టేడియంలో అప్పుడప్పుడు 'ఫన్ క్లబ్' నిర్వహిస్తారు. మొబైల్ గేమ్స్‌కు దూరంగా, శారీరక శ్రమ కలిగించే ఆటలను పిల్లలతో ఆడిస్తారు.

- 'అక్షర సంస్కార్' పేరుతో ప్రభుత్వ, కార్పొరేషన్, జిల్లా పరిషత్ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు స్కూల్‌బ్యాగ్స్, పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లు అందజేస్తున్నారు.
- 'ఆకలి–ఆసరా' కార్యక్రమంలో భాగంగా రోడ్లపై రాత్రివేళ నిద్రించే వారికి దుప్పట్లు పంపిణీ చేస్తున్నారు. అనాథ ఆశ్రమాలకు వెళ్లి పుట్టినరోజు వేడుకలు నిర్వహిస్తున్నారు.
- కృష్ణలంకలోని కార్పొరేషన్ పాఠశాలలో ఇటీవల స్నేహితుల దినోత్సవాన్ని హిజ్రాలతో నిర్వహించారు. తమ దగ్గరకు ఎవరూ రావడానికే ఇష్టపడరని, అలాంటిది మీరు వచ్చి కేక్ కటింగ్ చేయించి దుస్తులు ఇవ్వడం చాలా ఆనందంగా ఉందని హిజ్రాలు ఆనందం వ్యక్తం చేశారు.

గోశాలను శుభ్రం చేస్తూ..




విజయవాడ నగరంలో గోడలకు రంగులు వేస్తూ..



లింబో స్కేటింగ్‌కు అంతా రెడీ

నేడు నాగార్జున యూనివర్సిటీలో దేవిశ్రీప్రసాద్ గిన్నిస్ రికార్డు ప్రదర్శన



లింబో స్కేటింగ్‌లో గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డును నెలకొల్పేందుకు జి.దేవీశ్రీప్రసాద్ అనే బాలుడి స్కేటింగ్ ప్రదర్శన గురువారం జరుగుతుందని శాప్ వీసీ అండ్ ఎండీ డాక్టర్ ఎన్.బంగార్రాజు, ఏఎన్‌యూ ఫిజికల్ ఎడ్యుకేషన్ డీన్ ఆచార్య వై.కిషోర్ తెలిపారు. ఆచార్య నాగార్జున యూనివర్సిటీ వెనుక రామకృష్ణ హౌసింగ్ ప్రైవేట్ లిమిటెడ్‌లో ఉదయం 7 గంటలకు ఈ ప్రదర్శన జరుగుతుందని ఆయన ఒక ప్రకటనలో వివరించారు. దేవిశ్రీప్రసాద్ నాలుగు రికార్డులను ఆయన నెలకొల్పనున్నాడని, 60 కార్ల కింద నుంచి ముందుకు, వెనుకకు స్కేటింగ్ చేయడం, అండర్ బార్స్ కింద నుంచి 145 మీటర్లకు పైగా ఫార్వార్డ్ స్కేటింగ్ చేయడం, అండర్ బార్స్ కింద నుంచి 60 మీటర్లకు పైగా బ్యాక్‌వార్డ్ స్కేటింగ్ చేసే అంశాల్లో ఈ రికార్డులు నెలకొల్పనున్నాడని తెలిపారు. ప్రదర్శన కోసం విజయవాడకు చెందిన అరుణ మోటార్స్ సంస్థ 60 రేనాల్డ్ డస్టర్ కార్లను సమకూర్చనుందని, వర్సిటీ ఫిజికల్ ఎడ్యుకేషన్ కళాశాల, ఎన్‌డీఆర్ఎఫ్ 10వ బెటాలియన్ ఈ ఏర్పాట్లు చేస్తున్నాయని పేర్కొన్నారు. లండన్ నుంచి గిన్నిస్ బుక్ బృందం ఈ ప్రదర్శనను పరిశీలించి రికార్డు వివరాలను నమోదు చేస్తుందని తెలిపారు.

– ఏఎన్‌యూ

Interview

నవరసాల వినూత్న కళ మిమిక్రీ. గాయకుడు స్వరాన్ని అనుకరిస్తాడు. నటుడు పాత్రను అనుకరిస్తాడు. మిమిక్రీ కళాకారుడు ధ్వనులను అనుసరిస్తాడు. ప్రేక్షకులను కడుపుబ్బా నవ్విస్తాడు. సమాజంలోని ప్రతి పాత్రను గమనిస్తాడు. ఆకళింపు చేసుకుంటాడు. మిమిక్రీని హాబీగా కాకుండా వృత్తిగా ఎంచుకుని, నాలుగు దశాబ్దాలకు పైగా తన ధ్వన్యనుకరణ విద్యతో కళాభిమానులను ఆనందపరుస్తున్నారు విజయవాడకు చెందిన కళారత్న తోట సిల్వెస్టర్. దేశవిదేశాల్లో అనేక అవార్డులు, సత్కారాలు, సన్మానాలు అందుకున్నారు. వినాయకచవితి సందర్భంగా ఊరూరా ప్రదర్శనలిస్తున్నారు. ఈ సందర్భంగా 'సాక్షి' ఆయనతో మాట్లాడింది.

– ఫీచర్స్ ప్రతినిధి, సాక్షి, విజయవాడ



సిల్వెస్టార్

ప్రముఖ మిమిక్రీ కళాకారుడితో 'సాక్షి' ప్రత్యేక ఇంటర్వ్యూ

ఉన్నతంగా ఉండాలి

స్వరపేటిక మిమిక్రీకి అనుకూలంగా ఉండాలి. అలాగని అందరికీ మిమిక్రీ వస్తుందని చెప్పలేం. జన్మతః వచ్చిన విద్యకు, సాధన తోడవ్వాలి. అలాగే, అనుకరించబడే వ్యక్తి ఉన్నతమైనవాడై ఉండాలి. రామాయణంలో మారీచుడు రాముని గొంతును అనుకరించాడు. ఇది మోసపూరితం. ఇంద్రుడు కోడిపెట్టలా కూసి అహల్యను వంచించడం మోసపూరిత అనుకరణ. ద్రౌపది గొంతును అనుకరించి భీముడు కీచకుడిని సంహరించాడు. ఇది లోకకల్యాణం కోసం. అందుకే, మేం సామాజిక స్పృహకు సంబంధించిన అంశాలను మా మిమిక్రీలో ప్రదర్శిస్తాం. సభలోని వారికి ఆనందం కలిగించేందుకు ప్రయత్నిస్తాం.



అలా మొదలైంది

స్కూల్‌లో చదువుకునే రోజుల్లో మా వార్డెన్‌ను అనుకరించాను. అందరూ అభినందించారు. మొదట్లో నాటకాలు, రికార్డింగు డ్యాన్సులు, ఫ్యాన్సీ డ్రెస్ వేసేవాడిని. లయోలా కళాశాలలో బీకాం చదువుతూనే మిమిక్రీ ప్రదర్శనలు ప్రారంభించాను. అందరూ చప్పట్లు కొట్టడం, నాలుగు డబ్బులు రావడంతో ఇంకా నాటకాలు విడిచిపెట్టి ఇందులోకి ప్రవేశించాను. 'చింతామణి' సుబ్బిశెట్టి, 'రక్తకన్నీరు' నాగభూషణం, 1974లో ఆకాశవాణిలో ప్రతి ఆదివారం ధర్మసందేహాలు, రామాయణం చెప్పే ఉషశ్రీని అనుకరించడం మొదలుపెట్టాను.

రంజింపజేయడమే కళ

మిమిక్రీ వన్‌మ్యాన్ షో. ఒక్కడే మైక్ పట్టుకుని కొన్ని వేల మందిని రంజింపజేయాలి. రకరకాల వ్యక్తులను జాగ్రత్తగా పరిశీలించాలి. ఎంత ఎక్కువమందిని పరిశీలిస్తే అంత బాగా చేయగలుగుతాం. వేదిక మీదకు వచ్చాక మొదటి పావుగంట ప్రేక్షకుడి మనసులోకి ప్రవేశించి, తరువాత మాలోకి తెచ్చుకుంటాం. ఇందుకోసం బాగా సాధన చేస్తాం. మిమిక్రీలో కొంత డ్రామా ఉండాలి. ఒక జోక్‌ని సృష్టించడానికి చాలా టైమ్ పడుతుంది. హాస్యం కోసం భమిడిపాటి, యర్రంశెట్టి సాయి వంటి వారి పుస్తకాలు బాగా చదివాను. మాకు అవార్డులు ఇవ్వడమంటే భుజాల మీద మరింత భారం మోపినట్టే.

అదే ధ్వన్యనుకరణ

సృష్టికి మూలం ఓంకారనాదం. ఓంకార ధ్వని నుంచే ఉద్భవించింది గాలి. గాలి ద్వారా పలికేదే స్వరం.ప్రకృతి జీవుల్లో మాట నేర్చిన తన మనుగడ కోసం స్వరాన్ని ఆలంబన చేసుకుని, అవసరానికి అనుకూలంగా స్వరమార్పిడి చేసుకుంటూ వచ్చాడు. ప్రకృతి నుంచి పుట్టి, ప్రకృతిలో బతికి, ప్రకృతిలోనే విలీనమయ్యే కళాప్రక్రియనే ధ్వన్యనుకరణ అంటారు. ఈ ప్రక్రియనే స్వరవంచన, గొంతు మార్పిడి, గళ సాధన పేర్లతో పిలుస్తారు. మిమిక్రీ కళ ద్వారా సామాజిక స్పృహతో తన గళాన్ని ఉపయోగించినవాడే నిజమైన ధ్వన్యనుకరణ కళాకారుడని నా అభిప్రాయం. కళ పట్ల నిబద్ధత ఉండాలి.

EDUCATION

■పారామెడికల్ కోర్సులకు అడ్మిషన్స్ జరుగుచున్నవి. last date: 15-09-2017. కోర్సులు: Health Assistant, DMLT, DRGA, DANS Genious కాలేజీ, గుంటూరు✆9110352405 [G-617280]

■గీతం, శ్రీకృష్ణదేవరాయ, రాయలసీమ యూనివర్శిటీల ద్వారా ఎటువంటి విద్యార్హత లేని వారు డైరెక్టుగా BA,B.Com,B.Sc,MA,M.Sc(All Branches), MBA, M.Comకు సంప్రదించండి.ప్రతి ఆదివారం క్లాసులు జరుగును, ఆథరైజ్డ్ స్టడీ, ఎగ్జామ్‌సెంటర్,కెరీర్‌డిగ్రీకాలేజి,2/9, బ్రాడీపేట, గుంటూరు. 9989990661,0863-2326032 [G-408]

■ఎటువంటివిద్యార్హతలేనివారుడైరెక్ట్‌గా10th,ఇంటర్, BA,B.Com,B.Sc,M.A,M.Com,M.Sc(AllGroups) ITI, TTC. పాస్ గ్యారంటి శిక్షణ, శ్రీ వెంకటేశ్వర ఇనిస్టిట్యూట్,2/11, బ్రాడీపేట, Gnt. 8008145999 [G-597461]

SPOKEN ENGLISH

■ఇంగ్లీషు 50, రోజులు 50 గట్లలో, మాట్లాడు, రేపటి నుండి 5రోజులు, ఫ్రీ క్లాసులకు హాజరు కండి, 50 Boxes of Spoken English 7/1, అరండల్‌పేట, గుంటూరు. ఫోన్ : 9440539029 [G-292]

TRAINING

■**BHMS Management Seat in** Karnataka Top Homeopathy College in Dharwad 15L pkg. Last 2 Seats. Ph 9642197334. [HA-3008]

REALESTATE

■అభివృద్ధి చెందుతున్న చోట పెట్టుబడి పెట్టండి అధిక రాబడి పొందండి. HYD- వరంగల్ హైవేలో ఆలేరు వద్ద ప్రగతి రిసార్ట్స్ వారి DTCP వెంచరులో ప్లాట్లు కలవు. Ph: 93917 72345 [G-617318]

■CHపేట-నరసరావుపేటరోడ్డులో గోవిందపురం వద్ద గుడి, బడి ఇళ్ళ మధ్యన, తక్షణం ఇళ్ళు కట్టుకోగలిగిన ప్లాట్లు కలవు✆8885100666, 9391772345 [G-617320]

PLOT FOR SALE

■గుంటూరు కార్పోరేషన్‌పరిధిలో గోరంట్ల అమరావతి మెయిన్‌రోడ్డుదగ్గరగా 900చ॥గ॥ స్థలం అమ్మకంగాని/డెవలప్‌మెంట్‌గానిఇవ్వబడును. &200చ.గ.స్థలంఅమ్మబడును✆8142355107 [G-617283]

■60చ.గ.లు కేవలం రూ.65000మాత్రమే దోర్నాలలో.స్పాట్‌రిజిస్ట్రేషన్-50వేలు& ఇన్‌స్టాల్‌మెంట్స్ కలవు. సత్తెనపల్లిలో చ.గ. 3500 మాత్రమే✆9287643752 [G-617325]

■చిలకలూరిపేట - నరసరావుపేట మధ్యలో (కోమటినేనివారిపాలెం) స్టేట్‌హైవే ఆనుకొని తక్షణమే ఇళ్ళు కట్టుకొనుటకు అనువుగా 2)చిలకలూరిపేటకు 8KM మార్టూరుకి 3KM నేషనల్‌హైవేకు దగ్గరగా DTCP (గవర్నమెంట్) వారి అప్రూవుడ్ ప్లాట్లు తక్కువధరకు అమ్మబడును. వాయిదాల సౌకర్యంకలదు ✆9866738609, 9949911691, 7382081040 [G-617336]

■అమరావతి రాజధానికి 5 కి.మీ. దగ్గరలో 500 గజాలు అమ్మబడును. అమరావతి టు గుంటూరు హైవే ప్రక్కన తుళ్ళూరు, తాటికొండ దగ్గర గృహ నిర్మాణానికి అనువైన ప్లాటు. ✆ 94915 86009 [B-599164]

■ముద్రరిసార్ట్స్ రూ 1818/- లకు చ॥గ॥ హైదరాబాద్ చౌటుప్పల్ టోల్‌ప్లాజా దగ్గర శ్రీగంధం మొక్కలతో ఫాం ప్లాట్లు & రిసార్ట్స్‌లో మెంబర్ షిప్ ఫ్రీ ఫోన్: 8074605815,8885675511 [HA-5838]

SERVICES

AGRI BUSINESS

■మెట్ట ప్రాంత సేద్యానికి శక్తివంతంగా పని చేసే కర్షక్ స్మార్ట్ గేర్ వీడర్ (డీజల్ మినీ టిల్లర్) 50% ప్రభుత్వ సబ్సిడీ పై పరిమిత ఫండ్స్ ఉండగానే మీ దగ్గర్లో ఉన్న ఉద్యాన మరియు వ్యవసాయ అధికారులను వెంటనే సంప్ర: రత్నం ఇంజనీర్స్, RJY. 98491 42903, 98492 25736, 0883-2429161. [R-10438]

BUSINESS OFFER

■శ్రీనివాస క్యాండిల్స్: అచ్చులు మైనం మేమే ఇస్తాం తయారైన కొవ్వొత్తులు మేమే కొంటాం. రోజువారి సంపాదన. తువ్వ కాలువ వద్ద, బాపట్ల సంప్ర॥ 79976 69385 [G-611920]

■ మైనపువత్తులు తయారుచేసి రోజుకు అధిక ఆదాయం సంపాదించండి. ముడి సరుకులు మేమే ఇస్తాం. కొంటాం. No Charges. శాంతి క్యాండిల్స్. సంప్ర: 7550180671, 7550180681. [K-595003]

EXPORT/IMPORT

■**Start Export-Import Business.** 3days classes (Batch 122) from 8th Sep@ VIJAYAWADA. Register today to avail offer: 8106649400. [HA-14321]

GOLD FINANCE

■బ్యాంకులు / సంస్థల నుండి తాకట్టు పెట్టిన మీ బంగారాన్ని మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. సంప్రదించండి : ✆ 96039 41444 [G-597473]

■బ్యాంకులు / సంస్థల నుండి తాకట్టు పెట్టిన మీ బంగారాన్ని మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. సంప్రదించండి : ✆ 7095615131 [G-617332]

■బ్యాంకులు / సంస్థల నుండి తాకట్టు పెట్టిన మీ బంగారాన్ని మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. సంప్రదించండి : ✆ 81421 30517 [B-6189]

■బ్యాంకులు / సంస్థల నుండి తాకట్టు పెట్టిన మీ బంగారాన్ని మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. సంప్రదించండి : ✆ 95739 44799 [B-0064]

■బ్యాంకులు / సంస్థల నుండి తాకట్టు పెట్టిన మీ బంగారాన్ని మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. సంప్రదించండి : ✆ 79933 17340 [B-6188]

■Gold Netic- బంగారం బ్యాంకులో, ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి కొనబడును. మరియు మీపాత బంగారం కొనబడును. సంప్ర॥ ✆ 9642796420, 9642796421 [O-595421]

HEALTH CARE

ఆయుర్వేదం

■జుట్టురాలుట, చుండ్రు, నొప్పులు, వాపులు, పైల్స్, చర్మ, వాత సంబంధ వ్యాధులు, మూర్ఛ, స్త్రీ పురుష వ్యాధులు, ఉన్మాదం మొ॥ ఎక్కడా తగ్గని వ్యాధులకు, మూలికా, నాటు వైద్యంకై సంప్ర ✆ 99636 67848 [B-609456]

■మద్యపానం మానేయడం ఎలా? బరువు పెరగడానికి/తగ్గడానికి, జాయింట్ పెయిన్స్‌కు, గుంటూరు : TVL వెంకటేశ్వర్లు లాడ్జ్, ఆర్.టి.సి. బస్టాండ్ ఎదురుగా, ప్రతీ నెల 1,15 తేదీల్లో మందులు. [V- 369]

WEIGHT LOSS

■5 వారాలలో డైట్ లేకుండా 8-10 KG ల బరువు, చేతులు, తొడలు, పొట్ట సైజు, మలబద్ధకం, గ్యాస్ట్రిక్ ప్రాబ్లం, మోకాళ్ళ నొప్పులు తగ్గుతాయి. ఫోన్: 7207923770. [HA-14278]

LOANS

■హౌసింగ్ లోన్స్, తనఖా లోన్స్ కావలసిన వారికి వెంటనే ఋణ సదుపాయం కల్పించబడును. సంప్రదించవలసిన ఫోన్ నెం. 99490 88429 [G-144]

WANTED

■గుంటూరులోని ప్రముఖషోరూమ్ నందు మరియుయడ్లపాడు స్పిన్నింగ్‌మిల్లునందు పనిచేయుటకు సెక్యూరిటీ గార్డులు కావలెను. ఉచిత వసతి కలదు✆8499986924 [G-617278]

■ప్రముఖ సంస్థ నందు పనిచేయుటకు (రెడ్డికాలేజీ,గుజ్జనగుండ్ల,పేరేచర్లలలో) సెక్యూరిటీగార్డులు అర్జెంటుగా కావలెను. ఆకర్షణీయమైన జీతం✆7386743664 [G-617279]

■ఆఫీసులు, షోరూమ్‌లు, షాపింగ్‌మాల్స్, LTD కంపెనీలలో 10th,ఇంటర్, డిగ్రీ, BTechచదివి ఖాళీగా ఉంటున్నవారికి మా సంస్థ ద్వారా ప్లేస్‌మెంట్స్‌కలవు.ఓన్లీ ఆఫీస్ వర్క్✆9502620535 [G-617337]

■మా సంస్థలో పనిచేయుటకు లేడి టెలీకాలర్స్ కావలెను. అర్హత: 10th-డిగ్రీ. జీతం:6500-9500. గుంటూరు. సంప్రదించగలరు.✆9640314906 [G-617335]

■లారీ డ్రైవర్లు కావలెను. (లైన్ మీద పోవుటకు) పనిచేయు ప్రదేశము : ప్రత్తిపాడు ✆9553293234, 8639149581 [G-597471]

■మంగళగిరి ప్రాంతంలో ప్రముఖ కంపెనీ వెహికల్ నడుపుటకు బ్యాడ్జి కలిగిన డ్రైవర్లు కావలెను. సంప్ర॥ ✆7093900974 [G-617282]

■గుంటూరు మెడికల్ కాలేజ్ క్యాంటీన్ నందుపనిచేయుటకు వంటమాస్టర్, టిఫిన్ మాస్టర్, టీమాస్టర్& హెల్పర్స్ అర్జెంటుగా కావలెను✆7660900949, 7032361153 [G-597475]

■BSc MLT,DMLTల్యాబ్ టెక్నీషియన్స్GNM, ANM నర్సులు, రిసెప్షనిస్ట్ & PROలు(Bike Must)కావలెను.సంప్ర॥గాయత్రి హస్పిటల్, కొత్తపేట, గుంటూరు.✆0863-6642664 [G-597474]

■**Wanted Dot Net Programmers,** Marketing Executives, Customer Support Executives, Qua: Any Degree, Guntur ✆ 92467 65478, 97037 49856 [G-1056]

■**Male House Keeping Incharge** కావలెను. Experience ఉండవలెను. Master Minds, 3/11, Brodipet, Guntur. Cell: 89784 80429 [G-883]

■తెనాలిలోని ప్రముఖ క్రాంతి డిజిటల్ స్టూడియోలో పనిచేయుటకు ఫొటోషాప్, వర్క్ అనుభవం గల యువతీ, యువకులు కావలెను. బెరాకా చర్చి ఎదురు, ఐతానగర్-సం॥ 90320 45996 [G-609706]

■అభినందన ఎవెన్యూస్(P)Ltd నందు SO, DO, DMగా పనిచేయుటకు ఉత్సాహవంతులైన యువతీ యువకులు కావలెను. జీతం+కమీషన్‌తో అధిక ఆదాయం.ఇంటర్వ్యూ:2-9-17.లక్ష్మీపురం, మెయిన్ రోడ్, HDFC బ్యాంక్ ఎదురు. సం॥ 93476 75141 [G-609705]

■బార్ & రెస్టారెంట్ నందు పనిచేయుటకు పార్ట్ టైం, ఫుల్ టైం సప్లయర్స్, లిక్కర్‌బాయ్స్, కంప్యూటర్ ఆపరేటర్స్ కావలెను. వసతి+ భోజన సౌకర్యం కలదు. సంప్ర: 7032784260 [G-139]

■ప్రముఖ ఆధ్యాత్మిక సంస్థలో పనిచేయుటకు వయస్సు 35సం॥వారు కావలెను. జీతం: 10వేలు, భోజనం + వసతి కల్పించబడును. 91004 54161 [G-549335]

■అర్జంటుగా కావలెను.LTD కంపెనీలలో కం॥ ఆపరేటర్స్-10,సూ.వైజర్స్-15, రిసెప్షనిస్ట్-5, టెలికాలర్స్-25,మనీరికవరీ-10,అకౌంటెంట్స్ -5,ITIహెల్పర్స్-5.అ:7th-PG✆7993976590 [G-617328]

■**Wanted femele computer operator**, ANM, GNM, Nursing Staff & male compondars. Cont: Kothapet, Guntur✆9515184772, 8185935783 [G-617272]

■తెనాలిలో పనిచేయుటకు సెక్యూరిటిగార్డ్స్ కావలెను.8గం॥డ్యూటీ,12గం॥డ్యూటీ వసతి భోజనం +ఆకర్షణీయమైన జీతం. Cont: శ్రీచంద్ర సెక్యూరిటీ సర్వీస్, తెనాలి. 9618485329, 8978904279 [G-617273]

■గుంటూరులో ప్రముఖ హాస్పిటల్ నందు పనిచేయుటకు B.Sc, GNM నర్సులు, ల్యాబ్ టెక్నీషియన్ కావలెను. ఆకర్షణీయమైన జీతం, ఓల్డ్ క్లబ్ రోడ్, కొత్తపేట, గుంటూరు. 8099658999, 9640511072 [G-617275]


■గుంటూరు 4/11 బ్రాడీపేట లక్ష్మి స్టీల్ అండ్ హోమ్ అప్లైన్సెస్ నందు పనిచేయుటకు సేల్స్ గర్ల్స్ అండ్ బాయ్స్ కావలెను. 90305 19825 [G-420]

■ప్రముఖ ఐరన్‌షాపు నందు పనిచేయుటకు అనుభవం గల అకౌంటెంట్(Male), లేడీ కాషియర్, మార్కెటింగ్ యువకులు అర్జెంటుగా కావలెను. నల్లపాడురోడ్డు, గుంటూరు. 81254 52525 [G-617262]

■నాగార్జున యూనివర్శిటీ దగ్గర పనిచేయుటకు సెక్యురిటీ గార్డులు కావలెను. అ:10th జీతం:9500(12గం॥లకు) అదనంగా PF+ ESIకలదు. ✆9652542288, 9133151118 [G-617334]

■వెంటనే కావలెను. GTS కంపెనీలు, కాలేజీలు ఆఫీసులలో రిసెప్షనిస్ట్-10, కం॥ఆపరేటర్స్ -15, అకౌంటెంట్స్-10,ఇన్‌ఛార్జెస్-20,కలెక్షన్‌బాయ్స్-30, సేల్స్‌ఎగ్జిక్యూటివ్స్-10.అ:7th-PG.Ph:9652847439 [G-617333]

■GNTలో 1000 మందికి అవకాశం ఇచ్చిన కంపెనీలో డిగ్రీ,BTech,MTech,Pharmacy Nursing, MBA etc 120 mem only. Full time-10000 ✆8686011628, 8106142058 [G-597470]



■**Wanted Sales Executives for well** renowned Company Pioneer Auto World Gnt Pvt. Ltd. ✆8885546828. Email: hr@pioneermahindra.net [G-1050]

■గుంటూరు ఆటోనగర్‌లోని పెట్రోల్‌బంక్ నందు పనిచేయుటకు పంప్ బాయ్స్ & గర్ల్స్ కావలెను. మరియు క్లీనర్స్, సూపర్‌వైజర్స్ కావలెను.✆8686308734, 8074546302 [G-597469]

■SSC/ ఇంటర్(పాస్/ఫెయిల్) ఐన 18 మంది (స్త్రీ/పు) మా సంస్థలో ఉద్యోగాలు కలవు. జీతం: 9000/-+బోనస్+ ఫ్రీ రూమ్. 29సం॥లోపు వారు సంప్ర॥ సింధూ ప్రమోషన్, 14/3, అరండల్‌పేట, గుంటూరు. 91609 96161 [G-12277]

■గుంటూరులోని ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థ నందు పనిచేయుటకు లేడీ పి.ఆర్.ఓ, ఆయాలు & అనుభవం కలిగిన ఇన్నోవా కార్ డ్రైవర్ కావలెను. లోకల్ వారికి ప్రాధాన్యత. సంప్ర: 9160604648, 9848110359 [G-49]

■ప్రముఖ కాలేజిలో పనిచేయుటకు Male Marketing Team Leaders. Qualification: Inter/ Degree. Two Wheeler Must. Salary + TA, DA ఇవ్వబడును. మరియు Campus Incharges కావలెను. వెంటనే సంప్రదించండి. Cell : 89781 80847 [G-882]

■ ఇండియన్ ఆర్మీ, నేవీ, BSF, CRPF, సివిల్, రైల్వే పోలీస్ ప్రత్యేక శిక్షణతో ఉద్యోగం పొందండి. అ॥ 8th-డిగ్రీ (ట్రైనింగ్‌లో హాస్టల్) సం॥ మార్గదర్శి డిఫెన్స్, హన్మకొండ, WGL. 9502535428 [W-596577]

■వంటమాస్టర్లు కావలెను. అనంతపురం నగరంలో ప్రముఖ హోటల్ నందు పనిచేయడానికి మంచి అనుభవము కల్గిన వంట మాస్టర్లు (టిఫెన్, భోజనము), వర్కర్లు కావలెను. వసతి సౌకర్యము కల్పించబడును. సెల్ : 9441143515. [A-1022]

■ ఇంటి వద్దే ఉంటూ హ్యాండ్‌రైటింగ్ వర్క్ చేయుటకు స్త్రీ/పురుషులు కావలెను.మీ పూర్తి అడ్రసు SMS చేయండి సంప్ర: 9666272265 [C-860774]

■ ప్రముఖ కాల్‌సెంటర్‌లో పనిచేయుటకు స్త్రీ/పు 90 మంది కావలెను. అర్హత : 10th - PG మంచి జీతం. సంప : Dial Institutions ✆ 94943 78611 [B-0066]

■అదృష్టం చెప్పిరాదు - దురదృష్టం చెప్పిపోదు. కాని మీ కోసం తెచ్చింది. జాబ్స్ మా కంపెనీ BBMC మీ ఏరియాల్లో ఉంటూ పనిచేసుకోవచ్చు. 10 పోస్టులు మాత్రమే కలవు. Qly: 10th. 8142009970. www.homejob999.com [R-230]

■అతి తక్కువ పెట్టుబడితో కంపెనీ నుండి పంపించే పాత రికార్డ్స్ వ్రాసి నందులకు వారం, వారం అధిక ఆదాయం పొందండి. సెల్: 70320 47644. [T-2291]

■ప్రముఖ ఇన్సూరెన్స్ కంపెనీకి మీ ఇంటి వద్దే ఉంటూ పార్ట్‌టైం పోస్టల్ కవర్స్ పై అడ్రస్‌లు వ్రాయుటకు స్త్రీ/పు కావలెను. శ్రీకాంత్. సెల్ : 77024 73949. వీక్లీ పేమెంట్స్. [R-840243]

■Wanted Fresh Graduates. Male Below 25, Fluent in English For Post Of Medical Representatives. Good Salary + Allowances. Venue On : 02.09.2017 @ 10am to 1pm At Hotel Central Inn, Beside Naaz Theatre, Station Road, Guntur. Fur Further Details Please Contact : 92464 21550, 98490 91550. [NA-7267]

■ HYDలో ఇంట్లో ఉంటూ ఇంటి పనికి/వంట పనికి & వృద్ధులను/పిల్లలను చూసుకోవడానికి స్త్రీ /పురుషులు కావలెను వ॥ 20-40 సం॥ రూం +అకామిడేషన్. 9063230058/9063230059 [H-691567]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.


వెంకటేశ్వరరావు, రేపల్లె, గుంటూరు


పవన్, ఏటీ అగ్రహారం, గుంటూరు


లలిత సిరి, పొన్నూరు, గుంటూరు జిల్లా


వి. ప్రశాంత్, యశ్వంత్, రేపల్లె, గుంటూరు జిల్లా


శ్రీకాంత్‌రెడ్డి, తక్కెళ్లపాడు పోస్టు, ఫిరంగిపురం (మండలం)


ఫణీంద్ర, వినోభానగర్, గుంటూరు


కె. యాషి, గాంధీచౌక్, సత్తెనపల్లి, గుంటూరు జిల్లా


గోపాల్, నరసింహ, ప్రవీణ్, కొరిటెపాడు, గుంటూరు

ఆర్ లోకేష్, యడ్లపాడు, గుంటూరు జిల్లా



చాందిని, అగ్రహారం, బాపట్ల



పర్యావరణ పరిరక్షణే ప్రగతికి సోపానం అంటూ 'సాక్షి' ఇచ్చిన పిలుపునకు పాఠకులు ప్రతిస్పందిస్తూనే ఉన్నారు. కార్పొరేట్ వెంచర్స్ ఆధ్వర్యంలో సాక్షి తలపెట్టిన 'సెల్ఫీ విత్ గణేశా'కు తాము పూజించిన మట్టి వినాయకుడి ఫొటోలను పంపుతూ అభిమానాన్ని చాటుకుం టున్నారు. ఈ సందర్భంగా వాట్సప్‌కు వచ్చిన ఫొటోల్లో కొన్ని ఇవి.

– సాక్షి, విజయవాడ

మట్టి ప్రతిమతో.. మధురానుభూతి

సెల్ఫీ విత్ గణేశా


మట్టి గణపతికి జేజేలు పలుకుదాం.. పర్యావరణాన్ని పరిరక్షిద్దాం.. మీ వీధిలో లేదా ఇంట్లో మట్టి గణనాథుడిని ప్రతిష్టించి కార్పొరేట్ వెంచర్స్ అందించే బహుమతిని గెలుచుకోండి. ఇందుకు మీరు చేయాల్సిందల్లా మట్టి విగ్రహంతో సెల్ఫీ దిగి 9177161717కు వాట్సప్ ద్వారా పంపండి. ఎంపిక చేసిన చిత్రాన్ని 'సాక్షి' ప్రచురిస్తుంది. మీ చిరునామా, మొబైల్ నంబరు తప్పనిసరిగా తెలియ జేయండి. వినాయక ఉత్సవాల అనం తరం లక్కీ డిప్ ద్వారా డ్రా తీస్తాం. మొదటి బహుమతికి రూ.5వేలు, రెండో బహుమతికి రూ.3వేలు, మూడో బహుమతికి రూ.2వేల గిఫ్ట్ హ్యాంపర్‌తో పాటు రూ.వెయ్యి చొప్పున విలువచేసే ఐదు కన్సొలేషన్ బహుమతులు అందుకోండి.


వి. ప్రవీణ్‌కుమార్, గౌతమినగర్, గుంటూరు


ఆకాష్, మంగళగిరి,, గుంటూరు


జి. వెంకటేశ్వర్లు, పాత గుంటూరు


పి. కిరణ్, అనంతవరప్పాడు, ప్రత్తిపాడు మండలం











వి.వి. శివసాయిరెడ్డి, భాగ్యలక్ష్మి, వేణుగోపాల్ రెడ్డి, పొన్నాపల్లి, చెరుకుపల్లి మండలం; పి. సైదారావు, రెంటచింతల; గోపి, మంగళగిరి, గుంటూరు జిల్లా ; కళ్లం హోసింగ్ అండ్ రియల్ ఎస్టేట్స్

'మార్తాండ సూర్యాలయం' నిర్మాత ఎవరు?



ఎం. వెంకటరమణరావు
అసిస్టెంట్ ప్రొఫెసర్,
ప్రభుత్వ డిగ్రీ కళాశాల.

జనరల్ స్టడీస్
ఇండియన్ హిస్టరీ
ప్రత్యేకం

మాదిరి ప్రశ్నలు

1. 'కవిరాజ మార్గం'ను అమోఘవర్షుడు ఏ భాషలో రాశాడు?
1) బెంగాలీ 2) సంస్కృతం
3) కన్నడం 4) మరాఠి

2. 'దిల్వారా జైనాలయం' ఎక్కడ ఉంది?
1) రాజస్థాన్ 2) గుజరాత్
3) బెంగాల్ 4) కర్ణాటక

3. కాలచూరుల (హైహయులు) రాజధాని?
1) కనోజ్ 2) త్రిపురి
3) మౌంట్ అబూ 4) ఢిల్లీ

4. గహద్వాల చంద్రదేవుడు విధించిన ప్రత్యేక పన్ను ఏది?
1) పురిటి సుంకం 2) గణాచారి సుంకం
3) పొయ్యి సుంకం
4) తురుష్క దండన సుంకం

5. కింది వాటిలో చాంద్‌బర్థాయ్ హిందీలో రాసిన గ్రంథం?
1) పృథ్వీరాజ్ రాశో 2) రాజస్థాన్ కథావళి
3) నైషధ చరిత్ర 4) శిశుపాల వధ

6. మధ్యప్రదేశ్‌లోని ఖజురహో దేవాలయాన్ని ఎవరు నిర్మించారు?
1) సోలంకీలు 2) చౌహాన్‌లు
3) చందేలులు 4) గహద్వాలులు

7. కింది వాటిలో సరైన జత ఏది?
1) విక్రమశిల విశ్వవిద్యాలయం – ధర్మపాలుడు
2) సోమనాథ దేవాలయం – ప్రభాస్ పఠాన్
3) మిహిర భోజుడు – ప్రతీహార వంశం
4) పైవన్నీ సరైనవే

8. మిహిరభోజుని ఆస్థానాన్ని సందర్శించిన అరబ్బు యాత్రికుడు ఎవరు?
1) సులేమాన్ 2) అబ్దుల్ రజాక్
3) ఫిరదౌసి 4) లేన్‌పూల్

9. జతపరచండి.
రాజవంశం / రాజధాని
i) చౌహాన్‌లు a) అన్హిల్‌వాడ్
ii) పరమారులు b) ఖజురహో
iii) సోలంకీలు c) గౌర్
iv) చందేలులు d) ధారానగరం
v) సేన e) అజ్మీర్
1) i-a, ii-b, iii-c, iv-d, v-e
2) i-e, ii-d, iii-a, iv-b, v-c
3) i-a, ii-d, iii-c, iv-b, v-e
4) i-e, ii-d, iii-a, iv-b, v-c

10. పృథ్వీరాజ్ చౌహాన్ వివాహమాడిన గహద్వాల జయచంద్రుడి కుమార్తె ఎవరు?
1) శీలమహాదేవి 2) సంయుక్త
3) మాచల్దేవి 4) పద్మిని

11. మొదటి తరైన్ యుద్ధం ఏ సంవత్సరంలో జరిగింది?
1) క్రీ.శ. 1191 2) క్రీ.శ. 1192
3) క్రీ.శ. 1193 4) క్రీ.శ. 1194

12. కింది వాటిలో సరికాని జత ఏది?
1) కల్నల్ టాడ్ – రాజస్థాన్ కథావళి
2) షానామా – ఫిరదౌసి
3) జగన్నాథాలయం – భువనేశ్వర్
4) హిందూ జాతీయ వీరుడు – పృథ్వీరాజ్ చౌహాన్

13. చందేవార్ యుద్ధ విజేత ఎవరు?
1) గజనీ మహమ్మద్
2) మహమ్మద్ ఘోరి
3) పృథ్వీరాజ్ చౌహాన్ 4) జయచంద్రుడు

14. 'ముంజేశ్వర' చెరువు ఎక్కడ నిర్మించారు?
1) ధారానగరం 2) ఢిల్లీ
3) అజ్మీర్ 4) జోధ్‌పూర్

15. తమ శీల సంరక్షణకు రాజపుత్ర స్త్రీలు ఆత్మహత్య చేసుకోవడాన్ని ఏమంటారు?
1) జనానా 2) జిజియా
3) జౌహార్ 4) సల్లేఖన

16. 'సమరాంగణ సూత్రధార' గ్రంథాన్ని పరమార భోజుడు ఏ అంశాలపై రాశాడు?
1) వాస్తు అంశాలు 2) రాజనీతి అంశాలు
3) యోగా అంశాలు
4) అలంకారశాస్త్ర అంశాలు

17. 'పంచరత్నాలు' అనే కవులను పోషించిన వారెవరు?
1) మొదటి భీమరాజు 2) లక్ష్మణసేనుడు
3) విజయసేనుడు 4) జయసింహుడు

18. కింది వాటిలో గాంగయ నరసింహదేవుడు నిర్మించిన నిర్మాణం ఏది?
1) సూర్యాలయం (మెంఢోరా)
2) సూర్యాలయం (అల్మోరా)
3) సూర్యాలయం (కోణార్క్)
4) కైలాసనాథాలయం (ఎల్లోరా)

19. టిబెట్‌లో అతిశదీపాంకరుడు ప్రచారం చేసిన బౌద్ధమత శాఖ ఏది?
1) మహాయానం 2) హీనయానం
3) తాంత్రికయానం 4) వజ్రయానం

20. 'జ్ఞానమే మోక్షానికి మార్గం' అని ప్రబోధించిందెవరు?
1) ఆదిశంకరాచార్యులు
2) రామానుజాచార్యులు
3) మధ్వాచార్యులు 4) వల్లభాచార్యులు

21. 'ప్రతీహారులు' అంటే..?
1) శిల్పులు 2) వ్యాపారులు
3) నావికులు 4) ద్వార పాలకులు

22. త్రైపాక్షిక పోరాటం రాష్ట్రకూట, పాల, ప్రతిహార రాజ్యాల మధ్య ఏ భూభాగం కోసం జరిగింది?
1) రాయచూర్ 2) కనోజ్
3) ఢిల్లీ 4) నవద్వీపం

23. కింది వాటిలో సరికాని జత ఏది?
1) కందరీయ మహాదేవాలయం – ఖజురహో
2) గిరిజాదేవి శక్తి పీఠం – కటక్
3) ఉడిపి – కర్ణాటక
4) విఠలాలయం – హంపీ

24. 'రాజతరంగిణి' గ్రంథం ఎవరికి సంబంధించింది?
1) కశ్మీర్ రాజులు 2) సేన రాజులు
3) సోలంకీలు 4) పరమారులు

25. 'భారత చరిత్ర పితామహుడు' ఎవరు?
1) చాంద్‌బర్థాయ్ 2) జె.ఎన్. సర్కార్
3) కల్హణుడు
4) మామిడిపూడి వెంకటరంగయ్య

26. పృథ్వీరాజ్ చౌహాన్ (మూడో పృథ్వీరాజ్) రాణి సంయుక్తను ఏ విధమైన వివాహం చేసుకున్నాడు?
1) స్వయంవర వివాహం
2) రాక్షస వివాహం 3) బ్రహ్మ వివాహం
4) ప్రజాపత్య వివాహం



27. మహమ్మద్ బిన్ ఖాసీం సైన్యాలను ఎదుర్కొన్న దాహిర్ రాజు భార్య పేరు?
1) రాణీబాయి 2) పరిమళదేవి
3) సూరజ్‌దేవి 4) రాణి పద్మిని

28. అరబ్బులు హిందువులు, బౌద్ధులు ఇతర పాలితులను ఏమని వ్యవహరించారు?
1) జిమ్మీలు 2) తైవైఫ్‌లు
3) కాఫిర్‌లు 4) మ్లేచ్ఛులు

29. గజనీ మహమ్మద్ ధ్వంసం చేసిన శ్రీ చక్రస్వామి ఆలయం ఎక్కడ ఉంది?
1) కనోజ్ 2) మధుర
3) ముల్తాన్ 4) స్థానేశ్వరం

30. సోమనాథ్ దేవాలయాన్ని గజనీ మహమ్మద్ ఎప్పుడు ధ్వంసం చేసాడు?
1) క్రీ.శ. 1020 2) క్రీ.శ. 1022
3) క్రీ.శ. 1023 4) క్రీ.శ. 1025

31. కింది వాటిలో సరైంది ఏది?
1) కితాబ్-ఉల్-యామ్ని గ్రంథం – ఉత్బి
2) కితాబ్-ఉల్-హింద్ గ్రంథం – అల్‌బెరూనీ
3) బహ్మన్‌నామా గ్రంథం – అజారీ
4) పైవన్నీ సరైనవే

32. గజనీ మహమ్మద్ దండయాత్రను తొలిసారి ఎదుర్కొన్న హింద్‌షాహీ రాజు ఎవరు?
1) జయపాలుడు 2) ఆనందపాలుడు
3) త్రిలోచనపాలుడు 4) భీమపాలుడు

33. ఖజురహోలోని దేవాలయాలను ఏ శైలిలో నిర్మించారు?
1) ఇండో-గ్రీక్ 2) ఇండో-ఆర్యన్
3) ద్రావిడ 4) గోథిక్

34. జతపరచండి.
i) జయనకుడు a) కుమారపాల చరిత్ర
ii) రాజశేఖరుడు b) మాలతీ మాధవం
iii) హేమచంద్రుడు c) ప్రబోధ చంద్రోదయం
iv) భవభూతి d) పృథ్వీరాజ విజయం
v) ఆనందవర్ధనుడు e) కర్పూర మంజరీ
1) i-e, ii-a, iii-d, iv-c, v-b
2) i-c, ii-e, iii-b, iv-a, v-d
3) i-d, ii-e, iii-a, iv-b ,v-c
4) i-b, ii-c, iii-a, iv-e, v-d

35. కశ్మీర్‌లోని 'మార్తాండ సూర్యాలయం' నిర్మాత ఎవరు?
1) హరిసింగ్
2) లలితాదిత్య ముక్తాపీడుడు
3) బాలాదిత్య 4) జయపాలుడు

36. 'శిలా నిర్మిత సుందరనగరం' అని దేన్ని పిలిచేవారు?
1) ఉదయ్‌పూర్ 2) భగత్‌పూర్
3) జైపూర్ 4) జోధ్‌పూర్

37. 'ఖండన ఖండఖాద్యం' గ్రంథకర్త ఎవరు?
1) శ్రీహర్షుడు 2) దండి
3) పద్మగుప్తుడు 4) కల్హణుడు

38. ప్రతీహారులు తాము ఎవరి సంతతికి చెందిన వాళ్లమని చెప్పుకొన్నారు?
1) ఇంద్రుడు 2) లక్ష్మణుడు
3) వరుణుడు 4) బ్రహ్మ

39. విద్యాధరుడు అనే రాజు ఏ వంశానికి చెందినవాడు?
1) ఛంధేల 2) సోలంకీ
3) పాల 4) పరమార

40. 'అరబ్బుల సింధూపై దండయాత్ర ఫలితం లేని విజయం' అని అన్నదెవరు?
1) జె.ఎన్. సర్కార్
2) రాధాకుముద్ ముఖర్జీ
3) లేన్‌పూల్ 4) వి.ఎ. స్మిత్

41. హర్షుడి పాలనాకాలం ఏది?
1) క్రీ.శ. 606 - 647
2) క్రీ.శ. 606 - 656
3) క్రీ.శ. 606 - 666
4) క్రీ.శ. 600 - 647

42. 'సూర్య శతకం' రాసిందెవరు?
1) బాణుడు 2) మతంగ దివాకరుడు
3) భర్తృహరి 4) మయూరుడు

43. కింది వాటిలో సరికాని జత?
1) యాత్రికుల్లో యువరాజు – హుయాన్‌త్సాంగ్
2) మహామోక్ష పరిషత్ – స్థానేశ్వరం
3) నలంద విశ్వవిదాలయం – రాజ్‌గిర్
4) కాదంబరి గ్రంథం – బాణుడు

44. హర్షుడి తొలి రాజధాని ఏది?
1) కనోజ్ 2) ఉజ్జయిని
3) శ్రీనగర్ 4) స్థానేశ్వరం

45. కింది వాటిలో హుయాన్‌త్సాంగ్ రచన ఏది?
1) నేచురల్ హిస్టరీ 2) ది ట్రావెల్స్
3) సి-యూ-కి 4) ఫో-కో-కి

46. 'సకలోత్తరాపథేశ్వరుడు' అనేది ఎవరి బిరుదు?
1) భాస్కర వర్మ 2) రెండో పులకేశి
3) రెండో ధ్రువసేనుడు 4) హర్షుడు

47. హర్షుడి వంశం ఏది?
1) పుష్యభూతి 2) పశ్చిమ చాళుక్య
3) ప్రతీహార 4) గహద్వాల

48. కింది వాటిలో హర్షుడి రచన కానిది ఏది?
1) నాగానందం 2) చండీ శతకం
3) రత్నావళి 4) ప్రియదర్శిక

49. రెండో పులకేశి, హర్షుడి రాజ్యాల సరిహద్దుగా ఉన్న నది ఏది?
1) యమున 2) గోమతి
3) నర్మద 4) కావేరి

50. 'రాజశ్రీ' ఎవరు?
1) హర్షుడి తల్లి 2) హర్షుడి కుమార్తె
3) హర్షుడి సోదరి 4) హర్షుడి పినతల్లి

51. కింది వాటిలో సరైన జత ఏది?
1) మహామోక్ష పరిషత్ – ఐదేళ్లకోసారి
2) ప్రభాకర వర్ధనుడు – హూణ హరిణ కేసరి
3) గృహవర్మ – మౌఖరి వంశం
4) పైవన్నీ సరైనవే

52. జతపరచండి.
పదజాలం
i) రాజస్తానీయ
ii) మహాబలాధీకృత
iii) భాండాగారాధీకృత
iv) తుల్యమేయ
v) ధ్రువాధికరణ
అర్థం
a) కోశాధికారి
b) అమ్మకం పన్ను
c) పన్ను వసూలు చేసే అధికారి
d) సేనాపతి
e) విదేశీ వ్యవహారాలు
1) i-e, ii-d, iii-c, iv-b, v-a
2) i-e, ii-b, iii-c, iv-d, v-a
3) i-c, ii-d, iii-a, iv-b, v-e
4) i-e, ii-d, iii-a, iv-b, v-c

53. సి-యూకి గ్రంథం ప్రకారం, క్రీ.శ. 7వ శతాబ్దంలో భారతీయులు ఏం తినరని పేర్కొన్నారు?
1) ఉల్లి, వెల్లుల్లి
2) మిరపకాయ, కందిపప్పు
3) అల్లం, మెంతులు
4) పెసరపప్పు, మినప పప్పు

54. కనోజ్‌లో జరిగిన సర్వమత మహాసభ అధ్యక్షుడెవరు?
1) భాస్కర వర్మ 2) హుయాన్‌త్సాంగ్
3) తాయిసుంగ్ 4) గౌడశశాంకుడు

55. 'దానధర్మ క్షేత్రం' అని ఏ ప్రాంతాన్ని పిలుస్తారు?
1) కనోజ్ 2) అజ్మీర్
3) ప్రయాగ 4) శ్రీనగర్

56. హర్షుడి తండ్రి ఎవరు?
1) ఆదిత్య వర్ధనుడు 2) రాజ్య వర్ధనుడు
3) ప్రభాకర వర్ధనుడు
4) భాస్కర వర్మ

57. కింది వాటిలో సరైన జత ఏది?
1) యశోమతీదేవి – హర్షుడి తల్లి
2) కామరూప – అసోం
3) సోమోద్భవ – నర్మదా నది
4) పైవన్నీ సరైనవే

సమాధానాలు

1) 3	2) 1	3) 2	4) 4	5) 1
6) 3	7) 4	8) 1	9) 2	10) 2
11) 1	12) 3	13) 2	14) 1	15) 3
16) 1	17) 2	18) 3	19) 4	20) 2
21) 4	22) 2	23) 2	24) 1	25) 3
26) 2	27) 1	28) 1	29) 4	30) 4
31) 4	32) 1	33) 2	34) 3	35) 2
36) 4	37) 1	38) 2	39) 1	40) 3
41) 1	42) 4	43) 2	44) 4	45) 3
46) 4	47) 1	48) 2	49) 3	50) 3
51) 4	52) 4	53) 1	54) 2	55) 3
56) 3	57) 4			

టెన్త్ బయాలజీ సీసీఈ విధానంలో..



పి. నీలకంఠయ్య
జెడ్‌పీహెచ్‌ఎస్,
కమ్మకండ్రిగ,
చిత్తూరు జిల్లా.



పిల్లల సంపూర్ణ వికాసానికి విద్య తోడ్పడాలనే లక్ష్యంతో రాష్ట్రంలో నిరంతర సమగ్ర మూల్యాంకనం (సీసీఈ)ని అమలు చేస్తున్నారు. విద్య ద్వారా పిల్లల్లో మానసిక పరిపక్వతతోపాటు స్నేహం, సహకారం, సహనశీలత, ఓర్పు వంటి వైఖరులు అలవడాలి. వారిలో తార్కిక వివేచన, సృజనాత్మక ఆలోచనలు పెంపొందాలి. సమస్యలకు కుంగిపోకుండా ఎదురునిలిచి వాటిని పరిష్కరించే నేర్పు రావాలి. వీటన్నింటి కోసం సీసీఈని ప్రవేశపెట్టారు. ఈ విధానంలో కేవలం పిల్లలకు పరీక్షలు పెట్టడం మాత్రమే కాకుండా వారి జ్ఞానాత్మక, మానసిక చలనాత్మక, భావావేశ నైపుణ్యాలను పెంపొందించడం ఉంటుంది. ఈ మూల్యాంకనం రెండు రకాలు. అవి..

1) నిర్మాణాత్మక మూల్యాంకనం - ఫార్మేటివ్ అసెస్‌మెంట్
2) సంగ్రహణాత్మక మూల్యాంకనం - సమ్మేటివ్ అసెస్‌మెంట్

నిర్మాణాత్మక మూల్యాంకనం: ఇది అంతర్గత మూల్యాంకనం. విద్యార్థి సామర్థ్యాలను, సాధన స్థితిగతులను అంచనా వేసేందుకు, అభ్యసనాన్ని మెరుగుపర్చడానికి ఈ మూల్యాంకనం సహాయపడుతుంది. తరగతి గదిలో జరిగే చర్చలు, పిల్లల ప్రతిస్పందనలు, పిల్లలు రాసిన నోటు పుస్తకాలు, తరగతి పని, ఇంటిపని, ప్రాజెక్ట్ పనులు, ప్రయోగశాల కృత్యాలు వంటి అంశాల ఆధారంగా ఈ అధ్యయనాన్ని నిర్వహిస్తారు. ఇందులో నాలుగు రకాల సాధనాలను ఉపయోగిస్తారు.

జీవ, భౌతిక, రసాయన శాస్త్రాలు

1) రాత అంశాలు - 10 మార్కులు
2) ప్రాజెక్ట్ పనులు-10 మార్కులు
3) ప్రయోగశాల పనులు - 10 మార్కులు
4) లఘు పరీక్ష-20 మార్కులు. పై సాధనాల ద్వారా సాధించిన గ్రేడ్‌లను నమోదు చేయాలి.

జీవశాస్త్రంలో ఫార్మేటివ్ అసెస్‌మెంట్ నిర్వహణ:

విద్యార్థులు రెండు లాంగ్‌సైజ్ నోట్‌బుక్‌లు తీసుకోవాలి. ఒకదానిలో తరగతి గది రాత పని, మరొకదానిలో ప్రాజెక్ట్ పని, ప్రయోగశాల నివేదిక, లఘు పరీక్షను రాయాలి.

1. రాత పనులు - నోటు పుస్తకాలు: పిల్లలు తాము అవగాహన చేసుకున్న అంశాన్ని సొంత మాటలతో వ్యక్తీకరించడానికి, భావాన్ని లిఖిత రూపంలో తెలియజేయడానికి లేఖనా నైపుణ్యం అవసరమని మనకు తెలుసు. ఇందు కోసం నోటు పుస్తకాలు ఉపయోగపడతాయి. వీటిలో పిల్లలు ప్రశ్నలకు జవాబులను సొంత మాటల్లో రాయాలి. దీనివల్ల పిల్లల్లో భావనల పట్ల స్పష్టత వస్తుంది. రాత పనికి పది మార్కులుంటాయి. ఉపాధ్యాయుడు కింది అంశాల ఆధారంగా మార్కులు కేటాయించాలి.

1) సొంతంగా రాసినదై ఉండటం
2) బొమ్మలు గీసి ఉండటం
3) భాషాదోషాలు లేకుండా ఉండటం.

2. ప్రాజెక్ట్ పని: పాఠ్య పుస్తకంలో ప్రతి పాఠం మధ్యలో కొన్ని ప్రాజెక్టులు ఇచ్చారు. వీటితోపాటు స్థానిక వనరులు, అవసరాలను దృష్టిలో ఉంచుకొని ఉపాధ్యాయుడు సొంతంగా కొన్ని ప్రాజెక్ట్‌లు తీసుకోవచ్చు.

ప్రతి ఫార్మేటివ్ కాలంలో ఒక ప్రాజెక్ట్‌ను తప్పనిసరిగా చేయాలి. పాఠంలో ఇచ్చిన కృత్యాలు ప్రాజెక్ట్‌లు కావు. ప్రాజెక్ట్‌లో ఒక సమస్య పరిష్కారం కోసం వేర్వేరు సాధనలు ఉపయోగించి సమాచారాన్ని సేకరించి విశ్లేషించాలి. చివరకు నిర్ధారణకు రావాలి. ప్రాజెక్ట్‌ని వ్యక్తిగత, జట్టు ప్రాజెక్ట్ పనిగా ఇవ్వాలి. ఇంటర్వ్యూ చేయడం, సమాచార సేకరణ, పరిశోధన గ్రంథాలు, రిఫరెన్స్ పుస్తకాలు చదవడం ద్వారా ప్రయోగాలు చేయడం, వస్తువును, నమూనాను తయారు చేయడం కూడా ప్రాజెక్ట్‌లో భాగమే. ప్రాజెక్ట్‌లో రెండు ప్రధానాంశాలుంటాయి. అవి...

1) ప్రాజెక్ట్‌కు సిద్ధం కావడం, నిర్వహించడం.
2) ప్రాజెక్ట్ నివేదిక రాయడం.

కింది అంశాలు ప్రాజెక్ట్ నివేదికలో ఉండాలి.

1) ప్రాజెక్ట్ పేరు/సమస్య/ప్రశ్న
2) లక్ష్యాలు
3) ఎంచుకునే సాధనాలు/అధ్యయనం చేయడం
4) అధ్యయన పద్ధతి
5) విషయ విశ్లేషణ - పట్టికలు
6) ముగింపు 7) ఉపయోగించిన వనరులు
8) కృతజ్ఞతలు

విద్యార్థులు ఉపయోగించిన సాధనాలు, ప్రాజెక్ట్ నిర్వహణ తీరును బట్టి మార్కులు కేటాయిస్తారు. జట్టుగా ప్రాజెక్ట్‌ను నిర్వహించినా వ్యక్తిగతంగా ప్రతి విద్యార్థి మొత్తం నివేదికను ఫార్మేటివ్ నోట్స్‌లో రాయాలి.

3. విద్యార్థి ప్రతిస్పందనలు, ప్రయోగశాల పనులు/రికార్డ్ నిర్వహణ

విజ్ఞాన శాస్త్రాన్ని నేర్చుకోవడంలో ప్రయోగాల నిర్వహణ ముఖ్యమైంది. విద్యార్థులు ప్రయోగశాలలో చేసిన ప్రయోగ విధానాన్ని, సాధించిన ప్రక్రియ నైపుణ్యాలను మదింపు చేయాలి. ఇందుకోసం పరికరాల అమరికలో వారు ప్రదర్శించే నైపుణ్యం, పరిశీలనల నమోదు, ఫలితాల విశ్లేషణ వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుంటారు. అదే విధంగా ప్రయోగాలు చేసిన తర్వాత నివేదిక రూపంలో దాన్ని ఫార్మాట్ మూల్యాంకనం నోట్స్‌లో రాయాలి.

ల్యాబ్ రికార్డ్‌లో ఉండాల్సిన అంశాలు..

ఉద్దేశం, కావాల్సిన పరికరాలు, ప్రయోగ విధానం, పరిశీలనలు/ నమోదు, ఫలితాల విశ్లేషణ, సాధారణీకరణ, తీసుకోవాల్సిన జాగ్రత్తలు ప్రయోగం చేసిన పద్ధతికి 4 మార్కులు, ప్రయోగశాల రికార్డుకు 6 మార్కులు మొత్తంగా పది మార్కులు కేటాయిస్తారు.

4. లఘు పరీక్ష (స్లిప్ టెస్ట్): పాఠాన్ని బోధించిన తర్వాత విషయావగాహన ఏ మేరకు జరిగిందో ఎప్పటికప్పుడు అంచనా వేసుకోవడం కోసం పరీక్షను నిర్వహించాలి. నిర్దేశించిన సమయంలో కాకుండా పరీక్ష అనే భావన కలగకుండా ఏ సమయంలోనైనా పరీక్షను నిర్వహిస్తారు. ఇది సాధారణ యూనిట్ పరీక్ష వంటిది కాదు. ఇది 20 మార్కులకు జరుగుతుంది. దీన్ని కూడా ఫార్మేటివ్ నోట్స్‌లోనే రాయాలి. విద్యా సంవత్సరంలో నాలుగుసార్లు ఈ పరీక్ష నిర్వహిస్తారు.

సంగ్రహణాత్మక మూల్యాంకనం: బోధనాభ్యసన ప్రక్రియల ద్వారా విద్యార్థి నేర్చుకున్న అంశాలను మొత్తంగా మూల్యాంకనం చేయడమే సంగ్రహణాత్మక మూల్యాంకనం. ఏడాదిలో మూడుసార్లు అంటే SA-I, SA-II, SA-III (పబ్లిక్) పరీక్షలు నిర్వహిస్తారు. నిర్దేశిత విద్యా ప్రమాణాల ఆధారంగా వెయిటేజ్‌ను నిర్ణయించి పరీక్షను నిర్వహిస్తారు.

పై ప్రమాణాల ఆధారంగా దీర్ఘ సమాధాన ప్రశ్నలు, లఘు రూప, స్వల్ప సమాధాన, బహుళైచ్ఛిక రూపంలో ప్రశ్నలు వస్తాయి. భాషేతర అంశాలైన గణితం, విజ్ఞానశాస్త్రం, సాంఘిక శాస్త్రంలో ప్రశ్నల స్వరూపం, సంఖ్య ఇదే విధంగా ఉంటుంది. కేవలం 4 మార్కుల ప్రశ్నలకు అంతర్గత చాయిస్ ఉంటుంది. మిగిలిన ప్రశ్నలన్నింటినీ విద్యార్థి తప్పకుండా రాయాలి. చాయిస్ ఉండదు.

సైన్స్‌లో విద్యా ప్రమాణాల వారీగా వెయిటేజ్

విద్యా ప్రమాణాలు	వెయిటేజీ	మార్కులు
విషయావగాహన	40%	16
ప్రశ్నించడం, పరికల్పనలు చేయడం	10%	4
ప్రయోగాలు, క్షేత్ర పరిశీలనలు	15%	6
సమాచార నైపుణ్యాలు	15%	6
బొమ్మలు గీయడం ద్వారా భావ ప్రసారం	10%	4
నిజ జీవిత వినియోగం, ప్రశంస	10%	4

ప్రశ్న రకం	ప్ర. సం.	మార్కులు	మొత్తం
స్వల్ప సమాధానం	4	4	4×4=16
లఘురూపం	5	2	5×2=10
దీర్ఘ సమాధాన ప్రశ్నలు	4	1	4×1=4
బహుళైచ్ఛికం	20	1/2	20×1/2=10

The validity of the GST registration?



K.V. Gnana Kumar
Director,
DBS, Hyderabad



Model Questions

1. The Banking Ombudsman may reject a complaint at any stage if it appears to him that a complaint made to him ____:
   a) If the Compensation sought from the Banking Ombudsman is beyond Rs. 20 lakh
   b) If it requires consideration of elaborate documentary and oral evidence
   c) If the proceedings before the Banking Ombudsman are not appropriate for adjudication of such complaint
   d) If the complaint is without any sufficient cause
   e) All the above
2. Who among the following set up the Credit Guarantee Fund Trust for Micro and Small Enterprises (CGTMSE)?
   a) GOI
   b) Ministry of MSME
   c) SIDBI   d) a & c
   e) Reserve Bank of India
3. Who among the following can issue Commercial Paper(CP)?
   a) Corporates
   b) Primary Dealers
   c) All India Financial Institutions
   d) a, b, & c   e) a & b only
4. As per the latest audited balance sheet, If the tangible net worth of the company is not less than ______ crore, then the corporate would be eligible to issue CP.
   a) 4   b) 3   c) 2
   d) 5   e) None of these
5. Compensation amount not exceeding Rs. _____ lakh to the complainant for mental agony and harassment may be awarded by Banking Ombudsman.
   a) 1   b) 2   c) 3
   d) 5   e) None of these
6. As per the existing Priority Sector guidelines Which of the following categories are there?
   a) Export Credit   b) Agriculture
   c) Social Infrastructure
   d) Renewable Energy
   e) All of these
7. Currency note of Rs. 500 will have ' five bleed lines on left and right in raised print'. Similarly how many bleed lines are there on the left and right in Rs. 2000 currency note?
   a) 3   b) 4   c) 6   d) 7   e) 8
8. Which of the following forms are used for Acknowledgement of registration for GST?
   a) Form GSTR -1
   b) Form GSTR -2
   c) Form GST REG-02
   d) Form GST REG
   e) None of these
9. If the fourth letter in PAN CARD is 'P' then it denotes _____:
   a) Company   b) Firm
   c) Person   d) Trust
   e) HUF
10. The validity of the GST registration certificate is:
    a) One year   b) Two years
    c) Five years
    d) Valid till it is canceled
    e) None of these
11. The Headquarters of TransUnion CIBIL is located in _________ :
    a) Chennai   b) Kolkatta
    c) Mumbai   d) Bengaluru
    e) None of these
12. Net Owned Funds of a Non-Banking Finance Company should be Rs.______ to get the NBFC license from RBI.
    a) 100 Lakh   b) 150 Lakh
    c) 200 Lakh   d) 250 Lakh
    e) None of these
13. In NRE account "R" stands for:
    a) Residential   b) Recoverable
    c) Resident   d) Residual
    e) None of these
14. Bharat Nirman is a four-year business plan embarked by the Government of India for providing rural infrastructure in the areas of:
    a) Irrigation & water supply
    b) Electrification   c) Housing
    d) Telecommunication & connectivity
    e) All the above
15. NIXI stands for:
    a) National & International Exchange of India
    b) National Internet Exchange of India
    c) National Inter Exchange Interest
    d) None of the above
    e) National Industrial Exchange of India

KEY

1) e	2) d	3) d	4) a
5) a	6) e	7) d	8) c
9) c	10) d	11) c	12) c
13) c	14) e	15) b	16) c

గుంటూరు | గురువారం | ఆగస్టు | 31 | 2017 సాక్షి

సమగ్ర విచారణ కొనసాగించడమే లక్ష్యం

రెండవ విడత కొనసాగిన మెజిస్టీరియల్ విచారణ



విచారణ చేపడుతున్న ఆర్డీఓ నరసింహులు

ఫిరంగిపురం : రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం కలిగించిన ఫిరంగిపురం క్వారీ ప్రమాద ఘటనపై బుధవారం రెండవ విడత తహసీల్దారు కార్యాలయంలో ఆర్డీఓ జి.నరసింహులు విచారణ చేపట్టారు. ఈ ఏడాది మే 27న కార్మెల్ కొండపై రాళ్లు జారిపడి ఏడుగురు మృతి చెందాడు. ఈనెల 9న మొదటి విడత విచారణలో ఆరుగురు మృతుల కుటుంబ సభ్యుల నుంచి మొత్తం 13 స్టేట్‌మెంట్లను నమోదు చేశారు. రెండవ విడత విచారణ బుధవారం ఏడవ మృతుడు మండే సాయిరాం కుటుంబ సభ్యులు, వీఆర్ఓ మొత్తం 22 మంది నుంచి స్టేట్‌మెంట్లు నమోదు చేసినట్టు ఆర్డీఓ తెలిపారు. ఇంకా మైనింగ్, పోలీస్, వైద్యుల స్టేట్‌మెంట్లు నమోదు చేయాల్సి వున్నందున మరో రెండు విడతలు విచారణ కొనసాగుతుందని తెలిపారు. ఆ వివరాలను స్థానిక తహసీల్దారు ద్వారా తెలియజేస్తామని చెప్పారు. ఆర్డీఓతో పాటు స్పెషల్ తహసీల్దారు సుబ్రమణ్యం, వేమూరు తహసీల్దారు ఎ.కోటిరెడ్డి, తహసీల్దారు జగన్నాధం పార్ధసారధి ఉన్నారు.

జీఎస్‌టీతో అన్ని వర్గాలకు మేలు

గుంటూరు ఈస్ట్: ఏకీకృత పన్నుల విధానం(జీఎస్‌టీ) అమలు ద్వారా అన్నివర్గాల ప్రజలకు మేలు కలుగుతుందని సెంట్రల్ ట్యాక్స్ అడిషనల్ కమిషనర్ వి.నాగేంద్రరావు తెలిపారు. నగరంలోని అరండల్‌పేటలో బుధవారం ఓ హోటల్‌లో ఏపీఎస్‌పీడీసీఎల్ విద్యుత్ కాంట్రాక్టర్స్ వెల్‌ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అవేర్‌నెస్ అండ్ ఔట్‌రీచ్ ప్రోగ్రాం ఆన్ గూడ్స్ సర్వీస్ ట్యాక్స్ అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. సదస్సుకు సంఘ రాష్ట్ర అధ్యక్షుడు వి.నారాయణరెడ్డి అధ్యక్షత వహించారు. నాగేంద్రరావు మాట్లాడుతూ రూ.20 లక్షల వ్యాపార పరిధి దాటిన ప్రతి ఒక్కరూ జీఎస్‌టీ లైసెన్సు తీసుకోవాలని, ప్రభుత్వ పనులు చేసే కాంట్రాక్టర్లు టీడీఎస్ పన్ను చెల్లించాల్సింటుందన్నారు. డివిజన్ స్థాయిలో సేవాకేంద్రాలు ఏర్పాటుచేశామని వాటి ద్వారా కావలసిన సమాచారాన్ని నేరుగా లేదా ఫోన్ ద్వారా పొందవచ్చని చెప్పారు. కార్యక్రమంలో సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆనంద్‌రావు, జిల్లా అధ్యక్షుడు సుధీర్ బాబు, ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ ,కె.దుర్గాప్రసాద్, షేక్ రజక్ , 8 జిల్లాల నుంచి కాంట్రాక్టర్లు ,వారి ప్రతినిధులు పాల్గొన్నారు.

మెట్రో మాయ..!



అరచేతిలో వైకుంఠం చూపించడంలో రాష్ట్ర ప్రభుత్వాధినేత దిట్ట... విజయవాడకు మెట్రో రైలు వచ్చేస్తుందంటూ ఊదరగొట్టారు. ఇంతవరకు అతీగతీ లేదు. ఇప్పుడు మీడియం బదులు లైట్ మెట్రో అంటూ కొత్తగా ప్రతిపాదించడంతో మెట్రో కథ మళ్లీ మొదటికొచ్చింది. దీనికి అనుమతులు లభించేటప్పటికి మరో ఏడాదిన్నర పడుతుంది. ఈలోగా ఎన్నికలొస్తాయి... ఇదీ కథ...

- మొదటికి వచ్చిన మెట్రో ఏర్పాట్లు
- డీపీఆర్, టెండర్లకు మరో ఏడాదిన్నర వ్యవధి
- రెండు కాదు నాలుగు లైన్లట!
- కేంద్ర అనుమతులు లభించేనా?
- ఈలోగానే ఎన్నికలు రెడీ

సాక్షి, విజయవాడ :

రాష్ట్ర ప్రభుత్వం నగరంలో ఎంతో ఆర్భాటంగా ప్రారంభించి మెట్రో రైలు ప్రాజెక్టు ముందుకు మూడు వెనక్కు ఆరు అన్న చందంగా సాగుతోంది. మెట్రో పేరుతో వేలాది రూపాయలు ఖర్చు చేసి మంత్రి నారాయణ, అధికారులు విదేశీ పర్యటనలు చేయడం మినహా గత రెండేళ్లలో జరిగిన పనులు మాత్రం శూన్యం. మెట్రో పేరుతో ప్రజల్ని మాయ చేయడం, భూములు తీసుకుంటామంటూ హడావుడి చేయడం తప్ప ఈ ప్రాజెక్టుకు సరైన దారీ, తెన్నూ కనపడడం లేదు.

మళ్లీ మొదటికొచ్చిన కథ

ఢిల్లీ మెట్రో రైల్ కార్పొరేషన్ (డీఎంఆర్‌సీ) అధికారులు సమగ్ర నివేదిక (డీపీఆర్)ను తయారు చేసి మెట్రో ప్రాజెక్టును టెండర్ల దశ వరకు తీసుకువచ్చారు. మరోవైపు రెవెన్యూ అధికారులు భూసేకరణకు సిద్ధమయ్యారు. ఈ సమయంలో డీఎంఆర్‌సీ ప్రతిపాదించిన మీడియం మెట్రోను ప్రభుత్వం పక్కన పెట్టి లైట్ మెట్రోపై ప్రభుత్వం ఆసక్తి కనపరిచింది. దీంతో ప్రాజెక్టు కథ మళ్లీ మొదటికి వచ్చింది. ఇప్పుడు లైట్ మెట్రోకు డీపీఆర్ తయారీకి తిరిగి టెండర్లు పిలిచారు. తొలుత ప్రతిపాదించిన రెండు కారిడార్లను మూడుగా మార్చారు. ఇప్పుడు నాలుగు కారిడార్లు అంటూ మరొక ప్రతిపాదన తెరపైకి తెస్తున్నారు. నాలుగు కారిడార్లలో లైట్ మెట్రో రైలు ప్రాజెక్టు ఏర్పాటుకు కావాల్సిన డీపీఆర్‌లు తయారు చేయాల్సి ఉంది.ఈ డీపీఆర్‌కు రాష్ట్ర ప్రభుత్వం అనుమతి ఇచ్చిన తరువాత కేంద్ర ప్రభుత్వం అనుమతులు తీసుకోవాలి. ఆ తర్వాత టెండర్లు పిలవడం, భూసేకరణ చేయడం పూర్తయితే అప్పుడు లైట్ మెట్రో ప్రాజెక్టుకు శంకుస్థాపన జరుగుతుంది.

ఎన్నికల వరకు నాన్చుడే!

ప్లాన్లు తయారీ, టెండర్లు పేరుతో 2019 వరకు మెట్రో ప్రాజెక్టును నాన్చే ధోరణే ప్రభుత్వానికి కనపడుతోంది. గతంలో ఒకసారి డీపీఆర్ తయారు చేసి టెండర్ల దశకు చేరడానికి సుమారు 18 నెలలు వ్యవధి పట్టింది. ఇప్పుడు అందులో కనీసం సగం సమయమైనా పట్టవచ్చు. ఆ తరువాత భూసేకరణ, టెండర్ల ప్రక్రియ పూర్తయ్యేసరికి వచ్చే ఏడాది డిసెంబర్ దాటిపోతుందని అధికారులు అంచనాలు వేస్తున్నారు. 2019 జనవరి నుంచి రాష్ట్రమంతా ఎన్నికల ఫీవర్ ప్రారంభం అవుతుంది. దీంతో మెట్రో ప్రాజెక్టు పక్కన పెట్టేందుకు ప్రభుత్వానికి అవకాశం వస్తుంది.

కేంద్ర అనుమతులు వచ్చేనా?

లైట్ మెట్రో రైలు హర్యానాలోని గుర్‌గావ్‌లో కేవలం ఆరు కి.మీ మాత్రమే ఉంది. మరెక్కడా లైట్ మెట్రో లేదు. కేవలం మన రాష్ట్ర ప్రభుత్వం మాత్రమే లైట్‌మెట్రో రైలుపై ఆసక్తి చూపిస్తోంది. విజయవాడ నగరమంతా లైట్ మెట్రో రైలు ఏర్పాటు చేయాలంటే కచ్చితంగా దీనిపై కేంద్ర ప్రభుత్వ అనుమతులు కావాల్సి వస్తుంది. ముఖ్యంగా పబ్లిక్ ఇన్వెస్ట్‌మెంట్ బోర్డు (పీబీఐ) అనుమతులు అవసరం. త్రివేండ్రం, క్యాలికట్‌లలో 2014లోనే లైట్ మెట్రోకు సమగ్ర నివేదికలు తయారైనా ఇప్పటివరకు పబ్లిక్ ఇన్వెస్ట్‌మెంట్ బోర్డు (పీబీఐ) అనుమతులు రాలేదు. మీడియం మెట్రో మన దేశంలో అనేక నగరాల్లో ఏర్పాటు చేస్తున్నందున కమిషనర్ ఆఫ్ మెట్రో రైల్ సేఫ్టీ అనుమతులు సులభంగా లభిస్తున్నాయి. లైట్ మెట్రో మన రాష్ట్రంలోనే పెద్ద ఎత్తున ఏర్పాటుచేస్తున్నందున రైల్ సేఫ్టీ అనుమతులు రావడంలో ఇబ్బందులు ఎదురుకావచ్చు. ముఖ్యంగా లైట్‌మెట్రో రైలు బోగీలు, విడి పరికరాలు విదేశాల నుంచి దిగుమతి చేసుకోవాలి. అందువల్ల దీనికి కేంద్ర ఎంతమేరకు అనుమతి ఇస్తుందనేది అనుమానమే!

చిలకలూరిపేట విద్యార్థికి గిన్నిస్‌లో స్థానం



ప్రపంచంలోనే పొడవైన మఫ్లర్, ఇన్‌సెట్‌లో ఉల్‌తో స్కార్ఫ్ తయారు చేస్తున్న విద్యార్థి షేక్ నయీమ్



షేక్ నయీమ్ పేరున అందిన గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ ధ్రువీకరణ పత్రం

చిలకలూరిపేట: ప్రపంచ శాంతి కోసం చేయి, చేయి కలుపుదాం... అనే లక్ష్యంతో 70 మంది విద్యార్థుల బృందం రూపొందించిన ప్రపంచంలోనే పొడవైన ఉలెన్ స్కార్ఫ్ (మఫ్లర్) కు గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్‌లో స్థానం లభించింది. ఈ 70 మంది బృందంలో చిలకలూరిపేట సుభానినగర్‌లో నివాసం ఉండే వైఎస్సార్‌సీపీ మైనార్టీ నాయకుడు స్పెడ్స్ కరిముల్లా కుమారుడు షేక్ నయీమ్ ఉండడం విశేషం. నయీమ్ ప్రస్తుతం చెన్నైలోని హిందుస్తాన్ యూనివర్సిటీలో ఫ్యాషన్ డిజైనింగ్ కోర్సు ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడు. చెన్నైలోని వివిధ కళాశాలల్లో చదివే విద్యార్థులు ప్రపంచంలోనే పొడవైన మఫ్లర్‌ను రూపొందించాలని నిర్ణయించారు. బృందంలో ఎక్కువమంది విద్యార్థినులు ఉండడంతో ఈ బృందానికి మదర్ ఇండియాస్ క్రొచెట్ క్వీన్స్ అనే పేరు నమోదు చేయించారు. ఈ బృందం సభ్యులు తమ సొంత నిధులు వెచ్చించి, రెండు నెలల పాటు కష్టించి 14.089 కిలోమీటర్లు (46,223 అడుగుల 9 అంగుళాలు) పొడవైన మఫ్లర్‌ను రూపొందించారు. ఈ ఏడాది మే 21వ తేదీన చెన్నైలోని ఎంఎన్ఎం జైన్ ఇంజినీరింగ్ కళాశాల ప్రాంగణంలో తాము రూపొందించిన ప్రపంచంలోనే పొడవైన మఫ్లర్‌ను గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ బృందం ముందు ప్రదర్శించారు. ఈ రికార్డును ఆమోదించిన గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ సంస్థ నుంచి ఇటీవల ఈ 70 మంది బృందం సభ్యులకు రికార్డు తాలూకు ధ్రువీకరణ పత్రాలు లభించాయి. ధ్రువీకరణ పత్రం అందుకున్న విద్యార్థి నయీమ్ మాట్లాడుతూ ఐక్యతే లక్ష్యంగా ప్రపంచ శాంతి కోసం తయారు చేసిన అతిపెద్ద స్కార్ఫ్‌ను చలితో బాధపడే అనాధలు, కాన్సర్ పేషెంట్లు వంటి వారికి అందజేయాలని కోరినట్టు తెలిపారు.

8 రైళ్లలో అదనపు కోచ్‌ల కేటాయింపు

లక్ష్మీపురం(గుంటూరు) : గుంటూరు రైల్వే డివిజన్ పరిధిలోని ప్రయాణికుల సౌకర్యార్థం అదనపు బోగీలను కేటాయించినట్టు డివిజనల్ సీనియర్ డీసీఎం ఉమామహేశ్వరరావు మంగళవారం తెలిపారు. రైలు నంబర్ 12747–12748 గుంటూరు–వికారాబాద్–గుంటూరు పల్నాడు ఎక్స్‌ప్రెస్‌కు ప్రత్యేక కోచ్‌లను ఏర్పాటు చేశామని తెలిపారు. పల్నాడు ఎక్స్‌ప్రెస్‌కు ఒక అదనపు ఏసీ ఛైర్ కార్ కోచ్‌ను సెప్టెంబర్ 1నుంచి 30వ తేదీ వరకు కేటాయించినట్టు తెలియజేశారు. రైలు నంబర్ 17256–17255 హైదరాబాద్–నరసాపూర్,హైదరాబాద్ ఎక్స్‌ప్రెస్‌కు ఒక త్రీ టైర్ ఏసీ కోచ్ సెప్టెంబర్ 1వ తేదీ నుంచి 30వ తేదీవరకు, నరసాపూర్ ఎక్స్‌ప్రెస్‌కు సెప్టెంబర్ 2 నుంచి 30వ తేదీ వరకు కేటాయించినట్టు చెప్పారు. రైలు నంబర్ 17230–17229 హైదరాబాద్–త్రివేండ్రం, హైదరాబాద్ శబరి ఎక్స్‌ప్రెస్‌కు ఒక అదనపు త్రీ టైర్ ఏసీ కోచ్‌ను హైదరాబాద్ నుంచి అయితే సెప్టెంబర్ 3 నుంచి, 2 అక్టోబర్ వరకు, త్రివేండ్రం నుంచి బయలుదేరు శబరి ఎక్స్‌ప్రెస్‌కు సెప్టెంబర్ 5 నుంచి అక్టోబర్4 వరకు కేటాయిస్తున్నట్టు తెలిపారు. రైలు నంబర్ 17221–17222 కాకినాడ పోర్ట్–లోకమాన్య తిలక్ టెర్మినస్, కాకినాడ పోర్ట్ వారాంతపు ఎక్స్‌ప్రెస్‌కు ఒక అదనపు త్రీ టైర్ ఏసీ కోచ్‌ను కాకినాడ నుంచి సెప్టెంబర్ 2 నుంచి 30వ తేదీ వరకు, లోకమాన్యతిలక్ టెర్మినస్‌కు సెప్టెంబర్3 నుంచి అక్టోబర్ 1వ తేదీ వరకు కేటాయించినట్టు తెలిపారు.

రైళ్లలో భోజన వసతిని పరిశీలించిన ఏసీఎంలు

లక్ష్మీపురం(విజయవాడ) : స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా గుంటూరు రైల్వే డివిజనల్ మేనేజర్ వి.జీ భూమా ఆదేశాల మేరకు పలు రైళ్లలో వంటశాలలను, వంటల్లో నాణ్యత ఉన్నదో లేదో పరిశీలించినట్టు గుంటూరు రైల్వే డివిజన్ ఏసీఎమ్‌లు సత్యానంద్, అలీఖాన్ తెలిపారు. గుంటూరు నుంచి మంగళవారం బయలు దేరిన నరసాపూర్, ప్రశాంతి ఎక్స్‌ప్రెస్ రైళ్లలో భోజనశాలను, భోజనాన్ని వారు పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి రైలులో ప్రయాణికులు కూడా తమ సొంత రైలుగా భావించి పరిశుభ్రంగా ఉంచాలని కోరారు. మద్యం, గుట్కాలు, తినుబండరాలను రైలులో, రైలు పట్టాలపై వెయ్యడం వంటివి చెయ్యరాదని సూచించారు. ప్రతి రైలులో పారిశుధ్యం సక్రమంగా లేని పక్షంలో అదే రైలులో ఉన్న టోల్ ఫ్రీ నంబర్‌కు గాని, టీ.సికి తెలియజేయాల్సిందిగా సూచించారు. అనంతరం పలువురు ప్రయాణికులతో భోజన వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు.

గుర్తించండి

raft
hike
kiwi
branch
sweater
teacher
lolipop
log



b	p	b	i	h	t	h	b	b
r	g	r	k	w	n	i	w	r
e	l	a	z	m	f	k	j	a
h	o	n	a	v	o	e	o	f
c	g	c	p	b	n	u	p	t
a	v	h	j	g	q	z	t	u
e	c	n	z	t	i	w	i	k
t	r	e	t	a	e	w	s	t
i	l	o	l	i	p	o	p	j

పైన ఇచ్చిన బొమ్మల పేర్లు పజిల్‌లో ఎక్కడ ఉన్నాయో గుర్తించండి

దారి కనుక్కోండి

తన స్నేహితులతో కలిసి వచ్చిన వంకాయ తప్పిపోయింది. తన స్నేహితుల వెళ్లడానికి దారి చూపిస్తారా?



నాన్నా చెప్పవా?

పెంగ్విన్లు సముద్రంలో ఎలా ఉండగలుగుతాయి?




మన భూగోళం మీద, మంచుతో నిండిన అంటార్కిటికా ప్రాంతంలో నివసించే పెంగ్విన్లు అద్భుతమైన డైవర్లనీ, గజఈతగాళ్ళనీ వర్ణించ వచ్చు. ఇవి సముద్రంలో 500 మీటర్ల లోతు దాకా వెళ్లడమే కాకుండా, పైకి రాకుండా సుమారు 15 నిమిషాల దాకా నీటిలోపల ఉండ గల్గుతాయి. ఇందుకు ఒక ముఖ్య కారణమే ఉంది లెండి.

పెంగ్విన్ల శరీర ఉష్ణోగ్రత సాధారణంగా 38 డిగ్రీల సెల్సియస్ వుంటుంది. అయితే ఇవి సముద్రం లోపలికి దిగాక వాటి ఉష్ణోగ్రత 11 డిగ్రీలకు పడిపోతుంది. దాంతో వాటి శరీరం లోపలి కణజాలాలన్నీ తమ తమ జీవన చర్యల వేగాన్ని తగ్గిస్తాయి. అంటే వాటికి అవసరమైన ఆమ్లజని వేగాన్ని తగ్గిస్తాయి. అంటే వాటికి ఆవసరమైన ఆక్సిజన్ కూడా గణనీయంగా తగ్గిపోతుందన్నమాట. ఈ కారణంగా అవి అంతకు ముందు పీల్చుకున్న గాలిలోని ఆక్సిజన్ సాయంతో సుమారు 15 నిమిషాల దాకా నీటి లోపల ఉండగల్గుతాయి.


ఒకవేళ సముద్రం లోపలికి వెళ్ళాక వాటి శరీర ఉష్ణోగ్రత పడిపోయి తద్వారా జీవన చర్యలు మందగించకుండా ఉన్నట్లయితే పెంగ్విన్లు అంతసేపు నీటిలో ఉండటం అసాధ్యమవు తుంది. ఎందుకంటే వాటి శరీరానికి.... పావుగంట సేపు బతికేందుకు కావలసిన ఆక్సిజన్‌ని తమలో నిలుపుకోగలిగే సామర్థ్యం వుండదు.

కింది రెండు బొమ్మల మధ్య ఉన్న 8 తేడాలను గుర్తించండి



నీడను గుర్తించండి

పక్కన ఇచ్చిన 5 నీడల్లో ఈ జంతువు అసలు నీడ ఏదో గుర్తించండి



కనుక్కోండి



ఔనా!


డచ్ దేశస్థులు ఏడాదికి సగటున వెయ్యి కిలోమీటర్లు ప్రయాణిస్తారు




ప్రపంచ దేశాలతో పోల్చినపుడు చైనాలో ఉరిశిక్షలు 4 రెట్లు అధికం



కింద ఇచ్చిన బొమ్మను పక్కన ఉన్న ఖాళీ గళ్లలో గీసి రంగులు వేయండి



రంగులు వేయండి



- పునరావాస కేంద్రాల్లో నిర్మించని దేవాలయాలు
- పూజలకు కిలోమీటర్ల దూరం వెళ్లాల్సిన పరిస్థితి
- నిధులున్నా నిర్మించని ఎండోమెంట్ అధికారులు
- బాల ఆలయాలకే పరిమితమైన దేవతల విగ్రహాలు



పునరావాస కేంద్రాల్లో దేవతల విగ్రహాలు ఉన్న బాల ఆలయాలు

పాపం.. దేవుళ్లకూ దిక్కులేదు..!

బెల్లంకొండ : పులిచింతల ప్రాజెక్టు నిర్మాణం కోసం ముంపు గ్రామాల్లోని ప్రజలు తమ సర్వాన్ని విడిచి పునరావాస కేంద్రాలకు తరలివెళ్లారు. ఆ కేంద్రాల్లో ప్రభుత్వం ఇళ్లను కూడా నిర్మించుకున్నారు. వారిలో 30 శాతం మంది నిర్వాసితులు ఇళ్ల నిర్మాణాలు పూర్తి కాక, బిల్లులు మంజూరు కాక తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ఇదిలావుండగా ఈ ప్రాజెక్టు కోసం ముంపు గ్రామాలలో దేవతామూర్తులు కూడా వారి వైభవోపేతమైన దేవాలయాలను విడిచి, ప్రస్తుతం కేవలం బాల ఆలయాల్లోని నివాసం ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది. మండలంలోని ముంపు గ్రామాల్లో కొన్ని గ్రామాల నిర్వాసితులకు మాచాయపాలెం పునరావాస కేంద్రాన్ని ఏర్పాటు చేశారు.ఈ కేంద్రంలోనే ముంపు గ్రామాల్లో గల ప్రసిద్ధ ఆలయాలన్నీ ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం స్థలాలను కేటాయించింది. పునరావాస కేంద్రం ఏర్పాటుచేసి ఆరేళ్లు అవుతున్నప్పటికీ ఈ ప్రాంతంలో దేవాలయాల నిర్మాణ పనులు ఇప్పటికీ మొదలు కాలేదు. దీంతో పులిచింతల నిర్వాసితులు దేవాలయాలు నిర్మించాలని కోరుతున్నారు. ఈ పునరావాస కేంద్రంలో 690 గృహాలు నిర్మించుకునేందుకు ప్రభుత్వం స్థలం కేటాయించింది. వారిలో 580 గృహాల వరకూ నిర్మించుకుని నివాసముంటున్నారు. మిగిలిన 110 గృహాలు వివిధ దశల్లో నిర్మాణంలో ఉన్నాయి. ఇక్కడ దేవాలయాలు నిర్మించుకునేందుకు స్థలాన్ని కూడా ప్రభుత్వం కేటాయించింది.

ఆలయాల తరలింపు ఈ కేంద్రాల్లోనే...

ముంపు గ్రామాల్లో మొత్తం 25 ఆలయాలు ఉన్నట్టు అధికారులు గుర్తించి, పునరావాస కేంద్రాలలో ఏ స్థానంలో ఏ ఆలయాలను ఏర్పాటు చేయాలో నిర్ణయించారు.గత ఏడాది ఆగస్టు 9న శైవ ఆలయాలు, 11న వైష్ణవ ఆలయాలలోని విగ్రహాలకు ప్రత్యేక పూజలు చేసి, 12వ తేదీన ఆయా పునరావాస కేంద్రాలకు తరలించారు.కోళ్లూరులోని ప్రసిద్ధ దేవస్థానమైన కోళ్లూరు శ్రీప్రసన్నాంజనేయ స్వామి దేవాలయం బెల్లంకొండ క్రాస్ రోడ్డుకు, శ్రీసోమేశ్వర స్వామి ఆలయం రాజుపాలెం కేంద్రానికి, శ్రీ విశ్వేశ్వర, వినాయక స్వామి దేవాలయాలు చిగురుపాడు కేంద్రానికి, రామలింగేశ్వర, వేణుగోపాల స్వామి, ఎమ్మాజీగూడెంలోని ఆంజనేయ ఆలయం కొండమోడు కేంద్రానికి, చిట్యాల గ్రామంలోని శ్రీఆంజనేయ, అంకమ్మ తల్లి, మద్దిరావమ్మ, రామాలయాలు,చిట్యాల తండాలోని అభయాంజనేయ,బోధనం గ్రామంలోని శివాలయం మాచాయపాలెం కేంద్రానికి, పులిచింతలోని కోదండరామ, శివాలయం రెడ్డిగూడెం కేంద్రానికి ప్రసన్నాంజనేయ స్వామి, ఎమ్మాజీగూడెంలోని రామాలయం, మహాలక్ష్మీ అమ్మవారి ఆలయం, కామేపల్లిలోని వరద వేణుగోపాల, రామలింగేశ్వర, ముత్యాలమ్మ, రామాలయాలు, కరాలపాడు కేంద్రానికి, బోధనంలోని రామలింగేశ్వర, ఆంజనేయ, గంగమ్మ తల్లి ఆలయాలు చౌటపాపాయపాలెం కేంద్రానికి, కేతవరం లక్ష్మీ నరసింహస్వామి ఆలయం సమీపంలోని కొండ మీదకు తరలించారు. అయితే నిధులున్నప్పటికీ స్థలం సిద్ధంగా ఉన్నప్పటికీ నిర్మించేందుకు ఎండోమెంట్ అధికారులు ముందుకు రావడంలేదని పునరావాస కేంద్ర నివాసితులు ఆరోపిస్తున్నారు. ప్రస్తుతం పునరావాస కేంద్రంలో రెండు రేకుల గదులను నిర్మించి వాటిలో దేవతా విగ్రహాలను ఉంచారు.

ప్రతిపాదనలు పంపాం

ఈ విషయంపై బెల్లంకొండ ఎండోమెంట్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ టి.లక్ష్మణరావును సాక్షి వివరణ కోరగా అన్ని పునరావాస కేంద్రాల్లో గల దేవతామూర్తులకు ఆలయాలను నిర్మించేందుకు రూ.11 కోట్ల నిధుల కోసం ప్రతిపాదనలు పంపినట్టు తెలిపారు. దేవాలయాలను నిర్మించేందుకు అనుమతుల కోసం జిల్లా కలెక్టర్ కార్యాలయానికి పంపించామని, అక్కడి నుంచి ఆర్ ఆర్ కేంద్రం కార్యాలయానికి పంపించారన్నారు. అక్కడి నుంచి నిధులు మంజూరై వస్తే దేవాలయాలను నిర్మించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని ఈవో చెప్పారు.–టి.లక్ష్మణరావు, ఎండోమెంట్ ఈవో

5లోగా పరిష్కరించకుంటే కేఈ ఇంటి ముట్టడి

ఏపీ గ్రామ రెవెన్యూ సేవకుల సంఘం



గాంధీనగర్ (విజయవాడ సెంట్రల్) : ప్రభుత్వం స్పందించి తమ డిమాండ్లను సెప్టెంబర్ 5వ తేదీ లోగా పరిష్కరించకపోతే రెవెన్యూ శాఖ మంత్రి కె.ఇ.కృష్ణమూర్తి ఇంటిని ముట్టడిస్తామని ఏపీ గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం ప్రధాన కార్యదర్శి ఎం.బాలకాశి హెచ్చరించారు. వేతనాలు పెంచాలని, 010 పద్దుద్వారా వేతనాలు చెల్లించాలని కోరుతూ విజయవాడలోని ధర్నాచౌక్‌లో గ్రామసహాయకులు చేపట్టిన రిలేనిరాహార దీక్షలు ఏడో రోజైన బుధవారం కూడా కొనసాగాయి. శిబిరంలో బాలకాశి మాట్లాడుతూ గ్రామ రెవెన్యూ సహాయకులకు రూ.18 వేల వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం ఇస్తున్న రూ.6,400 వేతనం చాలక, వీఆర్ఏలు అర్ధాకలితో అలమటిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. పీడీఎఫ్ ఎమ్మెల్సీ బొడ్డు నాగేశ్వరరావు వీఆర్ఏల దీక్షలకు మద్దతు పలికారు. రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 27 వేల మంది వీఆర్ఏలు చాలీచాలని వేతనాలతో పనిచేస్తున్నారన్నాని, వారి సమస్యలపై శాసనమండలిలో చర్చించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామన్నారు. వీఆర్ఏలు చేపట్టే ఎటువంటి ఆందోళనకైనా తమ మద్దతు ఉంటుందన్నారు. శిబిరంలో 7వ రోజు గుంటూరు జిల్లాకు చెందిన వీఆర్ఏలు రిలే దీక్షలో పాల్గొన్నారు. శిబిరంలో సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ పెద్దన్న, ఉపాధ్యక్షుడు ప్రభాకరరావు, రోశయ్య, సంగయ్య, పోలేషు, వెంకటరత్నం పాల్గొన్నారు.

పోస్ట్ బీఎస్సీ నర్సింగ్ కోర్సులో మేల్ జీఎన్ఎంలకు అవకాశం ఇవ్వాలి



లబ్బీపేట(విజయవాడ తూర్పు) : జనరల్ నర్సింగ్ అండ్ మిడ్‌వైఫరీ(జీఎన్ఎం) కోర్సు చేసిన మగవారికి సైతం పోస్ట్ బీఎస్సీ నర్సింగ్ కోర్సులో ప్రవేశం కల్పించాలని మేల్ నర్సెస్ అసోసియేషన్ డిమాండ్ చేసింది. ఈ మేరకు బుధవారం ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వ విద్యాలయం రిజిస్ట్రార్ డాక్టర్ అప్పలనాయుడు, రాష్ట్ర వైద్య విద్యా సంచాలకుడు డాక్టర్ సుబ్బారావును కలిసి వినతిపత్రం అందచేశారు. ఈ ఏడాది 2017–18 అడ్మిషన్స్‌లోనే మేల్ జీఎన్ఎం చేసిన వారికి పోస్ట్ బీఎస్సీ నర్సింగ్‌లో ప్రవేశాలకు అనుమతి ఇవ్వాలని వారు కోరారు. ఈ సందర్భంగా అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఎస్.రమేష్ కుమార్ మాట్లాడుతూ జీఎన్ఎం మూడున్నర ఏళ్ల కోర్సులో చేరేందుకు మేల్, ఫీమేల్ అనే భేదం లేదన్నారు. పోస్ట్ బీఎస్సీ నర్సింగ్ కోర్సుల్లో కేవలం ఫీమేల్స్ మాత్రమే అర్హులని అనడం సమంజసం కాదన్నారు. ప్రస్తుతం జీఎన్ఎంతో పాటు, బీఎస్సీ నర్సింగ్, ఎమ్మెస్సీ నర్సింగ్‌లో మేల్స్‌కు అవకాశం ఇచ్చినట్టే పోస్ట్ బీఎస్సీ నర్సింగ్‌లో సైతం ప్రవేశాలు కల్పించాలని వారు యూనివర్సిటీ రిజిస్ట్రార్, డీఎంఈలను అసోసియేషన్ సభ్యులు రవి, రాజేష్, హరీష్, రఘు తదితరులు కోరారు.

ఎయిర్‌పోర్టులో జ్యోతిసురేఖకు ఘనస్వాగతం

గన్నవరం : విలువిద్యలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి అర్జున అవార్డును అందుకున్న విజయవాడకు చెందిన వెన్నం జ్యోతిసురేఖకు బుధవారం గన్నవరం విమానాశ్రయంలో ఘనస్వాగతం లభించింది. రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ చేతుల మీదుగా జాతీయ క్రీడా పురస్కారం అందుకున్న తర్వాత ఆమె న్యూఢిల్లీ నుంచి విమానంలో ఉదయం ఇక్కడకు చేరుకున్నారు. ఎయిర్‌పోర్టు న్యూ టెర్మినల్ ఆవరణలో భారీగా తరలివచ్చిన ప్రజాప్రతినిధులు, క్రీడా సంఘాల ప్రతినిధులు, విద్యార్థులు ఆమెకు అపూర్వ స్వాగతం పలికారు. జ్యోతిసురేఖకు స్వాగతం పలికిన వారిలో ఎంపీ గోకరాజు గంగరాజు, విజయవాడ నగర మేయర్ కోనేరు శ్రీధర్, టీడీపీ అర్బన్ ప్రధాన కార్యదర్శి పట్టాభి, సురేఖ తండ్రి సురేంద్ర, కేఎల్‌యూ యూనివర్సిటీ ప్రొఫెసర్‌లు హరిబుల్‌ఖాన్, హరికిషోర్, కమలేష్, ఎయిర్‌పోర్టు ఏసీపీ రాజీవ్‌కుమార్, కేఎల్‌యూ విద్యార్థులు ఉన్నారు.

ఎంతో సంతోషంగా ఉంది : జ్యోతి సురేఖ

ప్రతిష్టాత్మకమైన అర్జున అవార్డును అందుకోవడం ఎంతో సంతోషంగా ఉందని జ్యోతి సురేఖ అన్నారు. తల్లిదండ్రులు, ఆర్చరీ అసోసియేషన్ ప్రోత్సాహం కారణంగానే ఈ ఘనత సాధించగలిగానని తెలిపారు. అర్జున అవార్డును అందుకోవడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్టు చెప్పారు. ఈ అవార్డు తనతో పాటు రాష్ట్రానికి లభించిన కానుకగా పేర్కొన్నారు. ఎంపీ గోకరాజు గంగరాజు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తరపున గురువారం ఆమెను సీఎం చంద్రబాబునాయుడు చేతుల మీదుగా సత్కరించనున్నట్టు తెలిపారు.


అర్జున అవార్డు గ్రహీత జ్యోతిసురేఖతో యూనివర్సిటీ అధికారులు, విద్యార్థినీ విద్యార్థులు

కేఎల్‌యూ సహకారం మరువలేనిది

వడ్డేశ్వరం (తాడేపల్లి రూరల్): విలువిద్య పోటీల్లో అంతర్జాతీయ స్థాయిలో రాణించడంతోపాటు అత్యంత ప్రతిష్టాత్మకమైన ''అర్జున''అవార్డు సాధించే స్థాయికి చేరుకోవడానికి కె.ఎల్.యూనివర్సిటీ అందిస్తున్న సహకారం మరువలేనిదని వెన్నెం జ్యోతిసురేఖ ఆనందం వ్యక్తం చేశారు. కె.ఎల్.యూనివర్సిటీ ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో ఆమె మాట్లాడుతూ క్రీడా పరికరాల సామగ్రి కొనుగోలుకు కె.ఎల్.యూనివర్సిటీ ఎంతగానో సహకరించిందని తెలిపారు. కె.ఎల్.యూనివర్సిటీ ఉపాధ్యక్షుడు కోనేరు రాజాహరీన్ , ఉపకులపతి ఎల్.ఎస్.ఎస్.రెడ్డి, రిజిస్ట్రార్ డాక్టర్ టి.ఉమామహేశ్వరరావు తదితరులు పాలొన్నారు.

కొలను భారతి సరస్వతీ ఆలయాన్ని పునరుద్ధరించాలి

స్వామి శివానందలహరి

రామవరప్పాడు : కర్నూలు జిల్లా శివపురం గ్రామంలో ఉన్న కొలను భారతి సరస్వతీ ఆలయాన్ని పునరుద్ధరించాలని శ్రీ అరుణాచల ఆశ్రమం పీఠాధిపతి స్వామి శివానందలహరి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు విన్నవించారు. గుంటూరు జిల్లా ఉండవల్లిలోని ముఖ్యమంత్రి నివాసంలో బుధవారం ఆయన్ను కలిసి ఈ మేరకు వినతిపత్రం సమర్పించారు. అనంతరం శత చండీయాగం పూర్ణాహుతి ప్రసాదాన్ని చంద్రబాబు నాయుడుకు అందజేశారు. ఈ సందర్భంగా ప్రసాదంపాడులోని అమ్మవారి పీఠం వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో శివానందలహరి స్వామి మాట్లాడుతూ కర్నూలు జిల్లాలోని సరస్వతీ ఆలయాన్ని పురరుద్ధరించి రాష్ట్రానికి సరస్వతీ పీఠంగా తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రిని కోరామని తెలిపారు. భద్రాచలం కోదండ రామాలయానికి దీటుగా ఒంటిమిట్టను ఎలా తీర్చిదిద్దుతున్నారో అలాగే తెలంగాణలోని బాసర ఆలయానికి దీటుగా కొలను భారతి సరస్వతీ ఆలయాన్ని తీర్చిదిద్దాలని కోరామన్నారు. నవ్యాంధ్ర అభివృద్ధి నిమిత్తం ఈనెల 23 నుంచి 28 వరకూ తిరుపతిలోని శిల్పారామంలో చేపట్టిన శత చండీయాగం దిగ్విజయంగా ముగిసిందని తెలిపారు. ఆరు రోజుల పాటు ఎంతో నిష్టగా జరిగిన ఈ చండీయాగంలో సుమారు వెయ్యి మంది జంటలు పాల్గొన్నాయన్నారు. గతంలో కృష్ణా పుష్కరాల సందర్భంగా విజయవాడ రూరల్ మండలం నిడమానూరులో యాగాలు నిర్వహించామని చెప్పారు. త్వరలో కొలను భారతి సరస్వతీ ఆలయం వద్ద కూడా యాగాలు నిర్వహించడానికి సన్నాహాలు చేస్తున్నట్లు వివరించారు. సమావేశంలో చిత్తూరు జిల్లాకు చెందిన సుధారాణి ఫౌండేషన్ ఛైర్మన్ డాక్టర్ సుధారాణి పాల్గొన్నారు.


ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు పూర్ణాహుతి ప్రసాదాన్ని అందజేస్తున్న స్వామి శివానందలహరి, సుధారాణి ఫౌండేషన్ ఛైర్మన్ డాక్టర్ సుధారాణి

నిర్లక్ష్యం చేస్తే ప్రాణాలకే ప్రమాదం

పిట్టలవానిపాలెం :

పురుగు మందులను పిచికారి చేసే సమయంలో ఏమాత్రం నిర్లక్ష్యం వహించినా అస్వస్థతకు గురయ్యే అవకాశంతో పాటు ఒక్కోసారి ప్రాణాలకే ముప్పు వాటిల్లే ప్రమాదముందని మండల వ్యవసాయాధికారిణి వుయ్యూరి లోకేశ్వరి తెలిపారు. ప్రస్తుతం రైతులు వరిసాగుకు మందులు పిచికారి చేసే సమయంలో ఈ సలహాలు పాటించాలని సూచించారు.


వుయ్యూరి లోకేశ్వరి (ఏఓ)


తైవాన్ స్ప్రేయర్‌లో మందు పోస్తున్న దృశ్యం

తీసుకోవాల్సిన జాగ్రత్తలు

- పురుగు మందు డబ్బాను నోటితో తీయవద్దు, మందులు చేతితో కలపరాదు.
- పవర్‌స్ప్రేయర్ నాజిల్‌ను పెద్దగా చేయరాదు.మందు సన్నగా తుంపర్లుగా పడేలా చూడాలి.
- ఒకేసారి రెండు, మూడు మందులను కలిపి పిచికారి చేయరాదు.
- నిండుగా దుస్తులు, చేతులకు గ్లౌజులు, కళ్లజోడు, ముఖానికి మాస్కు,, తలకు టోపీ లేక రుమాలు ధరించాలి.
- ఉదయం,సాయంత్రం సమయంలో మాత్రమే మందు స్ప్రే చేయాలి.
- గాలికి ఎదురుగా వెళ్లి మందు పిచికారి చేయరాదు.
- స్ప్రే చేయడం పూర్తయ్యేవరకు భోజనం చేయడం, పొగతాగడం చేయకూడదు.
- గాయాలు, పుండ్లు ఉన్న వ్యక్తులు పురుగుమందు పిచికారి చేయరాదు.
- మందు ప్రభావానికి గురైతే...
- పురుగుమందు ప్రభావానికి గురైన వ్యక్తి నోట్లో వేలు పెట్టి వాంతి చేయించాలి.
- మూర్ఛపోయిన సందర్భంలో నాలుక కరుచుకోకుండా రెండు దవడల మధ్య గుడ్డ పెట్టాలి.
- శరీర ఉష్ణోగ్రతను తగ్గించేందుకు తడి బట్టతో తుడవాలి.
- ఉష్ణోగ్రత తగ్గితే దుప్పటి కప్పి వెచ్చగా ఉంచాలి.
- వెంటనే సమీపంలో ఉన్న ఆసుపత్రికి తరలించాలి.

కల్తీ ఎరువులను గుర్తించడమెలా..?


ఏడీఏ రామాంజనేయులు

పిడుగురాళ్ల టౌన్ : కల్తీ రసాయన ఎరువులను గుర్తించే పద్ధతులను పిడుగురాళ్ల ఏడీఏ రామాంజనేయులు వివరించారు. ఒక సన్నని మూతి గల ఏదైనా చిన్న నిలువు పాటి గాజుపాత్రలో 5 గ్రాముల పరీక్షించదలిచిన రసాయన ఎరువును తీసుకోవాలి. ఆ పాత్రలో 10 మి.లీ డిస్టిల్డ్ వాటర్ కలిపి ద్రావణం తయారుచేయాలి. సులభమైన ఈ పరీక్షలో వివిధ ఎరువులు వాటి లక్షణాలకు భిన్నంగా ఉంటే కల్తీవిగా భావించాలి.

యూరియా : నాణ్యమైన యూరియా నీటిలో పూర్తిగా కరుగుతుంది. తాకితే చల్లగా ఉండే రంగులేని ద్రావణం ఏర్పడాలి. ఈ లక్షణాలుంటే స్వచ్ఛమైన యూరియాగా భావించాలి.

మ్యూరేట్ పొటాష్ (ఏంఓపి): ఈ ఎరువును డిస్టిల్డ్ వాటర్‌తో కలిపినపుడు పూర్తిగా కరిగి రంగులేని చల్లని ద్రావణం తయారవుతుంది.

డై అమ్మోనియా ఫాస్ఫేట్ (డీఏపీ): ఈ ఎరువును నీటిలో కలిపితే మడ్డి అడుగుకు చేరుతుంది. దీనికి నత్రికామ్లం (నైట్రిక్‌యాసిడ్) కలిపితే అధికభాగం మడ్డి కరిగి గోదుమ రంగు ద్రావణం లభించాలి. నత్రికామ్లాన్ని పట్టణాల్లో సేకరించుకోవచ్చు.

19:19:19: కాంప్లెక్స్: ఈ ఎరువును నీటిలో వేసినపుడు ద్రావణం మడ్డిగా మారుతోంది. చల్లగా ఉండదు. ఈ ద్రావణానికి గాఢ హైడ్రోక్లోరికామ్లం కలిపితే కొద్దిపాటి గోధుమరంగులో శుభ్రమైన ద్రావణంగా మారుతుంది.

28:28:0, 15:15:15 కాంప్లెక్స్‌లు: ఈ ఎరువుల ద్రావణం మడ్డిగా, చల్లగా ఉండాలి. గాఢ హైడ్రోక్లోరికామ్లం వేస్తే 15:15:15 ఎరువుగానూ, 28:28:0 ఎరువుగాని కొద్దిపాటి గోధుమరంగులో శుభ్రమైన ద్రావణంగా మారుతుంది.

నైట్రోఫాస్ఫేట్ కాంప్లెక్స్ (20:20:0): ఈ ఎరువును కలిపిన ద్రావణానికి గాఢ నత్రకామ్లం కలిపితే మడ్డి చాలావరకు కరిగి గోధుమరంగు ద్రావణంగా మారుతుంది.

సూచనలు: రైతులు రసాయన ఎరువులను కొనుగోలు చేసేటప్పుడు డీలర్ల విషయంలోనూ, బిల్లులు పొందే విషయంలోనూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. ఎరువుల బస్తాలపై ముద్రించిన గరిష్ఠ అమ్మకం ధరను మించి చెల్లించకూడదు. ప్రధాన పేరున్న కంపెనీల ఎరువులను మాత్రమే తీసుకోవాలి. రసాయన ఎరువుల కొనుగోలులో వ్యవసాయ, ఉద్యానశాఖ అధికారులు, శాస్త్రవేత్తలు, నిపుణుల సూచనలు, తోటి రైతుల అనుభవాలను పరిగణనలోకి తీసుకోవాలి. రైతులకు తమ స్థాయిలో ఎరువులు కల్తీ అనిపిస్తే వెంటనే వ్యవసాయ అధికారుల ద్వారా పరీక్ష చేయించి తగిన చర్యలు తీసుకోవాలి. రైతులు పంటల సాగులో పూర్తిగా రసాయన ఎరువులపై అధారపడకుండా సేంద్రియ ఎరువుల, జీవన ఎరువుల వాడకం, పచ్చిరొట్ట పైర్లసాగు వంటివి చేపట్టాలి.

ఘనంగా గుంటూరు ఆప్షన్స్ అధినేత రామకృష్ణ జన్మదిన వేడుక



గుంటూరు రూరల్ : ఆప్షన్స్(లిటిల్‌ప్లానెట్) అధినేత మేడేపట్టి రామకృష్ణ జన్మదిన వేడుకలు గుంటూరులోని అమరావతి రోడ్డులో గల ఆప్షన్స్ షోరూంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ నజీర్ ఈ సందర్భంగా మాట్లాడుతూ చిన్ననాటి నుంచి కష్టపడి ఎంతో ఎత్తుకు ఎదిగిన రామకృష్ణ సిబ్బందికి, కష్టపడే మనస్తత్వం కలిగిన వారికి స్ఫూర్తిదాయకులన్నారు. ఆప్షన్స్ మొబైల్ రంగంలో లిటిల్‌ప్లానెట్ పేరుతో ఇప్పటికే ఎంతో వృద్ధి సాధించిందన్నారు. మార్కెట్‌లో కొత్త కొత్త అధునాతన ఫీచర్స్ కలిగిన బ్రాండ్ సెల్‌ఫోన్‌లు తమ సంస్థల ఆద్వర్యంలో నిర్వహించే దుకాణాల్లో లభ్యమవుతున్నాయన్నారు. ఈ సందర్భంగా కేక్‌ను కట్‌చేసి స్వీట్లు పంచుకుని సంస్థ అధినేతకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఆప్షన్స్, లిటిల్ ప్లానెట్ సంస్థల సిబ్బంది పాల్గొన్నారు.

నేడు ఇండో ఆఫ్రికన్ సదస్సు

ఏఎన్‌యూ : ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఫార్మసీ కళాశాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆరవ ఇండో ఆఫ్రికన్ కాన్ఫరెన్స్ గురువారం యూనివర్సిటీలో జరుగుతుందని ఫార్మసీ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య ఎ.ప్రమీలారాణి తెలిపారు. ' అడ్వాన్సెస్ అండ్ చాలెంజెస్ ఇన్ ఫార్మాసూటికల్ సైన్సెస్' అనే అంశంపై కాన్ఫరెన్స్‌కు రెక్టార్ కె.ఆర్.సాంబశివరావు అధ్యక్షత వహిస్తారన్నారు. ముఖ్య అతిథిగా వీసీ ఎ.రాజేంద్రప్రసాద్ పాల్గొంటారన్నారు. యూనివర్సిటీకి చెందిన పలువురు అధికారులు, వివిధ యూనివర్సిటీల ప్రతినిధులు, ఇథియోఫియా దేశానికి చెందిన వల్లెగా యూనివర్సిటీ ప్రతినిధి సురేష్ వి. చెన్నుపాటి తదితరులు పాల్గొంటారన్నారు. సదస్సు ఉదయం 9.30 గంటలకు యూనివర్సిటీలోని డైక్‌మెన్ ఆడిటోరియంలో ప్రారంభమవుతుందన్నారు.

ఎటూ తేలని రజక చెరువు వివాదం

- పనులను అడ్డుకున్న రజక సంఘ . నాయకులు
- కమిషనర్‌తో చర్చలు విఫలం


రజక సంఘ నాయకులతో మాట్లాడుతున్న మున్సిపల్ కమిషనర్ శకుంతల

తెనాలి అర్బన్ : రజక చెరువు వివాదం కొనసాగుతోంది. అభివృద్ధి పనులు చేపట్టేందుకు బుధవారం సిబ్బంది రాగా వారిని రజక సంఘ నాయకులు అడ్డుకున్నారు. విషయం తెలుసుకున్న కమిషనర్ శకుంతల మున్సిపల్ అధికారులతో అక్కడికి వచ్చి రజక సంఘ నాయకులతో చర్చలు జరిపారు. చర్చలు సఫలం కాలేదు. వివరాలలోకి వెళ్తే.... అయితానగర్‌లోని రజక చెరువును అభివృద్ధి చేయాలని అధికారులు భావించి పనులు ప్రారంభించారు. అయితే చెరువులో వాకింగ్ ట్రాక్, ఫుడ్ కోర్టు వంటి వాటిని ఏర్పాటు చేయాలనేది అధికారుల భావన. దీనిని రజక సంఘ నాయకులు వ్యతిరేకిస్తూ వస్తున్నారు. రజకుల కుల వృత్తికి అనుకూలంగా చెరువును అభివృద్ధి చేయకుండా వాణిజ్యపరంగా అభివృద్ధి చేయడాన్ని వారు తప్పుపడుతున్నారు. చెరువులో కొంత భాగాన్ని కుల వృత్తికి అనుకూలంగా అభివృద్ధి చేయాలని సంఘ నాయకులు కోరుతున్నారు. దీనికి అధికారులు అంగీకరించడం లేదు. దీంతో కొద్దిరోజుల నుంచి రజక సంఘ నాయకులు, మహిళలు నిరసన తెలుపుతూ పనులను అడ్డుకుంటూ వస్తున్నారు. బుధవారం కూడా పనులను అడ్డుకున్నారు. విషయం తెలుసుకున్న కమిషనర్ శకుంతల అక్కడికి వచ్చి పనులు జరిగేందుకు సహకరించాలని కోరారు. తమ డిమాండ్లు ఆమోదించే వరకు పనులు జరగనివ్వమని వారు భీష్మించుకు కూర్చున్నారు. దీంతో ఇరువర్గాల మధ్య కొద్దిసేపు వాగ్వాదం జరిగింది. అనంతరం అక్కడి నుంచి కమిషనర్ వెళ్లిపోయారు. పనులు అడ్డుకున్న వారిలో మాజీ కౌన్సిలర్ మునిపల్లి ప్రసాద్, నాయకులు చందోలు శంకరరావు, జ్ఞానేశ్వరరావు, పెసర్లంక రమణ, కఠెవరపు చిన వెంకటరమణ, ఉప్పలపాటి సాయి, రామారావు, శ్రీనివాస్, విజయ తదితరులున్నారు.

వ్యవసాయ శాఖను సందర్శించిన ట్రైనీ కలెక్టర్ స్వప్నిల్

గుంటూరు వెస్ట్:

జిల్లాలోని వ్యవసాయ విధానం, ఉత్పత్తులు, పథకాలు తదితర అంశాలపై చర్చించేందుకు ట్రైనీ కలెక్టర్ స్వప్నిల్ బుధవారం స్థానిక కలెక్టరేట్‌లోని జిల్లా వ్యవసాయ శాఖ కార్యాలయానికి వచ్చారు. జిల్లా వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ వి.డి.వి. కృపాదాస్ అధికారులతో సమావేశపరిచారు. ఈ సందర్భంగా కృపాదాస్ పలు అంశాలను ట్రైనీ కలెక్టర్‌కు వివరించారు. రబీ, ఖరీఫ్ పంటల వివరాలు, వ్యవసాయ కూలీల ఖర్చు తగ్గించేందుకు వ్యవసాయంలో యాంత్రీకరణ, ప్రభుత్వ పథకాల వల్ల రైతులకు అందుతున్న సబ్సిడీలు, ఉపయోగాలను వివరించారు. విత్తనాల పంపిణీ, కౌలు రైతులకిస్తున్న పరిహారం, కాలానుగుణంగా పండే పంటల విషయాలను స్వప్నిల్ అడిగి తెలుసుకున్నారు. సమావేశంలో డీడీఏ సి.తిరుపతయ్య, ఏడీఏలు సి.పద్మావతి, ఎస్.రామ్మోహన్, బి.సీతాదేవి, వ్యవసాయ విస్తరణాధికారి ఎం.జగన్ బాబు పాల్గొన్నారు.


జిల్లా వ్యవసాయాధికారులతో సమావేశమైన ట్రైనీ కలెక్టర్ స్వప్నిల్

పార్వతి తనయా నమోస్తుతే..

నిమజ్జనానికి తరలిన మంగళగిరి మెయిన్ బజార్‌లోని 12 అడుగుల షేర్ గణపతి ప్రతిమ





గుంటూరు ఆర్.అగ్రహారంలోని వాసవి యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడికి ఫల గణపతిగా అలంకరణ



వినుకొండ గర్రెవారి వీధిలో విఘ్నేశ్వరుడికి పూలతో ప్రత్యేక అలంకరణ

గణపతి నవరాత్రి ఉత్సవాలు జిల్లాలో ఘనంగా జరుగుతున్నాయి. వాడవాడలా పందిర్లు వేసి ఏర్పాటు చేసిన వినాయక ప్రతిమలను బుధవారం విశేషంగా అలంకరించి పూజాదికాలు నిర్వహించారు. కొన్నిచోట్ల వినాయక ప్రతిమలను అట్టహాసంగా ఊరేగింపులు నిర్వహించి నిమజ్జనం చేశారు. ఆయా కార్యక్రమాల్లో యువత ఉత్సాహంగా పాల్గొంది. తీన్‌మార్ వాయిద్యాల నడుమ బాణసంచా కాలుస్తూ ఒకరిపై ఒకరు గులాం రంగులు చల్లుకుంటూ యువకులు, పిల్లలు, మహిళలు సందడి చేశారు. – సాక్షి నెట్‌వర్క్



నరసరావుపేట పాత హెడ్ పోస్టాఫీసు సెంటర్‌లోని గణనాథుడికి కరెన్సీతో అలంకరణ



సత్తెనపల్లి గణేష్ నిమజ్జనంలో శక్తి వేషధారణలతో కళాకారుల ప్రదర్శన



నిమజ్జనానికి ఊరేగింపుగా తరలి వెళ్తున్న పాత మాచర్లకు చెందిన వినాయక ప్రతిమ

క్రీడా సదుపాయాలను వినియోగించుకోవాలి

అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆఫ్ గుంటూరు జిల్లా కార్యదర్శి శేషయ్య



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న జి.శేషయ్య తదితరులు

గుంటూరు స్పోర్ట్స్ : అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆఫ్ గుంటూరు జిల్లా, గ్లోబల్ స్పోర్ట్స్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం స్థానిక బ్రహ్మానంద రెడ్డి స్టేడియంలో అండర్–10, 12, 14 బాలబాలికల అథ్లెటిక్స్ పోటీలు జరిగాయి. జిల్లా నలుమూలల నుంచి 200 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. అసోసియేషన్ జిల్లా కార్యదర్శి జి.శేషయ్య ముఖ్య అతిథిగా హాజరై క్రీడాకారులను పరిచయం చేసుకుని పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న క్రీడా సదుపాయాలను వినియోగించుకోవాలని క్రీడాకారులకు సూచించారు. పట్టుదలతో రాణిస్తే విజయాలు సొంతం అవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో అథ్లెటిక్స్ కోచ్ జీజే కిషోర్, పీఈటీలు సీహెచ్ రాజు, ఎస్.శివారెడ్డి, కె.రవి తదితరులు పాల్గొన్నారు.

అలవోకగా సాగిన గానం



శ్రీనివాసరాజారావు గానాలాపన

తెనాలి : స్థానిక మూల్పూరు సుబ్రహ్మణ్యశాస్త్రి కళ్యాణమండపంలో శ్రీ సీతారామ గానసభ సంగీతోత్సవాల రెండో రోజు బుధవారం రాత్రి కాకినాడకు చెందిన ప్రముఖ సంగీత విద్వాంసుడు ఆకొండి శ్రీనివాస రాజారావు గానం ఆద్యంతం అలవోకగా సాగింది. రాగప్రస్తారంతోపాటు స్వరం వంటి అంశాల్లోనూ విశేష ప్రతిభను ప్రదర్శించారు. వయొలిన్‌పై పి.నందకుమార్ (గుంటూరు), మృదంగంపై ఎన్ఎస్ కళ్యాణరామన్ (ఏఐఆర్, విజయవాడ) సహకరించారు. సీతారామ గానసభ అధ్యక్షుడు డాక్టర్ పిరాట్ల నారాయణమూర్తి, ఇతర పాలకవర్గ సభ్యులు పర్యవేక్షించారు.

గుంటూరు | గురువారం | ఆగస్టు | 31 | 2017 సాక్షి

అదిరిపోయే భంగిమలు.. కిరాక్ పుట్టించే స్టెప్పులతో యువతులు హుషారెత్తించారు. శారదా విద్యాసంస్థల ఫ్రెషర్స్ డే వేడుకలు మేరీస్టెల్లా ఇండోర్ ఆడిటోరియంలో బుధవారం ఉత్సాహంగా సాగాయి. దేశభక్తిని పెంచేలా 'నా దేశం..' అంటూ ఆలపించిన గీతం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అనంతరం పలు సంప్రదాయ, వెస్ట్రన్స్ సినీగీతాలకు విద్యార్థులు చేసిన డ్యాన్సులు అదరహో అనిపించాయి. అమ్మడు లెట్స్‌డు కుమ్ముడు, సిటీమారో, సూపర్ మచ్చి, కేవ్వుకేక, జంపింగ్ జపాంగ్ పాటలకు చేసిన నృత్యాలు సందడిగా సాగాయి.




అమ్మడు.. లెట్స్ డు కుమ్ముడు

ఉత్సాహంగా సాగిన శారదా విద్యాసంస్థల ఫ్రెషర్స్ డే



సహ విద్యార్థినుల కేరింతలు



ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన విద్యార్థినుల నృత్య ప్రదర్శన



ఆత్మవిశ్వాసాన్ని పెంచుకోవాలి : సీపీ

విద్యార్థులు తాము నిర్దేశించుకున్న లక్ష్యాలను సాధించాలంటే ఆత్మవిశ్వాసాన్ని పెంచుకోవాలని సీపీ గౌతమ్ సవాంగ్ అన్నారు. ఫ్రెషర్స్‌డేకు ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశ చాలా కీలకమని, అలాంటి దశలో చెడు వ్యసనాల జోలికిపోకుండా ఉజ్వల భవిష్యత్తుపై దృష్టి పెట్టాలన్నారు. నూతనంగా వచ్చిన విద్యార్థులను సీనియర్ విద్యార్థులు గైడ్ చేయాలని సూచించారు. డాక్టర్ కార్తీక్ మాట్లాడుతూ నిజాయితీ, పట్టుదల, క్రమశిక్షణ ఉంటే జీవితంలో అనుకున్న లక్ష్యాలను సులభంగా చేరుకోవచ్చన్నారు. కళాశాల చైర్మన్ వై.రమేష్, విద్యాసంస్థ మేనేజింగ్ డైరెక్టర్ వై.శారదాదేవి జనరల్ మేనేజర్ జీవీ రావుతో పాటు కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు. గత విద్యా సంవత్సరంలో ఇంటర్, నీట్ పరీక్షల్లో ప్రతిభచూపిన విద్యార్థులకు గౌతమ్ సవాంగ్ బహుమతులు అందజేశారు.

– మొగల్రాజపురం (విజయవాడ తూర్పు)

● సేవా సైనికులు.. మార్గం సభ్యులు



సేవా మార్గం

మొగల్రాజపురం (విజయవాడ తూర్పు) : వాహనదారులకు ట్రాఫిక్ రూల్స్‌పై అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో ఏర్పాటైన 'మార్గం' (వే ఆఫ్ లైఫ్, జీవనవిధానం) అనే సంస్థ ఇప్పుడు నగరాన్ని అందంగా ముస్తాబు చేస్తోంది. ఈ సంస్థ సభ్యులు నగరంలోని ఏలూరురోడ్డు, బందరు రోడ్డు, ఐదో నంబరు రూట్‌లో రోడ్లపై ఉన్న సినీ వాల్ పోస్టర్లను తొలగించి అందంగా బొమ్మలు వేసి సుందరంగా తీర్చిదిద్దుతోంది. 2013, సెప్టెంబర్‌లో మొదలైన మార్గం సంస్థ ఇప్పుడు 69 మంది సభ్యులతో నగరంలోనే కాకుండా పలు ప్రాంతాల్లో సేవా కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహిస్తోంది. ఇంకా ఈ సంస్థలో చేరడానికి వందల మంది సభ్యులు సిద్ధంగానే ఉన్నా, వారి విధులకు, విద్యాభ్యాసానికి, ఇబ్బంది కలగకూడదనే ఉద్దేశంతో అవసరమైనప్పుడు మాత్రమే వారి సేవలను సంస్థ వినియోగించుకుంటోంది.

ప్రశ్నించే వారు ప్రతి ఇంట్లో ఉంటారు. నిలదీసేవారు అక్కడక్కడ కనిపిస్తారు. సమాధానం చెప్పేవారు అరుదుగా తారసపడతారు. అంతులేని ఎన్నో ప్రశ్నలకు సమాధానం చెప్పి.. సమాజంలో పేరుకుపోయిన బూజును దులిపే ప్రయత్నం చేస్తున్నారు 'మార్గం' స్వచ్ఛంద సంస్థ సభ్యులు. పర్యావరణ పరిరక్షణ, ట్రాఫిక్‌పై అవగాహన, ప్రధాన రహదారుల సుందరీకరణకు మేముసైతం అంటూ బెజవాడను బ్యూటిఫుల్ సిటీగా మారుస్తున్నారు.

పర్యావరణ పరిరక్షణకు ప్రత్యేక కార్యక్రమాలు

ట్రాఫిక్‌పై విద్యార్థులకు అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో స్థాపించిన మా సంస్థ ద్వారా ఇన్ని సేవా కార్యక్రమాలు చేస్తానని అనుకోలేదు. చిన్నప్పటి నుంచి సామాజిక సేవ చేయాలనే స్పృహ ఉన్నా ఎలా చేయాలనే విషయంపై స్పష్టత లేదు. పర్యావరణ పరిరక్షణపై త్వరలో పెద్ద ఎత్తున కార్యక్రమాలు నిర్వహించనున్నాం. సంస్థలో సభ్యులుగా చేరడానికి చాలామంది ముందుకు వస్తున్నారు. కానీ వారి విద్యాభ్యాసం దెబ్బతినకూడదనే ఉద్దేశంతో పూర్తిస్థాయి సభ్యులుగా తీసుకోవడం లేదు. అవకాశం ఉన్నప్పుడు వచ్చి వారి సేవలను అందిస్తున్నారు. సభ్యులకు సమాచారం అంతా సోషల్ మీడియా ద్వారానే చేరవేస్తాం.

– ఎ.లక్ష్మి అన్నపూర్ణ, మార్గం సంస్థ వ్యవస్థాపకురాలు

పర్యావరణ పరిరక్షణకు మట్టి గణపతి

పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలని సందేశమిస్తూ షాపింగ్ మాల్స్‌లో డబ్‌స్మాష్, హ్యాపిసండేల్లో పాల్గొని ప్రచారం చేస్తున్నారు. మట్టి వినాయకుడి ప్రతిమలనే పూజించాలని మూడేళ్లుగా ప్రచారం చేస్తూ, ఉచితంగా మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేస్తున్నారు.

సేవకు మార్గం ఇదీ..

- విద్యార్థులకు ట్రాఫిక్‌పై అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో పాఠశాలలకు వెళ్లి ట్రాఫిక్‌పై అవగాహన కార్యాక్రమాలు నిర్వహిస్తున్నారు.
- ట్రాఫిక్ సిగ్నల్స్ దగ్గర సంస్థ సభ్యులు నిలబడి.. నిబంధనలు పాటించాలంటూ వాహనచోదకులకు మార్గదర్శం చేస్తున్నారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, కారు నడిపేటప్పుడు సీటుబెల్ట్ ఉపయోగించాలని ప్రచారం నిర్వహిస్తున్నారు.
- రోడ్లపై చెత్త ఉండటం వల్ల రోడ్లు ఇరుకుగా మారి ప్రమాదాలు జరుగుతున్నాయని గమనించి 'మై స్ట్రీట్' పేరుతో రోడ్లను శుభ్రంచేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. చెత్త వల్ల వాహనాదారుల కళ్లకు ఇన్‌ఫెక్షన్ సోకడమే కాకుండా పర్యావరణం దెబ్బతింటుందని సందేశం ఇచ్చారు.
- నగరంలోని రోడ్లపై ఉన్న వాల్‌పోస్టర్లు రోడ్డు ప్రమాదాలకు కారణం అవుతున్నాయని గమనించి పోస్టర్లను తొలగించి అక్కడ అందంగా రంగులు వేసి సుందరంగా తీర్చిదిద్దారు. కార్పొరేషన్ వారు కూడా స్పందించి నగరాన్ని పోస్టర్ ఫ్రీ (పోస్టర్లు లేని నగరం)గా చేయాలని నిర్ణయించారు.
- గన్నవరంలోని కొండపావులూరు గోశాలకు వెళ్లి ఆ ప్రాంతాన్ని శుభ్రపరిచారు. అక్కడి ఆవులకు 40 కేజీల దాణా అందజేశారు.
- వైజాగ్‌ను అతలాకుతలం చేసిన హుదూద్ తుపాను, చెన్నై వరదల వల్ల నష్టపోయిన గ్రామాల్లోకి సంస్థ సభ్యులు వెళ్లి నిత్యావసర వస్తువులను పంపిణీ చేశారు.
- ఈ సంస్థలోని సభ్యులు, వారి కుటుంబసభ్యులు, స్నేహితులు, బంధువుల పిల్లలను తీసుకుని నగరంలోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో అప్పుడప్పుడు 'ఫన్ క్లబ్' నిర్వహిస్తారు. మొబైల్ గేమ్స్‌కు దూరంగా, శారీరక శ్రమ కలిగించే ఆటలను పిల్లలతో ఆడిస్తారు.
- 'అక్షర సంస్కార్' పేరుతో ప్రభుత్వ, కార్పొరేషన్, జిల్లా పరిషత్ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు స్కూల్‌బ్యాగ్స్, పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లు అందజేస్తున్నారు.
- 'ఆకలి–ఆసరా' కార్యక్రమంలో భాగంగా రోడ్లపై రాత్రివేళ నిద్రించే వారికి దుప్పట్లు పంపిణీ చేస్తున్నారు. అనాథ ఆశ్రమాలకు వెళ్లి పుట్టినరోజు వేడుకలు నిర్వహిస్తున్నారు.
- కృష్ణలంకలోని కార్పొరేషన్ పాఠశాలలో ఇటీవల స్నేహితుల దినోత్సవాన్ని హిజ్రాలతో నిర్వహించారు. తమ దగ్గరకు ఎవరూ రావడానికే ఇష్టపడరని, అలాంటిది మీరు వచ్చి కేక్ కటింగ్ చేయించి దుస్తులు ఇవ్వడం చాలా ఆనందంగా ఉందని హిజ్రాలు ఆనందం వ్యక్తం చేశారు.


మట్టి వినాయకుడి విగ్రహాల పంపిణీ



హిజ్రాలతో కలిసి స్నేహితుల దినోత్సవం



గోశాలను శుభ్రం చేస్తూ..



విజయవాడ నగరంలో గోడలకు రంగులు వేస్తూ..



లింబో స్కేటింగ్‌కు అంతా రెడీ

నేడు నాగార్జున యూనివర్సిటీలో దేవిశ్రీప్రసాద్ గిన్నిస్ రికార్డు ప్రదర్శన



లింబో స్కేటింగ్‌లో గిన్నీస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డును నెలకొల్పేందుకు జి.దేవీశ్రీప్రసాద్ అనే బాలుడి స్కేటింగ్ ప్రదర్శన గురువారం జరుగుతుందని శాప్ వీసీ అండ్ ఎండీ డాక్టర్ ఎన్.బంగార్రాజు, ఏఎన్‌యూ ఫిజికల్ ఎడ్యుకేషన్ డీన్ ఆచార్య వై.కిషోర్ తెలిపారు. ఆచార్య నాగార్జున యూనివర్సిటీ వెనుక రామకృష్ణ హౌసింగ్ ప్రైవేట్ లిమిటెడ్‌లో ఉదయం 7 గంటలకు ఈ ప్రదర్శన జరుగుతుందని ఆయన ఒక ప్రకటనలో వివరించారు. దేవిశ్రీప్రసాద్ నాలుగు రికార్డులను ఆయన నెలకొల్పనున్నాడని, 60 కార్ల కింద నుంచి ముందుకు, వెనుకకు స్కేటింగ్ చేయడం, అండర్ బార్స్ కింద నుంచి 145 మీటర్లకు పైగా ఫార్వార్డ్ స్కేటింగ్ చేయడం, అండర్ బార్స్ కింద నుంచి 60 మీటర్లకు పైగా బ్యాక్‌వార్డ్ స్కేటింగ్ చేసే అంశాల్లో ఈ రికార్డులు నెలకొల్పనున్నాడని తెలిపారు. ప్రదర్శన కోసం విజయవాడకు చెందిన అరుణ మోటార్స్ సంస్థ 60 రేనాల్డ్ డస్టర్ కార్లను సమకూర్చనుందని, వర్సిటీ ఫిజికల్ ఎడ్యుకేషన్ కళాశాల, ఎన్‌డీఆర్‌ఎఫ్ 10వ బెటాలియన్ ఈ ఏర్పాట్లు చేస్తున్నాయని పేర్కొన్నారు. లండన్ నుంచి గిన్నిస్ బుక్ బృందం ఈ ప్రదర్శనను పరిశీలించి రికార్డు వివరాలను నమోదు చేస్తుందని తెలిపారు.

– ఏఎన్‌యూ

Interview



నవరసాల వినూత్న కళ మిమిక్రీ. గాయకుడు స్వరాన్ని అనుకరిస్తాడు. నటుడు పాత్రను అనుకరిస్తాడు. మిమిక్రీ కళాకారుడు ధ్వనులను అనుసరిస్తాడు. ప్రేక్షకులను కడుపుబ్బా నవ్విస్తాడు. సమాజంలోని ప్రతి పాత్రను గమనిస్తాడు. ఆకళింపు చేసుకుంటాడు. మిమిక్రీని హాబీగా కాకుండా వృత్తిగా ఎంచుకుని, నాలుగు దశాబ్దాలకు పైగా తన ధ్వన్యనుకరణ విద్యతో కళాభిమానులను ఆనందపరుస్తున్నారు విజయవాడకు చెందిన కళారత్న తోట సిల్వెస్టర్. దేశవిదేశాల్లో అనేక అవార్డులు, సత్కారాలు, సన్మానాలు అందుకున్నారు. వినాయకచవితి సందర్భంగా ఊరూరా ప్రదర్శనలిస్తున్నారు. ఈ సందర్భంగా 'సాక్షి' ఆయనతో మాట్లాడింది.

– ఫీచర్స్ ప్రతినిధి, సాక్షి, విజయవాడ

సిల్వెస్టార్

ప్రముఖ మిమిక్రీ కళాకారుడితో 'సాక్షి' ప్రత్యేక ఇంటర్వ్యూ

ఉన్నతంగా ఉండాలి

స్వరపేటిక మిమిక్రీకి అనుకూలంగా ఉండాలి. అలాగని అందరికీ మిమిక్రీ వస్తుందని చెప్పలేం. జన్మతః వచ్చిన విద్యకు, సాధన తోడవ్వాలి. అలాగే, అనుకరించబడే వ్యక్తి ఉన్నతమైనవాడై ఉండాలి. రామాయణంలో మారీచుడు రాముని గొంతును అనుకరించాడు. ఇది మోసపూరితం. ఇంద్రుడు కోడిపెట్టలా కూసి అహల్యను వంచించడం మోసపూరిత అనుకరణ. ద్రౌపది గొంతును అనుకరించి భీముడు కీచకుడిని సంహరించాడు. ఇది లోకకల్యాణం కోసం. అందుకే, మేం సామాజిక స్పృహకు సంబంధించిన అంశాలను మా మిమిక్రీలో ప్రదర్శిస్తాం. సభలోని వారికి ఆనందం కలిగించేందుకు ప్రయత్నిస్తాం.

అలా మొదలైంది

స్కూల్‌లో చదువుకునే రోజుల్లో మా వార్డెన్‌ను అనుకరించాను. అందరూ అభినందించారు. మొదట్లో నాటకాలు, రికార్డింగు డ్యాన్సులు, ఫ్యాన్సీ డ్రెస్ వేసేవాడిని. లయోలా కళాశాలలో బీకాం చదువుతూనే మిమిక్రీ ప్రదర్శనలు ప్రారంభించాను. అందరూ చప్పట్లు కొట్టడం, నాలుగు డబ్బులు రావడంతో ఇంకా నాటకాలు విడిచిపెట్టి ఇందులోకి ప్రవేశించాను. 'చింతామణి' సుబ్బిశెట్టి, 'రక్తకన్నీరు' నాగభూషణం, 1974లో ఆకాశవాణిలో ప్రతి ఆదివారం ధర్మసందేహాలు, రామాయణం చెప్పే ఉషశ్రీని అనుకరించడం మొదలుపెట్టాను.



రంజింపజేయడమే కళ

మిమిక్రీ వన్‌మ్యాన్ షో. ఒక్కడే మైక్ పట్టుకుని కొన్ని వేల మందిని రంజింపజేయాలి. రకరకాల వ్యక్తులను జాగ్రత్తగా పరిశీలించాలి. ఎంత ఎక్కువమందిని పరిశీలిస్తే అంత బాగా చేయగలుగుతాం. వేదిక మీదకు వచ్చాక మొదటి పావుగంట ప్రేక్షకుడి మనసులోకి ప్రవేశించి, తరువాత మాలోకి తెచ్చుకుంటాం. ఇందుకోసం బాగా సాధన చేస్తాం. మిమిక్రీలో కొంత డ్రామా ఉండాలి. ఒక జోక్‌ని సృష్టించడానికి చాలా టైమ్ పడుతుంది. హాస్యం కోసం భమిడిపాటి, యర్రంశెట్టి సాయి వంటి వారి పుస్తకాలు బాగా చదివాను. మాకు అవార్డులు ఇవ్వడమంటే భుజాల మీద మరింత భారం మోపినట్టే.

అదే ధ్వన్యనుకరణ

సృష్టికి మూలం ఓంకారనాదం. ఓంకార ధ్వని నుంచే ఉద్భవించింది గాలి. గాలి ద్వారా పలికేదే స్వరం.ప్రకృతి జీవుల్లో మాట నేర్చిన తన మనుగడ కోసం స్వరాన్ని ఆలంబన చేసుకుని, అవసరానికి అనుకూలంగా స్వరమార్పిడి చేసుకుంటూ వచ్చాడు. ప్రకృతి నుంచి పుట్టి, ప్రకృతిలో బతికి, ప్రకృతిలోనే విలీనమయ్యే కళాప్రక్రియనే ధ్వన్యనుకరణ అంటారు. ఈ ప్రక్రియనే స్వరవంచన, గొంతు మార్పిడి, గళ సాధన పేర్లతో పిలుస్తారు. మిమిక్రీ కళ ద్వారా సామాజిక స్పృహతో తన గళాన్ని ఉపయోగించినవాడే నిజమైన ధ్వన్యనుకరణ కళాకారుడని నా అభిప్రాయం. కళ పట్ల నిబద్ధత ఉండాలి.